నిజాలు నిగ్గు తేల్చే
# చర్చ
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

చర్చ తెలంగాణ దిన పత్రిక

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 23 సంచిక : 09
బుధవారం, అక్టోబర్ 01, 2025 , పేజీలు - 12 వెల: 2/-

# త్వరలోనే నిజానిజాలు

## నన్ను ఏమైనా చేసుకోండి... మా వాళ్లను వేధించవదు

టీవీకే చీఫ్ విజయ్ భావోద్వేగ వీడియో

ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన

త్వరలోనే బాధితులను స్వయంగా కలుస్తానని వెల్లడి



2లో

# వరుస షాక్‌లు ఇస్తున్న ట్రంప్

## కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై 25 శాతం

## కలప, ఫర్నీచర్‌పై 10శాతం సుంకాల విధింపు



**వాషింగ్టన్, సెప్టెంబర్ 30:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో బాంబ్ పేల్చారు. ఇటీవల చెప్పినట్టుగానే.. కలప, ఫర్నిచర్‌పై సుంకాల మోత మోగించారు. కలపపై 10 శాతం.. కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై 25 శాతం సుంకాలను విధించారు. ఈ సుంకాలు అక్టోబర్ 14 నుంచి అమల్లోకి రానున్నాయి. అమెరికా జాతీయ భద్రత, దేశీయ తయారీని పెంచడంలో భాగంగా ట్రంప్ టారిఫ్‌లను వరుసగా పెంచుతున్నారు. కిచెన్ క్యాబినెట్, బాత్‌రూమ్ పరికరాలు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్, భారీ ట్రక్కులపై భారీ సుంకాలు విధిస్తానంటూ ఇటీవల డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా కలప, కిచెన్ క్యాబినె ట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై సుంకాలు

మిగతా2లో...

# రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసింది మరిచారా..?

## మీరు చేసిన అప్పలకు వడ్డీలు కడుతున్నాం

## బిఆర్ఎస్ బాకీ కార్డులపై మండిపడ్డ పిసిసి చీఫ్



**/హైదరాబాద్, సెప్టెంబర్ 30:** బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన బాకీలకు తమ ప్రభుత్వం ఇప్పుడు వడ్డీలు చెల్లిస్తున్నదని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ బాకీ కార్డు అంటూ బిఆర్ఎస్ చేస్తున్న ప్రచారాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఆయన మంగళవారం మీడియా సమావేశంలో అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేరిస్తే బాకీ కార్డు అంటారా? అని ఆయన ప్రశ్నించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్‌కే సాధ్యమని బిసి రిజర్వేషన్లతో మరోసారి స్పష్టమైందన్నారు. బిసి రిజర్వేషన్లు అమలు చేయడం తమ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన తెలిపారు. బిఆర్ఎస్-బిజెపి కలిసి సంసారం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. ఆ రెండు పార్టీలు ఒక్కటై ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాయని అన్నారు.

మిగతా2లో...



# జూబ్లీహిల్స్ ఓటర్ల జాబితా విడుదల

**/హైదరాబాద్, సెప్టెంబర్ 30:** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోసం ఎన్నికల కమిషన్ కసరత్తు పూర్తి చేసింది. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తుది ఓటర్ల జాబితా విడుదల చేసింది. జాబితాను అధికారి సుదర్శన్ రెడ్డి మంగళవారం విడుదల చేశారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లో మొత్తం ఓటర్లు 3 లక్షల 99 వేలు ఉన్నట్లు తెలిపారు. జూలై 1న అర్హత తేదీగా తీసుకుని ఓటర్ల జాబితా సవరణ చేసినట్లు పేర్కొన్నారు. సవరణ అనంతరం జాబితాలో 2,07,382 మంది పురుషులు, 1,91,593 మంది మహిళలు, 25 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు, 6,106 మంది యువ ఓటర్లు, 2,613 మంది వృద్ధులు , 1,891 మంది దివ్యాంగులు ఉన్నట్లు స్పష్టం చేశారు. కాగా, 139 కేంద్రాల్లో 409

మిగతా2లో...



# పూర్వోదయ పథకం కింద ఏపీకి నిధులు కేటాయించండి

- వెనుకబడిన ప్రాంతాలకు ఆ నిధులే కీలకం..
- నిర్మలా సీతారామన్‌కు వివరించిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రంలోని ప్రాజెక్టుల ప్రణాళికలను వివరించిన ముఖ్యమంత్రి
- పోలవరం పురోగతిపై కేంద్ర జలశక్తి మంత్రితోనూ చర్చలు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్30:** ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన ప్రాంతాల ఆర్థిక ప్రగతికి 'పూర్వోదయ' పథకం కింద ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

మిగతా2లో...

# హామీలన్నీ గాలికి ఎగిరిపోయాయి

- ఇంటింటికీ బాకీ కార్డులు పంచుతాం
- ఎంత బాకీ ఉన్నారో నిలదీయాలి
- స్థానిక ఎన్నికల్లో నిలదీసి అడుగుతాం
- సర్కార్‌పై మండిపడ్డ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట,సెప్టెంబర్30:** తెలంగాణ కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి గ్యారంటీలకు టాటా చెప్పిండు.. లంకె బిందెలకు వేటపట్టిండు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. అబద్ధపు హామీలతో నమ్మించి గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల కార్యక్రమంలో హరీష్ రావు పాల్గొని ప్రసంగించారు.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం బాకీ పడింది? ఒక్కొక్క మహిళకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క రైతుకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క ఇంటికి ఎంత బాకీ పడ్డదో తెలిసేలా బాకీ కార్డు విడుదల చేస్తున్నాం అన్నారు. వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న వారు పండుగకు ఊర్లకు వస్తారు. సిద్దిపేట నియోజకవర్గంలో

మిగతా2లో...



# అక్టోబర్ 2న మద్యం, మాంసం దుకాణాల బంద్

దసరా అయినా రూల్స్ తప్పవన్న జీహెచ్ఎంసి కమిషనర్



**హైదరాబాద్, సెప్టెంబర్ 30:** మద్యం, మాంసం ప్రియులకు జీహెచ్‌ఎంసీ షాకింగ్ న్యూస్ తెలిపింది. అక్టోబర్ 2వ తేదీన మాంసం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ప్రకటించారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మాంసం దుకాణాలు, స్లాటర్ హౌస్‌లను జీహెచ్‌ఎంసీ పరిధిలో మూసివేయాలని కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశించారు. ఈ మేరకు కమిషనర్ ఓ ప్రకటన విడుదల చేశారు. అయితే ఆ రోజు దసరా

మిగతా2లో...

# హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సజ్జనార్



**హైదరాబాద్, సెప్టెంబర్ 30:** హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా వీసీ సజ్జనార్ బాధ్యతలు స్వీకరించారు. గత నాలుగేండ్లుగా ఆర్టీసీ ఎండీగా బాధ్యతలు నిర్వహిస్తున్న సజ్జనార్‌ను.. మూడు రోజుల క్రితం ప్రభుత్వం హైదరాబాద్ సీపీగా బదిలీ చేసింది. ఇప్పటి వరకు సీపీగా ఉన్న సీవీ ఆనంద్‌ను హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీగా ట్రాన్స్‌ఫర్ చేసింది. దీంతో మంగళవారం ఉదయం సీపీ కార్యాలయంలో ప్రత్యేక పూజల అనంతరం సీవీ ఆనంద్ నుంచి సజ్జనార్ బాధ్యతలు స్వీకరించారు.

# సీఎం రేవంత్‌ను కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ

- శాలువా కప్పి అభినందించిన రేవంత్ రెడ్డి
- ఒత్తిడిని జయించి బ్యాటింగ్ చేశామని వెల్లడి




**హైదరాబాద్, సెప్టెంబర్ 30:** ఆసియా కప్-2025 ఫైనల్ మ్యాచ్ లో పాక్‌పై భారత్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ విజయంలో కీలకపాత్ర పోషించిన తిలక్ వర్మ తాజాగా సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా తిలక్ వర్మను రేవంత్ సత్కరించి అభినందించారు. తిలక్ సీఎంకి తన బ్యాట్‌ను బహూకరించాడు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ ఛైర్మన్ శివసేనా రెడ్డి, శాట్స్ ఎండీ సోనిబాల దేవి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. తిలక్ వర్మ ఈరోజు లింగంపల్లిలోని లేగల గ్రౌండ్‌కు వెళ్లారు. అక్కడ శిక్షణ పొందుతున్న ఆటగాళ్లతో సరదాగా ముచ్చటించారు. అనంతరం తిలక్ వర్మ మీడియాతో మాట్లాడుతూ.. జట్టు సభ్యులం అందరం కలిసి టీమిండియా గెలుపు కోసం కృషి చేశాం అని ఆసియా కప్ 2025 ఫైనల్ హీరో, తెలుగు ఆటగాడు తిలక్ వర్మ తెలిపాడు. ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై మన దేశాన్ని గెలిపించాలనే

మిగతా2లో...

# ట్యాంక్‌బండ్‌పై ఘనంగా సద్దుల బతుకమ్మ



2లో

# త్వరలోనే నిజానిజాలు

**చెన్నై సెప్టెంబర్ 30:** కరూర్ తొక్కిసలాటపై తమిళగ వెట్రి కజగం (టివికె) పార్టీ అధినేత విజయ్ వీడియో సందేశం విడుదల చేశారు. ఘటన జరిగిన తర్వాత తొలిసారి విజయ్ తన సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "కరూర్ ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది. నాపై అమితమైన ప్రేమతో ప్రజలు ర్యాలీకి తరలివచ్చారు. త్వరలోనే కరూర్ వెళ్లి బాధితులను పరామర్శిస్తా. మేము ఎలాంటి తప్పు చేయకున్నా మాపై కేసు పెట్టారు. నిజం త్వరలోనే బయటపడుతుంది. ఏం జరిగిందనేది ప్రజలకు వాస్తవాలు తెలుసు. ఇలాంటి పరిస్థితులను ఎప్పుడూ ఎదుర్కోలేదు. నా హృదయం ఆవేదనతో నిండిపోయింది. సిఎం స్టాలిన్ ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తున్నారా.? స్టాలిన్ కావాలంటే నాపై ప్రతీకారం తీర్చుకోవచ్చు. కానీ, నాపై కోపం.. మా నాయకులపై చూపించవద్దు. కరూర్‌లో ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది. నేను ఎప్పుడూ ఎవరికీ అపకారం తలపెట్టలేదు. మా నాయకులపై కేసులు ఎందుకు పెడుతున్నారు. ర్యాలీ కోసం అన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. ఊహించని ఘటన జరిగింది. ఇకపై మరింత బలంగా ప్రజల్లోకి వెళ్తాం" అని అన్నారు. సెప్టెంబర్ 27వ తేదీన కరూర్‌లో నిర్వహించిన విజయ్ రాజకీయ ర్యాలీకి పెద్ద ఎత్తున అభిమానులు రావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 39 మంది ప్రాణాలు కోల్పోగా.. 83 మందికి పైగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన తమిళనాడు పోలీసులు ఇప్పటివరకూ ముగ్గురిని అరెస్ట్ చేశారు. ఘటనపై విచారణ పూర్తి అయ్యే వరకూ విజయ్ ఎలాంటి ర్యాలీలు చేయకుండా ఉండేందుకు ఆదేశాలు ఇవ్వాలని బాధిత కుటుంబసభ్యులు మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు.

# వరుస షాక్‌లు ఇస్తున్న ట్రంప్

(మొదటి పేజీ తరువాయి)

విధించారు. అమెరికాలో ఫర్నిచర్ తయారు చేయకపోతే.. భారీ స్థాయిలో సుంకాలను విధిస్తామని హెచ్చరించారు. చైనాతో సహా ఇతర దేశాల దిగుమతుల కారణంగా.. ఫర్నిచర్ వ్యాపారానికి కేంద్ర స్థానంగా ఉండే నార్త్ కరోలినా దాని ప్రభావాన్ని కోల్పోయిందని ట్రంప్ పేర్కొన్నారు. ఇటీవలి నెలల్లో అమెరికాతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకున్న కొన్ని దేశాలు తాజా సుంకాల నుంచి బయటపడనున్నాయి. జాతీయ భద్రతా ముప్పును ఎదుర్కోవడానికి సుంకాలు విధించడానికి అనుమతించే సెక్షన్ 232 ప్రకారం.. సుంకాలను డొనాల్డ్ ట్రంప్ వర్తింపజేస్తున్నారు. ఉక్కు, అల్యూమినియం, ఆటోమొబైల్స్, రాగి సహా ఇతర దిగుమతులపై రంగాల వారీ సుంకాలను వర్తింపజేయడానికి అనేక సారూప్య దర్యాప్తులను ప్రారంభించింది. సిమాలపై కూడా ట్రంప్ భారీగా సుంకాలు ప్రకటించారు.

# బాధ్యతలు స్వీకరించిన సివి ఆనంద్

**హైదరాబాద్, సెప్టెంబర్ 30:** రాష్ట్ర హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీ.వీ ఆనంద్ మంగళవారం సచివాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవలి బదిలీల్లో ఆయనను నగర పోలీస్ కమిషనర్ బాధ్యతల నుంచి తప్పించి ప్రమోషన్ ఇచ్చారు. నగర్ పోలీస్ కమిషనర్‌గా సజ్జన్నార్ నియమితులయ్యారు.

# రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసింది మరిచారా..?

(మొదటి పేజీ తరువాయి)

బాకీల గురించి మాట్లాడితే మొదటి ముద్దాయి బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు అవుతారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ బాకీ కార్డు అంటూ బిఆర్ఎస్ ప్రచారం చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్పల రాష్ట్రంగా మార్చిన మీకు బకాయి అనే పదం కూడా పలికే అర్హత లేదన్నారు.

# జూబ్లీహిల్స్ ఓటర్ల జాబితా విడుదల

(మొదటి పేజీ తరువాయి)

పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో ఈ స్థానం ఖాళీ అయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎన్నికలను స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఈసీ కీలక చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నిక నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహాలు పూర్తి చేసింది. జూబ్లీహిల్స్‌కు జరుగుతోంది ఉపఎన్నిక అయినా.. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఈ ఎన్నికపై ఆసక్తి నెలకొంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో నగరంలో అధికార కాంగ్రెస్ పార్టీకి ఆశించినన్ని సీట్లు దక్కకపోవడంతో.. ఈ ఉపఎన్నికతో నగరంలో తన ఉనికి చాటుకోవాలని చూస్తోంది. మరోపక్క బీఆర్ఎస్ పార్టీ ఉన్న సీటును కాపాడుకోవాడానికి వ్యూహాలు రచిస్తోంది. అయితే.. తుది జాబితా విడుదల కావడంతో త్వరలోనే ఉప ఎన్నిక జరిగే అవకాశం ఉంది.

# అక్టోబర్ 2న మద్యం, మాంసం దుకాణాల బంద్

(మొదటి పేజీ తరువాయి)

కావడంతో తప్పకుండా మాంసం దుకాణాలు తెలుస్తారని అంతా భావించారు. మహాత్మా గాంధీ జయంతికి మాంసం దుకాణాలు బంద్ చేయాలని జీహెచ్ఎంసీ యాక్ట్ ప్రకారం స్టాండింగ్ కమిటీలో ఆమోదించారని గుర్తుచేశారు. సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులు పర్యవేక్షణ చేపట్టి సరైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈసారి గాంధీ జయంతి రోజునే దసరా రావడంతో మాంసం విక్రయదారులు అయోమయంలో పడ్డారు.మరోవైపు.. అక్టోబర్ 2వ తేదీ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా కూడా మాంసం షాపులతో పాటు మద్యం షాపులను కూడా మూసివేస్తున్నట్లు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రతి ఏడాది మహాత్మా గాంధీ జయంతికి తెలంగాణ వ్యాప్తంగా ఈ రూల్‌ను పాటిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ ఏడాది మహాత్మా గాంధీ జయంతి, దసరా పండుగలు ఒకే రోజు వచ్చాయి. ఈ క్రమంలో మద్యం షాపులను ప్రభుత్వం మూసివేస్తూ నిర్ణయం తీసుకుంది.

# హైదరాబాద్‌లో పలుచోట్ల మరోమారు వర్షం

**/హైదరాబాద్, సెప్టెంబర్ 30:** హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకు బాగా ఎండ కాసింది. 2.40 నిమిషాల సమయంలో ఉన్నట్టుండి భారీ వర్షం మొదలైంది. అరగంట పాటు వర్షం దంచికొట్టింది. ఉన్నట్టుండి వర్షం పడ్డంతో జనాలు తీవ్ర ఇబ్బందుపడాల్సి వచ్చింది. మరో నాలుగు రోజులు తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. అల్పపీడన ప్రభావంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు పడతాయని వెల్లడించింది.

## పూర్వోదయ పథకం కింద

# ఏపీకి నిధులు కేటాయించండి

(మొదటి పేజీ తరువాయి)

తన ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన నేడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమై ఈ మేరకు ఒక వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ఈ నిధులే కీలకమని ఆయన నొక్కిచెప్పారు.దేశంలోని తూర్పు ప్రాంతాల్లో ఉన్న రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి కోసం పూర్వోదయ పథకానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఏపీపై దృష్టి పెట్టాలని సీఎం విజ్ఞప్తి చేశారు. పూర్వోదయ పథకంలో భాగంగా బీహార్, జార?ండ్, పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేశారు. పూర్వోదయ నిధులతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్టు కేంద్ర ఆర్థిక మంత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. రాయలసీమలో హార్టికల్చర్, ఉత్తరాంధ్రలో కాఫీ పంట ఉత్పత్తులు, జీడి, కొబ్బరి తోటలు, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్‌ను ప్రోత్సహించేలా ప్రణాళికలు రూపొందించి నట్లు సీఎం తన విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. ఈ రంగాల్లో చేపట్టే ప్రాజెక్టులకు కేంద్రం పూర్వోదయ పథకంలో నిధులు కేటాయిస్తే మంచి ఫలితాలు వస్తాయని వివరించారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఎకనమిక్ డెవలప్మెంట్ కు పూర్వోదయ పథకం అమలు ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. వెనుక బడిన ప్రాంతాల ఆర్థిక అభివృద్ధికి దోహదం చేసేలా ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాలని సీఎం చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ ను కోరారు. అనంతరం కేంద్ర జలశక్తి శాఖామంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. పోలవరం పనుల పురోగతిని గురించి కేంద్రమంత్రికి సీఎం వివరించారు.

# సిఎం రేవంత్‌ను కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్యంతోనే ఆడానని చెప్పాడు. ఆసియా కప్ ఫైనల్‌లో చాలా ఒత్తిడిలోనే తాను బ్యాటింగ్ చేశానన్నాడు. ఆసియా కప్ టోర్నీలో అందరం సమష్టిగా కష్టపడ్డాం అని తిలక్ వర్మ పేర్కొన్నాడు. ÷నైల్‌లో చివరి నిమిషం వరకు నరాలు తెగే ఉత్కంఠ కొనసాగిన విషయం తెలిసిందే. ఓటమి తీరాలకు వెళ్తున్న మ్యాచ్‌కు ఒంటరి పోరాటంతో తిలక్ గెలుపు బాటలు వేశాడు. ఆసియా కప్ 2025 ÷నైల్‌లో తిలక్ వర్మ వీరోచిత పోరాటంతో తెలుగోడి సత్తా ప్రపంచానికి చాటి చెప్పాడు. 53 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సులతో 69 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. హైఓల్టేజ్ మ్యాచ్‌లో చెలరేగిన తిలక్ పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతోంది. మనోడిపై అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. తిలక్ సోమవారం యూఏఈ నుంచి హైదరాబాద్ చేరుకున్నాడు. శంషాబాద్ ఎయిర్ పోర్టులో అతడికి ప్రభుత్వ అధికారులు, ఫాన్స్ ఘన స్వాగతం పలికారు. 'చాలా సంతోషంగా ఉంది. ఆసియా కప్ ÷నైల్‌లోని ఇన్నింగ్స్ ఎప్పటికీ గుర్తుంటుంది. అందరం సమష్టిగా కష్టపడ్డాం. నేను చాలా ఒత్తిడిలోనే బ్యాటింగ్ చేశా. దేశాన్ని గెలిపించాలన్న లక్ష్యంతో ఆడా. పాకిస్థాన్ ప్లేయర్స్ చాలా ఒత్తిడికి గురిచేశారు, అయినా పట్టించుకోలేదు. మ్యాచ్ గెలిచి వారికి ధీటుగా బదులివ్వాలని అనుకున్నా. టోర్నీలో ప్రతి మ్యాచ్‌లో వ్యూహాలు మార్చుకుంటూ ముందుకువెళ్లాం. నా విజయంలో తల్లిదండ్రులు, కోచ్ దే కీలక పాత్ర. నా క్రికెట్ కెరీర్ కోసం చిన్నప్పటినుంచి ఎంతో కృషి చేశారు' అని చెప్పాడు.

# చెన్నై ఎన్నోర్ పవర్ ప్లాంట్‌లో ఘోర ప్రమాదం

- **కట్టడం కూలి 9 మంది కూలీలు మృతి**



**చెన్నై,సెప్టెంబర్ 30:-** చెన్నై ఎన్నోర్ పవర్ ప్లాంట్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. నిర్మాణంలో ఉన్న కట్టడం కూలి 9 మంది కూలీలు మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడ్డవారిని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రాథమిక సమాచారం మేరకు ప్రమాదం ఎలా జరిగిందంటే.. మంగళవారం ఎన్నోర్ పవర్ ప్లాంట్‌లో ఆర్చ్ నిర్మాణం జరుగుతోంది. ఈ సమయంలో ఊహించని విషాదం చోటుచేసుకుంది.ఆర్చ్ ఒక్కసారిగా కుప్పకూలింది. 30 అడుగుల పైనుంచి కిందపడింది. శిథిలాల కింద పడి 9 మంది కార్మికులు చనిపోయారు. ఓ కార్మికుడు అత్యంత తీవ్రంగా గాయపడగా.. పది మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు, రెస్క్యూ సిబ్బంది గాయపడ్డ వారిని స్టేన్‌లీ గవర్నమెంట్ ఆస్పత్రికి తరలించారు. దీనిపై ది అవదీ పోలీస్ కమిషనరేట్ స్పందిస్తూ.. 'ఆర్చ్ ఎందుకు కూలిందో సరైన కారణంగా ఇంకా తెలియరాలేదు. సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపింది.

## ట్యాంక్‌బండ్‌పై ఘనంగా

# సద్దుల బతుకమ్మ

**ఆకట్టుకున్న మహిళల బతుకమ్మ ప్రదర్శన**

**హాజరైన మంత్రులు కొండా సురేఖ, పొన్నం తదితరులు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 30:** సద్దుల బతుకమ్మ వవేడుకలు ఘనంగా జరిగాయి. బతుకమ్మ పండుగ చివరి రోజు కావడంతో.. భాగ్యనగరం అంగరంగ వైభవంగా ముస్తాబైంది. ఈ నేపథ్యంలో ట్యాంక్‌బండ్‌పై నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. మహిళలు రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. బతుకమ్మ చుట్టూ.. చప్పట్లు కొడుతూ, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. తొమ్మిది రోజులు జరిగే... బతుకమ్మ పండుగలో రోజుకో ప్రత్యేకత ఉంటుంది. సంస్కృతి సాంప్రదాయాలకు పట్టుకొమ్మగా నిలిచే బతకమ్మ పండుగలో మంగళవారం చివరి ఘట్టమైన సద్దుల బతుకమ్మ. ఈ బతుకమ్మ పండుగ స్త్రీ అస్తిత్వానికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ క్రమంలో బతుకమ్మ వేడుకల ముగింపు కార్యక్రమం హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ఘనంగా జరిగింది. అమర వీరుల స్మారకం నుంచి ట్యాంక్ బండ్ వద్ద బతుకమ్మ ఘాట్ వరకు దాదాపు 700 బతుకమ్మలతో మహిళలు ప్రదర్శన నిర్వహించారు. మంత్రి కొండా సురేఖ, టూరిజం కార్పొరేషన్ ఎండీ క్రాంతి, సంగీత నాటక అకాడమీ ఛైర్మన్ అలేఖ్య పుంజాల, మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారధ, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, సాంస్కృతిక సారధి ఛైర్‌పర్సన్ విమలక్క, డిప్యూటీ మేయర్ శ్రీలత తదితరులు.. బతుకమ్మ పాటలకు మహిళలతో కలిసి నృత్యం చేశారు. పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా సచివాలయంపై 3డీ మ్యాప్ లేజర్ షో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... బతుకమ్మ వేడుకలకు గిన్నిస్ రికార్డులు వచ్చేలా ప్రభుత్వం కృషి చేసిందన్నారు. కొంతమంది గతంలో బతుకమ్మ వేడుకల్లో డిస్కో డ్యాన్సులు ఆడేవాళ్లు. డిస్కో డ్యాన్సుల సంప్రదాయం ఇప్పుడు లేదు. పూర్వీకులు మనకు అందించిన సంప్రదాయాలను కొనసాగిద్దాం అని పేర్కొన్నారు.

# హామీలన్నీ గాలికి ఎగిరిపోయాయి


(మొదటి పేజీ తరువాయి)

ప్రతి ఇంటికి బాకీ కార్డు పంపిణీ చేయాలి. గ్రామ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు అందరు కలిసి ప్రతి ఇంటికి పోయి ఈ బాకీ కార్డుని అందజేసి కాంగ్రెస్ పార్టీ ఆ ఇంటికి ఎంత బాకీ పడిందో వివరించాలన్నారు. కాంగ్రెస్ మోసాలను, కాంగ్రెస్ పాలనను ఎండగట్టాలి. ప్రతి ఇంట్లో ఈ చర్చ జరగాలి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కుర్చీలో కూర్చుంటే కేసీఆర్ చేసింది కరెక్ట్ అని రేవంత్ రెడ్డికి అర్థమైంది..ల్గ÷తుబంధు ఇప్పుడైతే రూ. 10000 మేము వస్తే రూ. 15000 ఇస్తామన్నారు. పోయిన వానకాలం రైతు బంధు మొత్తానికే ఎగ్గొట్టిండు. పోయిన యాసంగిలో మూడెకరాల వారికి ఇచ్చిండు మిగతా వాళ్లందరికీ ఎగ్గొట్టిండు. ఇప్పుడు పంచాయతీ ఎన్నికలు ఉన్నాయని రూ. 12,000 ఇచ్చిండు. మిగతా మూడు వేలు ఎగ్గొట్టిండు. ప్రతి రైతుకు కాంగ్రెస్ పార్టీ రూ. 75 వేల రైతుబంధు బాకీ పడింది. రైతుబంధు రైతుకి ఇస్తాం. కౌలు రైతుకి ఇస్తామన్నారు. ఒక రూపాయి అయినా కౌలు రైతుకు ఇచ్చారా? కరోనా వచ్చినా కేసీఆర్ ఎమ్మెల్యేలు, మంత్రుల జీతాలు బంద్ పెట్టిండు గాని రైతులకు రైతుబంధు ఆపలేదన్నారు. 97 శాతం మంది రైతులు 10 ఎకరాలలోపే ఉన్నారు. 200 ఉన్న పెన్షన్‌ని కేసీఆర్ 2000 చేసిండు. పదొంతులు పెన్షన్ పెంచిండు కేసీఆర్. కాంగ్రెస్ 4000 పెన్షన్ ఇస్తా అన్నది ఈరోజు వరకు లేదు. అత్తకు, కోడలు ఇద్దరికీ ఇస్తామన్నారు. రేవంత్ రెడ్డివి అన్నీ గజినీకాంత్ మాటలు.. ఇంటికొక మహిళకు రేవంత్ రెడ్డి రూ. 44 వేల బాకీ పడిండు. రూ. 44000 ఇచ్చినంకనే కాంగ్రెస్ వాళ్ళు ఎవరైనా ఓటు అడగాలన్నారు. 100 రోజుల్లో ఇస్తామని చెప్పి 700 రోజులైనా ఇప్పటివరకు ఒక్క హామీ నెరవేర్చలేదు. మొదటి క్యాబినెట్‌లోనే 6 గ్యారంటీలకు చట్టబద్ధత తెస్తామన్నారు 30 క్యాబినెట్‌లైనా ఊసే లేదు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీల అమలు గురించి ఎవరైనా అడుగు తారేమో అని రాహుల్ గాంధీ తెలంగాణ ముఖం చూడట్లేదు. రేవంత్ రెడ్డిని ఎవడు నమ్మిటట్టు లేడని రాహుల్ గాంధీ వచ్చి మాటిచ్చాడు. 4,000 పెన్షన్ ఇప్పిచ్చే గ్యారెంటీ నాది అన్నాడు రాహుల్ గాంధీ. వందరోజుల్లో హామీలు అమలు చేస్తామన్నావు ఏమైంది. అందుకే ఈ బాకీ కార్డును విడుదల చేసాం. 18 ఏళ్లు నిండిన ప్రతి అక్కకు చెల్లెకు మహాలక్ష్మి కింద రూ. 2,500 ఇస్తామన్నారు. మాట్లాడితే మహిళలను కోటీశ్వరులని చేస్తామంటారు. ఎవరైనా అయ్యారా? ఈ బాకీ కార్డు లోకల్ బాడీ ఎన్నికల్లో బ్రహ్మాస్త్రం. ఇది కాంగ్రెస్ పాలిట ఉరితాడు అవుతుందని హరీశ్‌రావు తెలిపారు. యూరియా బస్తాలు ఇచ్చే తెలివి లేదు కానీ ఊరుకో మద్యం దుకాణం పెడతాడట. బ్రూవర్లు పెడతాడట. బెల్ట్ షాపులు పెడతారట. మొత్తానికి తాగుబోతుల తెలంగాణ చేస్తా అంటున్నడు రేవంత్ రెడ్డి. తులం బంగారం ఏమైంది రేవంత్ రెడ్డి? కనీసం కల్యాణ లక్ష్మి చెక్కుల పైసలు ఇస్తలేవు. విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు అన్నారు ఒక విద్యార్థి కైనా ఇచ్చారా. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తా అన్నావ్ కనీసం 5000 ఉద్యోగాలను ఇచ్చేవా రేవంత్ రెడ్డీ అని నిలదీసారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని రాహుల్ గాంధీ అశోక్ నగర్ చౌరస్తాలో చెప్పిండు. నిజమే అని నిరుద్యోగ యువతీ యువకులు నమ్మారు. రాహుల్ గాంధీ మోసం చేశారు. ప్రియాంక గాంధీ హుస్నాబాద్‌లో నిరుద్యోగ భృతి 4000 ఇస్తామన్నారు ఇచ్చారా అని హరీశ్‌రావు మండిపడ్డారు. కేసీఆర్ చీరలు ఇచ్చారు నేను పట్టుచీరలు ఇస్తా అన్నాడు. పట్టుచీర లేదు ఉన్న చీర కూడా లేదు. మార్పు కాదు ఇది ఏమార్పు. నమ్మించి ఏమార్చి గొంతు కోసిండు రేవంత్ రెడ్డి. నీళ్ల విషయంలో అబద్దాలు, నియామకాల విషయంలో అబద్దాలు, నోరు తెరిస్తే అన్ని అబద్దాలే. కేసీఆర్ కిట్టు బంద్ అయింది. న్యూట్రిషన్ కిట్టు బంద్ అయింది. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బంద్ అయింది. 9 ఏళ్లలో రూ. 20వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బు చెల్లించాడు కేసీఆర్. విద్యార్థులను నిర్లక్ష్యం చేసి ఒక రూపాయి ఇయ్యని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లలకు ఫీజులు కట్టకపోతే సర్టిఫికెట్లు లేని పరిస్థితి వచ్చిందన్నారు. ఆరోగ్యశ్రీ డబ్బులు ఇవ్వకపోవడంతో దావఖానాలో సేవలు బంద్ అయ్యాయని అన్నారు. రేవంత్ రెడ్డి కంచ గచ్చిబౌలిలో, బంజారాహిల్స్‌లో, జూబ్లీహిల్స్‌లో భూముల అమ్ముతా అని బయలుదేరిండు. సన్నవడ్లకు రూ. 1300 కోట్ల బోనస్ రేవంత్ రెడ్డి బాకీ పడ్డాడన్నారు. కోమటిరెడ్డి నరకమంటే బాగా నరుకుతాడు కానీ గుంతపడని రోడ్డు ఎక్కడైనా ఉన్నదా.. ఫ్యూచర్ సిటీ అని లేని సిటీకి ఆరు లైన్ల రోడ్ వేస్తాడట. ఉన్న రోడ్లను మాత్రం పట్టించుకోరంట. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పర్సంటేజ్ కు భయపడి కాంట్రాక్టర్లు టెండర్లు వేయని పరిస్థితి. పైసలు లేవు అంటాడు.

నిజాలు నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక
బుధవారం,
అక్టోబర్ 01, 2025



## అనంతోజు పద్మ శ్రీ రచించిన బతుకమ్మ పాటల పల్లకి పుస్తకాన్ని ఆవిష్కరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



చర్చ :- కరీంనగర్ కరీంనగర్ వాస్తవ్యురాలు అనంతోజు పద్మ శ్రీ రచించిన బతుకమ్మ పాటల పల్లకి పుస్తకాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ తెలంగాణ జానపదుల హృదయ స్పందనను పాటల రూపంలో రచించి 'బతుకమ్మ పాటల పల్లకి' పుస్తకాన్ని వెలువరించిన కవయిత్రి అనంతోజు పద్మశ్రీ అభినందనీయురాలన్నారు.. తెలంగాణ ప్రాంతీయ సంస్కృతిని పద్మశ్రీ అద్భుతంగా అక్షరబద్ధం చేశారని, తెలంగాణ సంప్రదాయాలకు పట్టం కట్టే ఇటువంటి మరిన్ని రచనలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కవయిత్రి కుటుంబ సభ్యులు జూపాక మల్లేశం, శాలిని, శ్రీజ పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ రుద్ర రామ్ కుటుంబానికి వెలిచాల రాజేందర్ రావు పరామర్శ



కరీంనగర్ రూరల్ మండలం జూబ్లీ నగర్లో మాజీ సర్పంచ్ రుద్ర రాము తండ్రి రుద్ర విశ్వనాథం ఇటీవల మృతి చెందగా, రాము తో పాటు వారి కుటుంబ సభ్యులను మంగళవారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పరామర్శించారు. వారింటికి వెళ్లి పరామర్శించారు. విశ్వనాథం చిత్రపటం వద్ద రాజేందర్ రావు నివాళులర్పించారు. రుద్ర విశ్వనాథం మృతికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. విశ్వనాథం మృతికి రాజేందర్ రావు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

## అన్న ప్రసాద వితరణలో పాల్గొన్న 'మెచ్చా'





చర్చ, దమ్మపేట:పట్టణం పరిధిలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన దేవీ శరన్నవరాత్రుల వేడుకలో భాగంగా కమిటీ ఆహ్వానం మేరకు మంగళవారం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ బాధ్యులు మెచ్చాకు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం ఆయన అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. మెచ్చా వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్డ రమేష్, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, దారా యుగంధర్, అబ్దుల్ జిన్నా, పాశం ప్రసాద్, శేషాద్రి, కందవల్లి రాజు, సతీష్ తదితరులు ఉన్నారు

## వృద్ధాశ్రమంలో డాక్టర్ బొర్రా సుధాకర్ పుట్టినరోజు వేడుకలు



చర్చ, వైరా: మండల పరిధిలోని గొల్లపూడి వృద్ధాశ్రమంలో డాక్టర్ బొర్రా సుధాకర్ పుట్టినరోజు వేడుకలు గరుడేపల్లి సాయికుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి, పండ్లు ఫలహారాలు పంచి, అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సాయి కిరణ్ మాట్లాడుతూ.. బొర్రా సుధాకర్ రాబోయే తరానికి మార్గదర్శిగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాళ్ల రమేష్, వెంకన్న, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గరిడేపల్లి కిషోర్, ఈలప్రోలు వెంకటప్పయ్య, రాచకొండ సాయి, పర్స శ్రీను, మొండ్రు బాలరాజు, వడ్లమాని నిఖిల్, పటాన్ జాన్ పాషా , బెన్నీ, బత్తుల సాయి, తాళ్లూరి మనోహర్, తాళ్లూరి వెంకన్న, సన్నీ, చింతపల్లి నితిన్, షేక్ నాగుల్ మీరా, తోట శివ చందు, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గా మాతగా దర్శనం



చర్చ, అశ్వారావుపేట:స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో 50వ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా మంగళవారం అమ్మవారు దుర్గా దేవిగా భక్తులకు దర్శనమిచ్చి విశేష పూజలందుకున్నారు. ఆలయ నిర్వాహకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలను ఏర్పాటు చేయగా, భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులయ్యారు. సాయంత్రం స్థానికులు అందంగా అలంకరించి తీసుకువచ్చిన బతుకమ్మలను దేవాలయ ప్రాంగణానికి చేరి ఆటలు ఆడి సందడి చేశారు. అనంతరం బతుకమ్మలను ఘాట్‌ల వద్ద చెరువులలో నిమజ్జనం చేశారు.

# నిస్పక్షపాతంగా ఎన్నికలు విధులు నిర్వర్తించాలి

- కలెక్టర్ హరిత
- స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో
- అధికారులకు ఎంసీసీపై శిక్షణ





చర్చ:- కరీంనగర్‌రాజన్న సిరిసిల్లరానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారులు నిస్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ హరిత ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్( ఎంసీసీ)పై వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీఓలు, ఎంపీఓలకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హరిత హాజరై మాట్లాడారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తరువాత ఎలాంటి రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది పాల్గొన కూడదని స్పష్టం చేశారు. విధుల్లో భాగంగా ఎఫ్ఎస్, ఎస్ఎస్టీ లు సీజ్ చేసినప్పుడు తప్పనిసరిగా వీడియో ఫుటేజ్ తీసుకోవాలని, ఏ మాత్రం నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని సూచించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తరువాత రూ. 50 వేల కంటే ఎక్కువ డబ్బు తరలిస్తే పట్టుకొని, వీడియో తీసి పంచనామా చేయాలని, అనంతరం పట్టుకున్న డబ్బుకు సంబంధించి రసీదు అందజేయాలని సూచించారు. ఎన్నికల ప్రచారం, ర్యాలీలకు అనుమతి ఇవ్వడం, వాటిని పరిశీలించడంపై వివరించారు. ఆయా మండలాల నోడల్ ఆఫీసర్లు తమ నివేదికను ప్రతి రోజు పంపించాల్సి ఉంటుందని తెలిపారు. ఎంసీసీ నోడల్ ఆఫీసర్ గా డీఆర్డీఓ శేషాద్రి నియమించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో జిల్లా సరిహద్దుల వద్ద చెక్ పోస్టులు ఉంటాయని తెలిపారు.సమావేశంలో వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, డీపీఓ షర్ఫుద్దీన్, ఎన్నికల మాస్టర్ ట్రైనర్ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు..

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- పార్టీ అభ్యర్థుల విజయానికి కష్టపడి పని చేయండి.
- అత్యధిక స్థానాలు గెలిచేలా కృషి చేయండి..
- బిజెపి బీఆర్ఎస్ పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలి..
- కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించండి..
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు
- చేగుర్తి, శ్రావణపల్లి, బహదూర్ ఖాన్ పేట గ్రామాల్లో విస్తృతంగా వెలిచాల పర్యటన..
- స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం.



కరీంనగర్‌స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిపే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ శ్రేణులు కలిసికట్టుగా కష్టపడి పని చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.బిజెపి బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థులను చిత్త చిత్తగా ఓడించాలని పేర్కొన్నారు. పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ నేతలు కరీంనగర్ నియోజకవర్గంలో పేదలకు ఒక్క ఇల్లు మంజూరు చేయలేదని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వమే పేదలకు అండగా ఉంటుందని ఇందుకు నిదర్శనమే నాలుగువేల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు అని పేర్కొన్నారు. మంగళవారం కరీంనగర్ రూరల్ మండలం చేగుర్తి, శ్రావణపల్లి, బహదూర్ ఖాన్ పేట గ్రామాల్లో వెలిచాల రాజేందర్ రావ్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి అనుసరించాల్సిన వ్యూహాలపై వారికి రాజేందర్‌రావు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎంపిటిసిలుగా ఎంపీపీలుగా జెడ్పిటిసిలుగా గెలిపించేందుకు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులంతా అహర్నిశలు పాటుపడాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఎక్కడా కూడా నిర్లక్ష్యంగా ఉండవద్దని పకడ్బందీగా పార్టీ అభ్యర్థుల విజయానికి కష్టపడి కృషి చేయాలని సూచించారు. గెలుస్తామనే ధీమాతో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని ఎన్నికలు పూర్తయ్యే వరకు జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ విధించిన నిబంధనలను ఎక్కడ ఉల్లంఘించవద్దని నిబంధనల ప్రకారం మెలగాలని సూచించారు. ఎలక్షన్ కమిషన్ గీత ఎట్టి పరిస్థితుల్లో దాటావద్దని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలనీ, ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పాటుపడుతుందని ప్రజలను చైతన్య పరచాలని పేర్కొన్నారు. అదేవిధంగా కరీంనగర్ నియోజకవర్గానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దసరా కానుకగా 4 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశారని కరీంనగర్ చరిత్రలోనే చారిత్రాత్మక నిర్ణయం అని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పై నియోజకవర్గ వ్యాప్తంగా ప్రచారం కల్పించాలని లబ్ధిదారులకు ముఖ్యమంత్రి కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లను అందించిందని స్పష్టంగా తెలియజేయాలని కాంగ్రెస్ నాయకులు రాజేందర్ రావు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి వారు ప్రత్యేక చొరవ చూపుతారని పేర్కొన్నారు. నాయకులు అంతా కలిసికట్టుగా కాంగ్రెస్ విజయానికి సహకరించాలని రాజేందర్‌రావు సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో ఘనంగా పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మానం




చర్చ :- కరీంనగర్ కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో వివిధ హోదాల్లో సుదీర్ఘకాలం పాటు విశేష సేవలందించి మంగళవారంనాడు పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులను కరీంనగర్ పోలీస్ కమీషనర్ శ్రీ గౌష్ ఆలం ఐపీఎస్ ఘనంగా సన్మానించారుపదవీ విరమణ పొందిన వారిలో కరీంనగర్ సి.ఎస్.బి. లో ఎస్సైగా పనిచేసిన ఆర్.రవీందర్ రెడ్డి (42 సంవత్సరాలు), టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో లో ఏఎస్సైగా పనిచేస్తున్న ఎన్. భాస్కరచారి (42 సంవత్సరాలు), కరీంనగర్ రూరల్ పిఎస్ లో హెడ్ కానిస్టేబుల్ గా కె.వెంకటేశ్వర్లు పనిచేస్తున్న (35 సంవత్సరాలు) లు ఉన్నారు. వీరంతా తమ ఉద్యోగ జీవితంలో పోలీసు శాఖకు అంకితభావంతో సేవలందించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ ఒక సాధారణ ప్రక్రియ అని, అయితే అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని కొనియాడారు. పోలీసు అధికారులు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని ఆయన గుర్తు చేశారు. పదవీ విరమణ పొందుతున్న అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.అనంతరం, పోలీస్ కమీషనర్ స్వయంగా పదవీ విరమణ పొందుతున్న అధికారులను పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. వారికి జ్ఞాపికలను అందజేసి, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీం రావు రిజర్వు ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్(సంక్షేమం), కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడి సురేందర్ మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ఎన్జీవో సంఘము జిల్లా అధ్యక్షులు





చర్చ :- కరీంనగర్, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు గౌరవ కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌస్ ఆలం, ఐపీఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి సద్దుల బతుకమ్మ %-% దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా గౌరవ సి.పి. గారిని శాలువా, పుష్పగుచ్ఛం, మెమెంటో, స్వీట్లు అందజేసి సాంప్రదాయబద్ధంగా సన్మానించారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల విశిష్టతను వివరించి, ప్రతి సంవత్సరం టీఎన్జీవోల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఉద్యోగులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారని తెలియజేశారు.దారం శ్రీనివాసరెడ్డి గారు మాట్లాడుతూ %-% "దేశమంతా దేవుళ్ల దగ్గర పూలు పెడతారు, కానీ మన తెలంగాణలో పూలనే బతుకమ్మగా కొలుస్తాం. కుంటలు, వాగులు నిండిపడి పశుపక్షాదులు ఆనందంగా ఉండగా, రైతులు కష్టపడి పండించిన పంటలు పచ్చగా పెరిగి అందరికీ సుఖసంతోషాలు నింపాలని బతుకమ్మ పండుగ సందేశం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాజేష్ భరద్వాజ్, జిల్లా సంయుక్త కార్యదర్శి ఏ.వి. రాజేశ్వరరావు, 4వ తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు కోటా రామస్వామి, శంకర్ కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు

# కొత్త పుంతలు తొక్కుతున్న ఇసుక అక్రమ రవాణా

- చూపించేది టైల్స్ ముడి సరుకు రవాణా బిల్లులు
- చేసేది ఇసుక తరలింపు.





చర్చ, అశ్వారావుపేట:

తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల నుండి ఇసుక అక్రమ రవాణాలో కొత్త కోణం బయటపడింది. ఆంధ్ర నుంచి అక్రమంగా రకరకాల మార్గాల్లో ఇసుక రవాణా అవుతుండటం తో అప్రమత్తమైన పోలీసులు, రవాణా శాఖ తనిఖీలు ముమ్మరం చేశారు. సోమవారం రాత్రి ఆంధ్ర నుంచి తెలంగాణలోకి ప్రవేశించిన రెండు లారీలను రవాణా శాఖ అధికారులు తనిఖీలు చేయగా, టైల్స్ తయారీ ముడిసరుకు తీసుకు వెళ్తున్నట్టు బిల్లులు చూపించడంతో అనుమానం వచ్చిన అధికారులు లారీలను పరిశీలించగా ఇసుక బస్తాలు బయటపడ్డాయి. రవాణా శాఖ అధికారులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు రెండు లారీలను స్వాధీనం చేసుకుని స్టేషన్‌కి తరలించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రావులపాలెం కేంద్రంగా టైల్స్ తయారీలో ఉపయోగించే ముడి సరుకుగా బిల్లులు తయారు చేసి ఇసుకను బస్తాల్లో ప్యాక్ చేసి దర్జాగా హైవే పై చెకపోస్టులను దాటిస్తూ ఇసుక అక్రమ రవాణా చేస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. తెలంగాణకు అనుమతులు లేకుండా ఏ రూపంలో వచ్చినా అది అక్రమమేనని పోలీసులు స్పష్టం చేస్తూ రెండూ

-లారీలను సీజ్ చేసి కేసులు నమోదు చేశారు.

%-% అశ్వారావుపేట మీదుగా ప్రముఖ పట్టణాలకు.ఆంధ్రా ప్రాంతం నుండి అశ్వారావుపేట మీదుగా తెలంగాణలోని హైదరాబాద్, నల్గొండ, వరంగల్, సత్తుపల్లి వంటి ప్రముఖ పట్టణాలతోపాటు అనేక ఇతర ప్రాంతాలకి లారీలు, టిప్పర్ల ద్వారా ఇసుక అక్రమ రవాణా దందా కొనసాగుతోంది. దళారులు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ మూడు లారీలు.. ఆరు టిప్పర్లు అన్న చందంగా అక్రమ ఇసుక రవాణాను జోరుగా సాగిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరచి ప్రభుత్వ ఖాజానాకు గండి కొడుతున్న ఇసుక మాఫియాపై చర్యలు తీసుకుని అక్రమ రవాణా లను అరికట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు..

# ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్.**





చర్చ :- కరీంనగర్. పెద్దపల్లి సెప్టెంబర్ 30
పెద్దపల్లి జిల్లాలో ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం డిసిపి కరుణాకర్ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంపిటిసి, జెడ్పిటిసి , గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. రెండు విడతల లో స్థానిక సంస్థలను, 3 విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని అన్నారు. జిల్లాలో మొదటి విడతలో 7 మండలాలు, రెండవ విడుదల ఆరు మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికల జరుగుతాయని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ అదనపు భద్రత బలగలు ఉండేలా చూడాలని అన్నారు ఎన్నికల షెడ్యూల్ విడుదల జరిగిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే ఎన్నికలు జరిగే గ్రామీణ ప్రాంతాలలో అమలులోకి రావడం జరుగుతుందని అన్నారు. ఎం.సి.సి నిబంధనల ప్రకారం తీసుకోవాల్సిన చర్యలను చేపట్టీ మండల అధికారులు రిపోర్ట్ అందించాలని అన్నారు.ఓటర్లను ప్రభావితం చేసేలా ఎంసిసి నిబంధనలకు విరుద్ధంగా అర్బన్ ప్రాంతాలలో, సోషల్ మీడియా ద్వారా ఉల్లంఘనలు చేస్తే వారిపై ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు సిద్దం చేశామని, సిబ్బందికి ఎన్నికల విధుల నిర్వహణ పట్ల శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని, శాంతి భద్రతలు కూడా అదుపులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.పోలింగ్ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి ఎన్నికల నిర్వహణకు అవసరమైన వసతులు ఉన్నాయో లేదో చెక్ చేయాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ద్వారా విధులు కేటాయించాలని అన్నారు. మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నామినేషన్ల స్క్రూటినీ , ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు ప్రక్రియ పై సిబ్బందికి శిక్షణ అందించాలని అన్నారు. పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనల, విధుల పై అధికారులకు ముందుగానే సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోటీలో ఉండే అభ్యర్థులు ఫైనల్ అయిన తర్వాత బ్యాలెట్ పేపర్ల ముద్రణ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని అన్నారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు ఒక నోడల్ అధికారి నియమించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా రి -పోల్ జరగకుండా పటిష్ట ఏర్పాట్లు ఉండాలని అన్నారు. లిడిసిపి కరుణాకర్ మాట్లాడుతూ, స్ట్రాంగ్ రూమ్, నామినేషన్ సెంటర్, పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన మేర పట్టిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అక్టోబర్ 9 నోటిఫికేషన్ విడుదల చేసిన దగ్గర నుంచి ఎస్.ఎఫ్.టి పని చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు.
గోదావరిఖని లోని ప్రభుత్వ డిగ్రీ పీజి కళాశాల, మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాల వద్ద అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు అక్రమంగా డబ్బు, మద్యం రవాణా చేస్తే తనిఖీలు చేపట్టే ఫీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ శాఖ అధికారులతో సమయంతో ఎన్నికల జరిగింది అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో%ూజ్రూ% రమేష్, కృష్ణ రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్ , జెడ్పీ సిఈఓ నరేందర్, డిపిఓ వీర బుచ్చయ్య జిల్లా నోడల్ అధికాం ులు, ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన కట్ట కృష్ణకు సన్మానం




చర్చ, సత్తుపల్లి:సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తూ మంగళవారం రోజున పదవి విరమణ చేసిన కట్ట కృష్ణను ఐ.ఎన్.టి.యు.సి ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసీ లో ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాల, శాలువాతో కృష్ణను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణ బదిలీ కోల్ ఫిల్లర్గా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించి 34 సంవత్సరాలుగా రక్షణ, క్రమశిక్షణతో విధులు నిర్వహించి సంస్థ పురోభివృద్ధికి సహకరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జే.వి.ఆర్ ఓసి ఐఎన్టీయూసీ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సుదర్శన్, అసిస్టెంట్ ఫీట్ సెక్రెటరీలు కోటేశ్వరరావు, సురేష్, ఐ.వి రెడ్డి, నాయకులు మురళి, పొట్టి కిరణ్ , కిషనరావు, కాటమనేని శ్రీధర్, రఫి, రాంచందర్, వెంకట స్వామి, రాము, రషీద్, మంగళ గిరి శ్రీను, రవి, రాజేందర్, చాంద్, శ్రీధర్, ఖాజా, లింగమూర్తి, షరీఫ్, గౌస్, సంతోష్, మాలోత్ అశోక్, పవన్, బాలకృష్ణ , బాలు, సాధిక్, దాసరి శ్రీను, జనగాం శ్రీను, ఇతర నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# గ్రామసభ జరపకుండా ఇండ్లు ఎలా కేటాయించారు..?

**- అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న నందమూరినగర్ కాలనీవాసులు**
**- అనర్హులకు అడ్డదారిలో ఇల్లు కేటాయించారని ఆరోపణలు**
**- తక్షణమే అర్హులకు ఇళ్లు ఇవ్వాలని డిమాండ**





చర్చ, అశ్వారావుపేట:
అశ్వారావుపేటలో తెలంగాణ రాష్ట్ర సరిహద్దును అనుకుని ఉన్న నందమూరి నగర్ కాలనీ వద్ద నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయి అని కాలనీవాసులు ఆందోళన బాటపట్టారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తయి ఏళ్ళు గడుస్తున్నా లబ్ధిదారులకు ఇల్లు కేటాయించకపోవడంతో నిరుపయోగంగా పడి ఉన్న ఇళ్లలో... ఉండటానికి నీడ లేని కొందరు నిరుపేదలు వచ్చి నివాసం ఉంటున్నారు. రెండు రోజుల క్రితం కొంత మందికి ఈ డబల్ బెడ్ రూం ఇల్లు కేటాయిస్తూ అధికారులు ఉత్తర్వులు ఇవ్వడంతో ఎంపికైన లబ్ధిదారులు ఇల్లు స్వాధీనం చేసుకోవడానికి మంగళవారం వచ్చారు. అప్పటికే అనధికారికంగా ఉన్నవారు ఇళ్ళు ఖాళీ చేసేది లేదని అడ్డం తిరగడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. గ్రామ సభ పెటకుండా, డ్రా తీయకుండా లబ్ధిదారులను ఎలా ఎంపిక చేశారని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో ఒక్కరికి కూడా ఇల్లు రాలేదని, వేరే ప్రాంతం వారికి ఇళ్ళు ఎలా కేటాయించారని ఆందోళన చేపట్టారు. 400 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో నిరుపేదలకు ఎంపిక చేసి ఈ ఇళ్ళు కేటాయించామని అధికారులు చెబుతుండగా, ప్రభుత్వం కేటాయించిన వారికి ఇళ్ళు ఇవ్వాలని, ఏదైనా సమస్య ఉంటే ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచిస్తున్నారు. అయితే తమ కాలనీలో ఒక్కరు కూడా అర్హులు లేరా అని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు అడ్డదారిలో డబ్బులకు ఆశపడి, డ్రా తీయకుండానే కొందరు అనర్హులకు ఇల్లు కేటాయించారని కాలనీవాసులు దుయ్యబట్టారు. ఏది ఏమైనా అధికారులు కేటాయించిన వారికి ఇళ్ళు ఏర్పాటు చేశారు. ఇండ్లు పూర్తి అయ్యి ఏళ్ళు గడుస్తున్నా ఇంతకాలం మిన్నకుండి ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తరువాత హడావుడిగా వచ్చి అనర్హులకు ఇళ్లు కేటాయించడమేమిటని ప్రశ్నిస్తున్నారు. తక్షణమే అనర్హులను తొలగించి, అర్హులైన వారికి ఇళ్లు కేటాయించాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో తమ ఆందోళనను ఉధతం చేస్తామని హెచ్చరిస్తున్నారు.గ్రామ సభల ద్వారానే కేటాయింపులు జరిగాయి: తహశీల్దార్, అశ్వారావుపేటనందమూరినగర్ కాలనీలో ఇప్పటికే మూడుసార్లు గ్రామ సభలు నిర్వహించాం. సభలు నిర్వహించిన ప్రతీసారి స్థానికులు గొడవలు పడుతున్నారు. గతంలో ఉన్న అధికారులు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, లబ్ధిదారులను ఎంపిక చేశారు. నేడు లబ్ధిదారులకు ఇల్లు స్వాధీనపర్చడం జరిగింది. ఈ విషయంలో ఎలాంటి అవకతవకలకు చోటు లేదు. దరఖాస్తు చేసుకున్నా మాకు ఇళ్లు రాలేదు: పఠాన్ ఖాజాన్ బీ, స్థానికురాలుమాకు సొంత ఇల్లు లేదు, స్థలం లేదు. మేము ఇందిరమ్మ ఇంటి కోసం ధరఖాస్తు పెట్టుకున్నప్పటికి మాకు మంజూరు చెయ్యలేదు. అధికారులను అడిగితే ఎక్కడ ఉంటే అక్కడ వేసుకోండి మేము ఏమి చెయ్యలేం అని అంటున్నారు.మాకెందుకు ఇళ్లు ఇవ్వరు: వెంకట లక్ష్మిమేము ఎన్నో ఏళ్లుగా అద్దె ఇంట్లో ఉంటున్నాం. మాకు ఇల్లు లేదు, ఏమి లేదు. మాకెందుకు ఇల్లు ఇవ్వరో అర్థం కావడంలేదు. మేము ఉంటున్న కాలనీలో ఇల్లు కట్టి మా కాలనీలో అర్హులకు ఇవ్వకుండా ఎక్కడెక్కడో ఉన్నవారికి ఎలా ఇస్తారు. మాకు ఇల్లు ఇచ్చే వరకు మేము ఇక్కడి నుండి ఎక్కడికి వెళ్ళేది లేదు.

# ఉపాధ్యాయులకు ఆదర్శనీయుడు ప్రభుదయాళ్

**- అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, పాడేరు ఐటీడీఏ పీవో తిరుమణి**
**- ఐటీడీఏ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘన సన్మానం**



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:బహుముఖ ప్రజ్ఞాశాలిగా, తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలివిడిగా ఉంటూ వారిలో స్ఫూర్తి నింపిన వ్యక్తి డాక్టర్ ప్రభుదయాళ్ అని ఐటీడీఏ ఉపాధ్యాయులు కొనియాడారు. కొత్తగూడెం మండల విద్యాశాఖ అధికారిగా గతనెల పదవీ విరమణ పొందిన డాక్టర్ ప్రభుదయాళ్ను పాడేరు, సీతంపేట, రంపచోడవరం ఐటీడీఏ లకు చెందిన ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. భద్రాచలం గిరిజన బిఈడి కళాశాలలో చదివి ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వీరంతా గురుభక్తిగా అరకులో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. తమకు దయాళ్ చేసిన సహాయం, మార్గదర్శకత్వం పట్ల సభాముఖంగా కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వేలా%ూ%దిమంది ఆయన వద్ద విద్యాభ్యాసం చేసి ప్రభుత్వ కొలువులు సాధించారని తెలిపారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిణి తిరుమణి శ్రీ పూజ పాల్గొని దయాల్ను ఘనంగా సన్మానిస్తూ, విద్యారంగానికి, మరీ ముఖ్యంగా ఏజెన్సీ విద్యారంగానికి ఇంకా తన సేవలు అందిస్తూ, సూచనలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చలపతి, డిఎం కిష్ణ బాబు, సీఐ డాలి బాబు, వందల సంఖ్యలో గిరిజన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ పరం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర పాలకులు

**- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వెంకన్న, జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు**






చర్చ, సత్తుపల్లి:దేశంలో వ్యవసాయ రంగాన్ని మొత్తం పెట్టుబడుదారులైన ఆదాని, అంబానీలకు అప్పజెప్పడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రమైన కృషి చేస్తున్నారని, దీనికి వ్యతిరేకంగా వ్యవసాయ కార్మికులు పోరాడాల్సిన అవసరం ఉందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వెంకన్న, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) జిల్లా కార్యదర్శి తిమ్మడి హనుమంతరావు పిలుపునిచ్చారు. స్థానిక నీలం రామచంద్రయ్య భవన్లో సారా అంజన్న సభ ప్రాంగణంలో మంగళవారం ఏఐకేఎంఎస్ కల్లూరు డివిజన్ ప్రథమ మహాసభ డివిజన్ అధ్యక్షులు గంట శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సభలో వారు మాట్లాడుతూ దేశంలో ఇప్పటికీ వ్యవసాయ రంగం మొత్తాన్ని నిర్వీర్యం చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక నల్ల చట్టాలను అమలు చేయడం కోసం ప్రయత్నాలు జరుపుతున్నారని ఆరోపించారు. పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, సోమనాథ్ సిఫారసులు అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందారని విమర్శించారు. నేడు నిత్యవసర ధరల ప్రకారంగా ఒక కుటుంబానికి జీవించటానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సిఫారసులు లెక్కల ప్రకారంగా రూ.26,000 కావాల్సిన అవసరం ఉందని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. తెలంగాణలో దాదాపు 60 లక్షల మంది వ్యవసాయ కూలీలకు బ్రతకటానికి నెలకి రూ.26,000 కావాల్సి ఉందని, ఈ ఆదాయం సమకూర్చే శక్తి మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్నప్పటికీ వేల, లక్షల కోట్ల ఆస్తులున్న సంపన్నులకు లక్ష కోట్ల రుణాలు మాఫీ చేసి ఇతర రాయితీలు ఇస్తున్నారు కానీ కష్టజీవులైన కూలీలకు ఇవ్వటానికి వీరికి చేతులు రావటం లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టాన్ని అమలు చేస్తామని చెప్పి నేటికీ అమలు చేయలేదని అన్నారు. అదేవిధంగా గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 200 పని దినాలు కల్పించి రోజు కూలీగా 600 రూపాయలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం మహాసభకు ముందు డివిజన్ అధ్యక్షులు గంటా శ్రీనివాసరావు అరుణ పతాకాన్ని ఎగుంవేయగా డివిజన్ కార్యదర్శి బీరెల్లి లాజరు అమరవీరుల సంతాప తీర్మాణాన్ని ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు ఒగ్గు నాగిరెడ్డి, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి తాటి రాజు సందేశాలు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో సున్నం కృష్ణ, కుంటా కృష్ణ, సంఘసాని వెంకటేష్, సారా కిషోర్, మారుతి శ్రీను,నల్లబోతుల మాణిక్యం, బూరుగు రామారావు, పాల్గొన్నారు.

# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి

**- ఎస్పీ రోహిత్ రాజు**



చర్చ క్రైమ్ భద్రాద్రి కొత్తగూడెం పోలీస్ శాఖలో విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన వారు తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పదవీ విరమణ చెందిన స్పెషల్ బ్రాంచి ఎస్సై రాజేందర్ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ 43 సంవత్సరాల పాటు పోలీస్ శాఖలో సేవలందించిన రాజేందర్ సేవలు ప్రశంసనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ మల్లయ్య స్వామి, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఎస్బీఇన్స్పెక్టర్శ్రీనివాస్, పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఏసోబు, సభ్యులు, పాల్గొన్నారు.

చర్చ
తెలుగు దిన పత్రిక

బుధవారం,
అక్టోబర్ 01, 2025



# గంజాయిని రవాణా చేస్తున్న నిందితుడి అరెస్ట్

**- పరారీలో మరో ముగ్గురు, 204 కిలోల గంజాయి స్వాధీనం**



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** నిషేధిత గంజాయిని రవాణా చేస్తున్న నిందితుడిని బూర్గంపాడు పోలీసులు పట్టుకోగా, మరో ముగ్గురు నిందితులు పరారయ్యారు. వారి వద్ద నుంచి 204 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. మంగళవారం బూర్గంపాడు మీదుగా చింతూరు నుండి హర్యానాకు హెచ్ఆర్ 33 బి 6330 నెంబరు గల కారులో అక్రమంగా గంజాయి తరలిస్తుండగా బూర్గంపాడు ఎస్సై ప్రసాద్ తన సిబ్బందితో మొరంపల్లి బంజర గ్రామం వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా పట్టుకున్నారు. కారులో మొత్తం నలుగురు నిందితులు ఉండగా, వారిలో హర్యానాకు చెందిన సంజయ్ కుమార్ పట్టుబడగా, ప్రిన్స్ కుమార్, ప్రధాన్ కారా, లఖన్ హంతాల్ పరారైనట్లు ఎస్సై తెలిపారు. కారులో 204.930 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. పట్టుబడిన నిందితుడిపై కేసు నమోదు చేసి నిందితున్ని రిమాండ్ నకు తరలించినట్లు తెలిపారు. గంజాయి విలువ రూ.1,02,46,500/ ఉంటుందని ఎస్సై చెప్పారు.

# స్థానిక ఎన్నికల్లో విజయం మనదే

**- ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధ్యక్షతన చంద్రుగుండలో స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం**

**- ముఖ్య అతిథులుగా పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు,జిల్లా గ్రంధాలయ చైర్మన్ వీరబాబు**



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తాచాటాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు.అశ్వారావుపేట నియోజకవర్గం, చంద్రుగొండ మండలం దామరచర్ల ఎస్ఆర్ కళ్యాణమండపంలో దారం గోవింద రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన స్థానిక సంస్థల సన్నాహక సమావేశానికి టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వీరబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, ప్రతినిలధులను ఉద్దేశించి నాగా సీతారాములు మాట్లాడుతు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ముందుకు సాగలన్నారు. కలిసికట్టుగా పని చేస్తే విజయం మనదేనని అన్నారు. పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మనకు శ్రీరామ రక్ష అని, విడతల వారీగా 6 గ్యారెంటీల అమలతో పాటుగా హామీ ఇవ్వని పథకాలను కూడ అమలు చేస్తు ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందన్న విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. 10 ఏళ్ళు అధికారంలో ఉండి యావత్ తెలంగాణను మోసం చేసిన బిఆర్ఎస్, కేంద్రం నుండి నిధులు కేటాయించలేని దౌర్భాగ్య స్థితిలో ఉన్న బీజేపీ లను ఎండగట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# దుర్గమ్మకు సింధూరపు మొక్క అందజేసిన ప్రకృతి హరిత దీక్షురాలు నైనిక రజువా



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో దేవి శరన్నవరాత్రులలో భాగంగా మంగళవారం అమ్మవారు దుర్గాదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా సెయింట్ మేరీస్ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న ప్రకృతి హరిత దీక్షురాలు నైనిక రజువా, రామవరం శ్రీ సీతారామ హనుమాన్ శివాలయం ప్రాంగణంలో ప్రతిష్టించిన అమ్మవారి విగ్రహం వద్ద, అమ్మవారికి సింధూరపు మొక్కతో పూజ చేయాలని అక్కడున్న దుర్గభవాని మాల వేసుకున్న స్వాములను కోరింది.నైనిక రజువా గత ఏడాది ఏక్ పెడ్ మాకే నామ్ కార్యక్రమం స్ఫూర్తిగా, ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపకులు మొక్కల రాజశేఖర్ వద్ద హరిత దీక్ష తీసుకుంది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ %-% "ప్రకృతి హరిత దీక్ష భావితరాలకు రక్ష. ప్రతి ఒక్కరూ అమ్మ పేరుతో ఒక మొక్కను నాటాలి. అదే మనందరి బాధ్యత" అని పిలుపునిచ్చింది.

# రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం

**- ఎన్నికల ప్రవర్తన నియమావళి, షెడ్యూల్ పై వివరణ**

**చర్చ :- కరీంనగర్**
స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూలు విడుదలైన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి, నామినేషన్, ఎన్నికల నిర్వహణ తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమావేశం ఏర్పాటు చేశారుఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో రెండు విడతల్లో జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలకు, రెండు విడతల్లో గ్రామ పంచాయతీలకు( సర్పంచ్, వార్డు సభ్యులు)ఎన్నికలు నిర్వహించనున్నామని తెలిపారు. మొత్తం నాలుగు విడతల్లో జిల్లాలో ఎన్నికలు ముగుస్తాయని అన్నారు మొదటి విడతలో హుజురాబాద్ రెవిన్యూ డివిజన్ పరిధిలోని (6మండలాలు) ఇల్లంతకుంట, జమ్మికుంట, హుజురాబాద్, శంకరపట్నం, వీణవంక, వి సైదాపూర్ మండలాల్లో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు జరుగుతాయని తెలిపారురెండవ విడతలో కరీంనగర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని (9 మండలాలు) చిగురుమామిడి, చొప్పదండి, గంగాధర, గన్నేరువరం, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, మానకొండూర్, రామడుగు, తిమ్మాపూర్ మండలాల్లో జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు జరుగుతాయని అన్నారు.

మూడవ విడతలో కరీంనగర్ డివిజన్ పరిధిలోని మానకొండూర్ మండలం మినహా అన్ని మండలాలల పరిధిలోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు జరుగుతాయని తెలిపారు.నాలుగో విడతలో హుజూరాబాద్







రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలు సహా మానకొండూర్ మండల పరిధిలోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు ఉంటాయని అన్నారు.

సర్పంచ్ వార్డు, సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ నిర్వహించిన అదే రోజు ఫలితాలు వెలుపడతాయని అన్నారు.జడ్పిటిసి, ఎంపిటిసి ఓట్ల లెక్కింపు నవంబర్ 11న ఉంటుందని అన్నారు.ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలకు ప్రతి మూడు, నాలుగు మండలాలకు ఒక ఆర్ఓ ను నియమిస్తున్నామని, మండల పరిషత్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ఉంటుందని అన్నారు. ఎన్నికల నిర్వహణకు జిల్లాలో ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల, అంబేద్కర్ స్టేడియం, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కౌంటింగ్ సెంటర్లు, స్ట్రాంగ్ రూములను ఏర్పాటు చేస్తామని తెలిపారు.గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి అర్హతలు, ధరావత్తు వివరాలు, ఎన్నికల వ్యయం, నామినేషన్ ప్రక్రియ తదితర వివరాలను గురించి అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే వివరించారు. అనంతరం పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, బిజెపి ప్రతినిధులు నాంపల్లి శ్రీనివాస్, బాస సత్యనారాయణ, వాసాల రమేష్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు సిరాజ్ హుస్సేన్, మడుపు మోహన్, బిఆర్ఎస్ ప్రతినిధి సాతినేని శ్రీనివాస్, సిపిఐ(ఎం) ప్రతినిధి మిల్కూరి వాసుదేవరెడ్డి, సిపిఐ ప్రతినిధి కే.మణికంఠ రెడ్డి, ఏఐఎంఐఎం ప్రతినిధి సయ్యద్ బర్కత్ అలీ, టిడిపి ప్రతినిధి కళ్యాడపు ఆగయ్య, బి.ఎస్.పి ప్రతినిధి సిరిసిల్ల అంజయ్య పాల్గొన్నారు.

# రవి ఆత్మహత్యాయత్నానికి

**అధికార పార్టీ నాయకుల ప్రోద్బలంతో పోలీసుల వేధింపులే కారణం**

**- కాంగ్రెస్ నాయకుల అరాచకాలు, దౌర్జన్యాలు పెచ్చుమీరాయి**

**- వేధింపులకు గురిచేసిన వారిపై కేసు నమోదు చేయాలి**

**- విలేకరుల సమావేశంలో ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్సీ మధు, మాజీ ఎమ్మెల్యేలు**





**చర్చ, ఖమ్మం:** కాంగ్రెస్ నాయకుల అరాచకాలు, దౌర్జన్యాలు పెచ్చుమీరిపోయా యని, ప్రధాన ప్రతిపక్షానికి చెందిన వారిపై అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురి చేస్తున్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాత మధు మండిపడ్డారు. అధికార పార్టీ నాయకుల ప్రోద్బలంతో పోలీసులు వేధింపులకు గురి చేయడంతో బానోత్ రవి ఆత్మహత్యకు యత్నించడం జరిగిందన్నారు. ఎంపీ రవిచంద్ర, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు,





ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి, బానోత్ చంద్రావతి, జెడ్పీ మాజీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్ తదితర నాయకులతో కలిసి ఖమ్మం తెలంగాణ భవన్ లో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఈ జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు అభివృద్ధిపై దృష్టి సారించకుండా ప్రధాన పక్షానికి చెందిన నాయకులను రాజకీయంగా అణచివేయాలని ప్రయత్నిస్తున్నారని ఆవేదన చెందారు. ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించే,వార్తలు రాసే వారిపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడం రాష్ట్రమంతటా కూడా నిత్యకృత్యంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకుల దురాగతాలను వ్యతిరేకిస్తూ ప్రత్యక్ష కార్యాచరణకు దిగాలని బీఆర్ఎస్ శ్రేణుల నుంచి వత్తిళ్లు ఉన్నా కూడా శాంతియుత పరిస్థితులకు భంగం కలుగొద్దనే ఉద్దేశంతో ఆగిపోయామని చెప్పారు. బీఆర్ఎస్ నాయకుడు రవిని వేధిస్తున్న వారిపై పోలీసులు ఇప్పటి వరకు కేసు నమోదు చేయకపోవడం బాధాకరమన్నారు. అధికార పార్టీకి చెందిన నాయకులు పోలీసులను ప్రయోగించి బీఆర్ఎస్ వారిపై ఎన్ని అణచివేత చర్యలకు పాల్పడినా స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ విజయఢంకా మోగించడం తథ్యమని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు. సమావేశం అనంతరం రవిచంద్ర, మధు, వెంకటవీరయ్య, ఉపేందర్ రెడ్డి, చంద్రావతి, కమల్ రాజ్, ఉప్పల వెంకట రమణ, ఖమర్, బెల్లం వేణు తదితర నాయకులు నగర పోలీసు కమిషనర్ సునీల్ దత్ ను కలిసి రవిని వేధింపులకు గురి చేస్తున్న వారిపై కేసు నమోదు చేసి, చట్ట ప్రకారం శిక్షించాలంటూ వినతిపత్రం అందజేశారు.

# ఎలాంటి తప్పులు దొర్లకుండా జడ్పిటిసి, ఎంపీటిసి, గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.

**, నల్గొండ ,30.9.2025**
మంగళవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్ లో ఉన్న ప్రతీక్ ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రెసిడింగ్ అధికారులకు ఏర్పాటుచేసిన ఎన్నికల శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఎన్నికల నిర్వహణ విషయమై ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల నియమ, నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పిఓ హాండ్ బుక్ ను క్షుణ్ణంగా చదవాలని చెప్పారు. పోలింగ్ కేంద్రంలోకి ఎలాంటి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి ఉండదని, అలాగే ఎన్నికల కమిషన్ అనుమతించిన వారిని మాత్రమే పోలింగ్ కేంద్రంలోకి అనుమతించాలని చెప్పారు .పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలన్ని ఉండాలని, ప్రత్యేకించి ఓటింగ్ కంపార్ట్మెంట్ పూర్తిగా లైటింగ్ ఉండేలా చూసుకోవాలని చెప్పారు. ఎన్నికలకు సంబంధించిన స్టాట్యుటరీ ,నాన్ స్టాట్యుటరీ సామాగ్రి పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రత్యేకించి చెక్ లిస్టులను







ఏర్పాటు చేసుకొని చెక్ లిస్టు ప్రకారం మెటీరియల్ ను సరిపోల్చుకోవాలని చెప్పారు. పోలింగ్ కు సంబంధించిన సామాగ్రి పోలింగ్ పూర్తయ్యే వరకు జాగ్రత్తగా పరిశీలించాలని అన్నారు.ఎన్నికల విధులకు కేటాయించిన ఉద్యోగులందరు తప్పనిసరిగా విధులకు హాజరుకావాలని, లేనట్లయితే ఎన్నికల నియమ, నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల శిక్షణ అధికారి, గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్థానిక పోరులో సత్తా చాటేలా కార్యకర్తలు కృషి చేయాలి

**- చారిత్రక సభకు భారీ సన్నాహాలు**

**- నూతన స్ఫూర్తిని నింపిన జాతీయ మహాసభలు**

**- సిపిఐ జిల్లా సమితి సమావేశంలో బాగం హేమంతరావు**



**చర్చ, ఖమ్మం :** స్థానిక సమరంలో సత్తా చాటేవిధంగా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పిలుపునిచ్చారు. ఎన్నికలు జరుగుతాయా లేదా అన్న సంశయాన్ని పక్కనపెట్టి అభ్యర్థుల ఎంపికలో నిమగ్నం కావాలని సూచించారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా సమితి సమావేశం మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏపూరి లతాదేవి అధ్యక్షతన జరిగింది. తొలుత సురవరం సుధాకర్ రెడ్డి, బి. అయోధ్య తదితర కమ్యూనిస్టు యోధులకు నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో బాగం హేమంతరావు మాట్లాడుతూ ఇప్పటికే





స్థానిక ఎన్నికల వాయిదాతో గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు నిధుల లేమితో కుదేలయ్యాయన్నారు. ఈ పరిస్థితిలో ఎన్నికల నిర్వహణను సిపిఐ స్వాగతిస్తుందని, రిజర్వేషన్లకు అనుగుణంగా పనిచేయడంతో పాటు కలిసొచ్చే రాజకీయ పార్టీలతో కలిసి సంప్రదింపులు జరపాలన్నారు. ఎంపిటిసిలు, సర్పంచులు, వార్డు మెంబర్లు, జెడ్పిటిసిల విషయంలో నిరంతరం నాయకత్వంతో సంప్రదిస్తూ ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు సూచించారు. పార్టీ శతజయంతి ఉత్సవ ముగింపు సభ డిసెంబర్ 26న జరగనుందని, ఈ చారిత్రక సభకు భారీ సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు. ఈనెల 5న చారిత్రక సభకు సంబంధించి సన్నాహకల్లో భాగంగా ఆహ్వాన సంఘ సమావేశం జరుగుతుందన్నారు. ఆహ్వాన సంఘ సమావేశానికి జాతీయ ప్రధాన కార్యదర్శి రాజాతో పాటు దక్షిణాది రాష్ట్రాల నుంచి కేంద్ర కార్యవర్గ సభ్యులు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కార్యవర్గ సభ్యులు హాజరుకానున్నారని ఆయన తెలిపారు. ఎస్ఆర్ గార్డెన్స్‌లో జరిగే ఆహ్వాన సంఘ సమావేశం సందర్భంగా శత వసంత ఉత్సవ ముగింపు సభ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు చెప్పారు. సెప్టెంబర్ 21 నుంచి 25 వరకు పంజాబ్ రాష్ట్రం చండీఘర్లో జరిగిన సిపిఐ జాతీయ మహాసభలు గొప్ప స్ఫూర్తిని నింపాయన్నారు. పంజాబ్ రాష్ట్ర సమితి అద్భుతమైన ఏర్పాట్లు చేయడంతో పాటు ఒక స్ఫూర్తిదాయకమైన మహాసభను నిర్వహించిందన్నారు. పార్టీ నిర్మాణ పరమైన పలు కీలక నిర్ణయాలను ఈ మహాసభలు తీసుకున్నాయని ముఖ్యంగా యువతరాన్ని ప్రోత్సహించేవిధంగా పలువురికి అవకాశం కల్పించడంతో పాటు సీనియర్ నాయకులు సైతం బాధ్యతల నుంచి తప్పుకుని ఆదర్శంగా నిలిచారన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ కార్యక్రమాల నివేదికతో పాటు ఖమ్మం జిల్లాలో పోటీ చేయాల్సిన స్థానాల వివరాలను సమావేశంలో ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# 'స్థానిక' ఎన్నికలు సజావుగా జరిగేలా రాజకీయ పార్టీలు సహకరించాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**








**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** రెండవ సాధారణ జెడ్పిటిసి, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కోరారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల నిర్వహణపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల అభ్యర్థుల ఖర్చుల నమోదు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తదితర అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు అందజేశారు. ప్రతి అభ్యర్థి ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించి ప్రతి అభ్యర్థికి సమాన హక్కులు కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులకు ఎన్నికల ప్రవర్తన నియమావళిపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో జరిగే రాజకీయ సమావేశాలు, సభలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు, కరపత్రాల పంపిణీ, వీఐపీలు పాల్గొనే బహిరంగ సభలు తదితర కార్యకలాపాలు నిశితంగా పరిశీలించబడతాయని, వాటికి అయ్యే ఖర్చులు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం అభ్యర్థి ఖాతాలో నమోదు చేస్తామని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీలు ఎన్నికల అధికారికి సమాచారం ఇవ్వకుండా ఎన్నికలకు సంబంధించిన ఎలాంటి ముద్రణలు చేయరాదని, ఎన్నికల ఫ్లెక్సీలపై ముద్రిస్తున్న వారి ఫోన్ నెంబర్ తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల సమావేశాలు నిర్వహించుకునేందుకు అనుమతులు తప్పనిసరి అని సూచించారు. ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థనా స్థలాలలో రాజకీయ సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీ ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ సమాధానాలు ఇస్తూ, ఎన్నికల నిర్వహణపై వచ్చిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డిప్యూటీ జెడ్పీ సీఈవో కొండూరు చంద్రశేఖర్, డివిజనల్ పంచాయతీ అధికారి సుధీర్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అజ్మీర సురేష్, భారతీయ రాష్ట్ర సమి తి అనుదీప్, సిపిఐ పార్టీ శ్రీనివాస్, భారతీయ జనతా పార్టీ నోముల రమేష్, సిపిఐ (ఎం) సత్యనారాయణ, సిపిఐ (ఎంసి) గౌరీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు: కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్





**చర్చ:- కరీంనగర్** రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ (సీపీ) గౌష్ ఆలం, ఐపీఎస్ అధికారులను ఆదేశించారు. ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని సూచించారు. మంగళవారం కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో సీపీ అధ్యక్షతన పోలీసు అధికారులతో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఎన్నికల కోడ్ అమలు, ఏర్పాట్లు:ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో తక్షణం ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని సీపీ తెలిపారు. అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుందని, నవంబర్ 11 వరకు ఎన్నికల ప్రక్రియ పూర్తి కానుందని వివరించారు. లిఎలక్షన్ సెల్ ఏర్పాటు: వెంటనే కమీషనరేట్ కేంద్రంలో ఎలక్షన్ సెల్ ఏర్పాటు చేస్తున్నామని, దీనికి అనుభవజ్ఞులైన అధికారులను, సిబ్బందిని కేటాయించామని తెలిపారు. ఈ సెల్ కమీషనరేట్ వ్యాప్తంగా అధికారులకు సమన్వయకర్తగా వ్యవహరిస్తుందన్నారు. లి అంతర్-జిల్లా చెక్ పోస్టులు: అతి త్వరలో 6 అంతర్-జిల్లా చెక్ పోస్టు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామని, ఈ చెక్ పోస్టుల వద్ద ముమ్మర వాహన తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారుబైండ్ ఓవర్: గత ఎన్నికల సంఘటనలను దృష్టిలో ఉంచుకుని, ఎన్నికల నేరస్థులను, రౌడీ షీటర్లను ఆయా రెవెన్యూ అధికారుల ముందు బైండ్ ఓవర్ చేయాలని సూచించారు. నగదు పరిమితి: సరైన ఆధారాలు లేకుండా ?50,000 కంటే ఎక్కువ నగదును వెంట తీసుకువెళ్లరాదని, ఈ నిబంధన ఉల్లంఘిస్తే అట్టి మొత్తాన్ని సీజ్ చేయాలని సీపీ ఆదేశించారునామినేషన్ల స్వీకరణ నుంచి ఎన్నికల నిర్వహణ పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండి తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని సీపీ సూచించారు. ఎన్నికల హ్యాండ్‌బుక్‌లోని ప్రతి అంశంపై అవగాహన పెంచుకోవాలని, అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఫ్లైయింగ్ స్క్వాడ్‌కు కేటాయించే పోలీసు అధికారులకు అవసరమైతే శిక్షణ కూడా అందిస్తామని చెప్పారు.దసరా, దుర్గా దేవి నిమజ్జనం బందోబస్తు:రానున్న దసరా పండుగ సందర్భంగా కమీషనరేట్ వ్యాప్తంగా రామ్ లీలా మైదానాలు మరియు దేవి నిమజ్జనం కొరకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు కమీషనర్ గౌష్ ఆలం అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున, రాజకీయ అల్లర్లు జరగకుండా నివారించడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

# గంజాయి విక్రేతల అరెస్ట్ చేసిన కరీంనగర్ రూరల్ పోలీస్ లు "





**చర్చ :- కరీంనగర్**తేదీ:-29-09-2025 రోజున సాయంత్రం సమయంలో తీగలగుట్టపల్లి లోని రైల్వే స్టేషన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ముగ్గురు మగ వ్యక్తులు ముంగిట ఒక సంచిని కలిగి ఉండి కరీంనగర్ వైపు నుండి నగునూర్ వైపు కు వెళుతూ కనిపించగా అట్టి మోటార్ సైకిల్ ని అపి తనిఖీ చేయగా వారి వద్ద ఉన్న సంచి ని చెక్ చేయగా అందులో ప్రభుత్వం నిషేదించినటువంటి ఐదు కిలోల 20 గ్రామ్స్ ల గంజాయి, దొరికినది. వారిని విచారించగా వారి పేర్లు 1 ) నలిమెల వినోద్ తండ్రి తిరుపతి , 28 సం,,లు నివాసం కుక్కలగూడూర్ గ్రామం, పాలకుర్తి మండల్, పెద్దపల్లి జిల్లా , 2 ) కొండ్ర ప్రశాంత్ తండ్రి పాపయ్య , 21 సం,, లు , నివాసం మానకొండూర్ గ్రామం %ఁ% మండలం, మరియు 3 ) రోడ్డ సాయి అఖిల్ తండ్రి అనిల్ కుమార్ , 21 సం,, లు , నివాసం సాయినగర్, మానకొండూర్ గ్రామం %ఁ% మండలం, కరీంనగర్ జిల్లా అని తెలిసింది. వినోద్ గతం లో ఏడూ సార్లు గంజాయి అమ్ముతూ పెద్దపల్లి, గోదావరిఖని, చొప్పదండి, సుల్తానాబాద్, జగిత్యాల లోని పోలీస్ స్టేషన్ లలో గంజాయి ని ఒరిస్సా నుండి తక్కువ ధరకు కొనుకొని వచ్చి, ఎక్కువ ధర కు అమ్ముతూ పట్టుబడి జైలు కు వెళ్లడం జరిగింది మరియు అతడి పై %ూణ% యాక్ట్ కూడా పెట్టడం జరిగింది. ఒక గంజాయి కేసు నందు ఐదు సంవత్సరాల జైలు శిక్ష అనుభవించి రావడం జరిగింది. ఐనప్పటికిని అతడిలో మార్పు రాలేదు. ఇదే క్రమములో అందాజా సంవత్సరం క్రితం వినోద్ కు మానకొండూర్ గ్రామానికి చెందిన కొంద్ర ప్రశాంత్ అనునతడు పరిచయం అయినాడు. అతడు కూడా గంజాయి కేసు లో నేపాల్ కు చెందిన వ్యక్తి తో కలిసి జైలు కు వెళ్లి వచ్చినాడు. ప్రశాంత్ ద్వారా మానకొండూర్ గ్రామానికి చెందిన ప్రస్తుతం హైదరాబాద్ లో ఉంటున్న విద్యార్థి రోడ్డ సాయి అఖిల్ అనునతడు పరిచయం అయినాడు. వీరు ముగ్గురు కలిసి గంజాయి కొని తక్కువ ధరకు కొనుకొని వచ్చి ఎక్కువ ధర కు అమ్మి డబ్బులు సంపాదించాలన్న ఉద్దేశ్యం కొత్తగూడెం వెళ్ళి బస్టాండ్ సమీపం లో గంజాయి ని కొనుకొని వచ్చి ఇక్కడ అమ్మితే లక్ష ఇరువై వేల వరకు వస్తాయని వచ్చిన డబ్బులు ముగ్గురము సమానంగా పంచుకోవాలని అనుకున్నారు. అదే క్రమములో నిన్న ముగ్గురము కలుసుకొని అఖిల్ యొక్క బండి పై నగునూర్ లోని ప్రతిమ హాస్పటల్ దగ్గర స్టూడెంట్స్, రైల్వే స్టేషన్ లోని హమాలీలు మరియు లారీ డ్రైవర్ లకు అట్టి గంజాయి ఐదువందల కు ఒక ప్యాకెట్ లాగా అమ్ముదామని అనుకోని సంచి లో గంజాయి తీసుకొని జూపిటర్ మోటార్ సైకిల్ పై వెళుతుండగా వాహనాలు తనిఖీ లలో భాగముగా పట్టు కోవడం జరిగింది. వారిని రిమాండ్ నిమిత్తం జైలుకు పంపనైనది.స్వాధీనం:-వారి నుండి 5020 %ఖ+ం% గంజాయిని, జూపిటర్ మోటార్ సైకిల్ మరియు మూడు మొబైల్ ఫోన్ లను సిజ్ చేయడం జరిగింది. నిందితులను పట్టుకున్న ఏ నిరంజన్ రెడ్డి ఇన్స్పెక్టర్ గారిని, ఎస్సై నరేష్ మరియు సిబ్బందిని కమిషనర్ పోలీస్ గౌస్ ఆలం మరియు విజయ్ కుమార్ బస్టాండ్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కరీంనగర్ రూరల్ గారు అభినందించడం జరిగింది.

# స్థానిక సంస్థల ఎన్నికల కోసం సిద్ధమైన బీజేపీ.


**- బిజెపి ముఖ్య నేతలతో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి సమావేశం**
**- నేడు కరీంనగర్ కు రాష్ట్ర అధ్యకుడు రామచంద్రరావు**
**స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం....**
**బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**





**చర్చ :- కరీంనగర్**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటి చెప్పాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు .స్థానిక సంస్థల ఎన్నికల కోసం మంగళ వారం రోజునబిజెపి ముఖ్య నేతలతో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికల కోసం పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలన్నారు. .ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం ద్వారానే గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.ఇటువంటి అభివృద్ధి పనులపై విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించాలని తెలిపారు. .అధికారం లోకి రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ప్రశ్నించాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత పాలన పై ప్రజలకు వివరించాలని తెలిపారు. పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేయడానికి బుధవారం రోజున రాష్ట్ర రామచంద్ర రావు కరీంనగర్ కు వస్తున్నారని ఆయన తెలిపారు.

# తిమింగలాలు తిరిగే తీరంలో.



బెగ్గర్స్ కాలనీలో ఆకలి నిద్ర లేసింది. శారీరక-మానసిక అవిటి దేహాలను ఈడ్చుకుంటూ బిచ్చమెత్తుకోటానికి ఎళ్తుంరు ఆడున్న బిచ్చగాళ్లు. ఇరువై ఏండ్ల చంద్రి గుడా ఒడి ఉయ్యాలలో తన ఆర్నెల్ల బిడ్డను వడుకోవెట్టుకొని భిక్షాటనకు బయల్దేరింది. ఎన్కంగ తోకాడిస్తు పులిరాజు. నాలుగు గుడిసెలు దాటంగనే ఊతకర్రతో కుంటుకుంటు మెల్లకన్ను గుర్విగాడు ఎదురైండు. వానికి ముప్పయ్యేండ్లు ఉంటయిగని లగ్గం కాలే. పెనిమిటి సచ్చివొయి ఒంటరిగ ఉంటున్న చంద్రికాడికొచ్చి.. "చంద్రీ! నేను చెప్పింది ఆలోచించినవా? నువ్వంటే నాకు శానా ఇష్టవే! మనం లగ్గం చేస్కుందం! నిన్ను, నీ బిడ్డను మంచిగ సూస్కుంటనే!" అన్నడు.మునుపు గుడా రెండుమూడు సార్ల ఇట్టనే అన్నడు."నాతోని కాదులే గని ఇంకెవల్లనన్న సూస్కో!" అంది చంద్రి."అట్టనమాకే చంద్రి! నిన్ను కూకోవెట్టి సాత్తనే! అమ్మతోడు నన్ను నమ్ము!" అంటు చంద్రి చేయి వట్టుకొని.. తన నెత్తిన వెట్టుకొని ఒట్టేసుకోవోయిండు. గంతే%ొా%ఏక్దమ్మున పులిరాజు 'భౌ భౌ!' అంటూ రెండు కాళ్లెత్తి గుర్విగాని మీదికి పులిలా దుంకవోయింది. తప్పించుకోవోయిన గుర్విగాడు కింద వడ్డడు."రేయ్ రాజూ ఆగు!" అంది చంద్రి.గుర్విగాడు మెల్లిగా లేసి ముఖం గస వెడ్తున్న పులిరాజు తల నిమిరి 'పోదం పా!' అన్చెప్పి.. ఆటో అడ్డా కాడికొచ్చింది చంద్రి.బిడ్డను జాగ్రత్తగా వట్టుకొని అక్కడ రెడీగ ఉన్న షేరింగ్ ఆటో ఎక్కి కూకుంది. పులిరాజు గుడా ఆటోలకు దుంకి చంద్రి కాల్ల కాడ కూకుంది. గుర్విగాడు గూడ అప్పుడే వచ్చి డ్రైవర్ పక్కన కూకుండు. ఆటో నిండంగనే డ్రైవర్ ఆటోను ముందుకు వోనిచ్చిండు.ఆటో కుదుపులకు, రోడ్డుపై హారన్ల మోతలకు ఏడ్పుందుకున్న బిడ్డకు చనుబాలు అందించింది. బిడ్డకు పాలువడ్తున్న చంద్రికి సచ్చివోయిన అమ్మ యాదికొచ్చింది. బిచ్చమెత్తుకోను వోయేటప్పుడు అమ్మ గుడా తనకు ఇట్టనే పాలు పట్టి ఉంటది అనుకుంది. అమ్మ ఇప్పుడు బతికి లేదు. తమని ఇడ్సివెట్టి ఎటో ఎల్లివొయిన అయ్య యాదికచ్చి చంద్రి కళ్లల్ల నీళ్లు తిరిగినయి. చంద్రి ఆలోచనలు ఎనకటి గప్పుడు చంద్రికి పదేల్లుంటయి. బెగ్గర్స్ కాలనీ పక్కనున్న వీధి బళ్లే నాలుగో క్లాసు సద్వుకుంటంది. అమ్మ, అయ్య గిదే యాలకు బడికాడ తననొదిలి అడుక్కోటానికి వోయేటోల్లు. అయ్యకు ఓ కాలు ఓ చేయి లేదు. అమ్మ బాగనే ఉంది గని కాళ్లకు దెబ్బలు తగిలినట్టు కట్లు కట్టుకొని అడుక్కోనేది. అమ్మకు చీప్ లిక్కరు, కల్లు, గంజాయి తాగుడు అలవాటు. పరాయి మొగోల్లతో కల్సి తాగి ఏ అర్ధరాత్రో వచ్చేది. అయ్య జేబిల డబ్బుల్ని దొబ్బుక వొయి గుడా తాగేది. అయ్య ఎంతో నచ్చచెప్పి సూసిండు. అమ్మ మారకపోంగా.. ఫుల్లుగ తాగొచ్చి అయ్యనే కొట్టేది. కాలు, చేయి లేని అయ్య ఏం చేయలేక దెబ్బలు తిని ఊకునేటోడు. అమ్మ ప్రతిరోజూ తాగొచ్చి చేసే రచ్చను తట్టుకోలేక.. అయ్య ఇల్లిడ్సివెట్టి ఎటో ఎల్లివోయిండు. మల్ల తిరిగి రాలే. జీవుల గోస పట్టని కాలం పగలు రాత్రులను ఎనక్కి నెట్టుకుంట నడుస్తనే ఉంది.

అందరు ఆడివిల్లల తీర్గనే చంద్రి గూడ ఎదిగింది. వయసుకొచ్చింది. కాలనీకి కొత్తగా వచ్చి ఆటో నడ్పుకుంటున్న లచ్చుంగాడు.. చంద్రిని రోజు సూస్తుండేటోడు. ఒక రోజు వాళ్లమ్మను కలిసి.."అక్కా! చంద్రి అంటే నాకు బవు ఇష్టం! నాకు నా అనే వోల్లు ఎవ్వరు లేరు! నూ ఒప్పుకొంటే చంద్రిని లగ్గం జేస్కుంట!" అని అడిగిండు. నడిపేది కిరాయి ఆటోనే అయినా బాగనే సంపాయిస్తడు. అడిగిన వారం రోజుల్లోనే.. చంద్రిని లచ్చుంగానికిచ్చి లగ్గం జేశింది అమ్మ. ముగ్గురూ ఒక్కతానే ఉంటున్నరు. కాపురం మంచిగనే నడుస్తోంది.తెల్లార్తుంది చీకటి వడ్తోంది. అమాస పున్నాలు వొస్తున్నయి వోతున్నయి. కాలం గిర్రున తిరుగుతనే ఉంది.అమ్మ తాగుడు మాన్తలేదు. పిచ్చిదాన్లెక్క తయారైంది. అప్పుడప్పుడు లచ్చుంగాడే కంపౌండు కల్లు తెచ్చిచ్చేటోడు. తాగి బువ్వ గూడ తినకుండ వడుకునేది. ఆరోగ్యం మొత్తం ఖరాబ్జేస్కుంది. మూలిగే నక్క మీన తాటిపండు వడ్డట్టు.. ఒకనాడు జొరమొచ్చి మంచాన వడింది. ఇంగ లచ్చుంగాడు సుత పాణం బాగుంటలేదని ఆటో నడ్పవోతలేడు. లోజొరంతో ఉంటుండు. రోజురోజుకూ చిక్కి వోతుండు. ఇటు చంద్రికేమో మూడో నెల. అమ్మ లేదు. కట్టుకున్నోడు మంచాన వడ్డడు. బువ్వకే కష్టమై.. మూన్నెల్ల కడ్పుతోని బిచ్చమెత్తుకోను బోవాల్సొచ్చింది. గప్పుడే ఓనాడు బిచ్చమడుక్కొని తిరిగొస్తుంటే.. ఓ కుక్కపిల్ల ఎంటవడి ఇంటికొచ్చింది. తెల్లగ ముద్దుగున్న గా కుక్కను దగ్గరికి దీశింది చంద్రి. తాము తిన్నదాంట్లో దానికీ కొంచెమంత వెట్టేది. దాంతోని ఆ కుక్క చంద్రిని ఇడ్సివెట్టి ఉండేది కాదు. లచ్చుంగాడు మంచాన పడినాక.. తనకు ఆ కుక్క పిల్లే తోడైంది. దానికి 'పులిరాజు' అని పేరెట్టుకుంది. బిడ్డలెక్క సాకింది. తనకు కాన్పయి ఆడ బిడ్డ పుట్టింది. బిడ్డ పుట్టిన నాలుగు నెల్లకే అర్థం గాని రోగంతో లచ్చుంగాడు సచ్చివొయిండు. నా అనేవాల్లెవ్వరు లేని అనాదైంది చంద్రి. ఒక్క పులిరాజే తనకు తోడు.

అట్టా ఆలోచిస్తున్న చంద్రి గ్నాపకాల్లోంచి బయటికొచ్చి కళ్లు తుడ్చుకుంది. కాళ్ల దగ్గర కూకోనున్న పులిరాజు తలపై నెనరుగా నిమిరింది. గప్పుడే ఆటో ఆపి.. "ఇంజన్ బౌలి రైతుబజార్.." అని కేకేసిండు ఆటో డ్రైవర్."నేను దిగుత అన్న!" అనుకుంట.. బిడ్డను భద్రంగ వట్కొని ఆటో దిగింది చంద్రి.పులిరాజు సుత కిందికి దుంకింది. మెల్లకన్ను గుర్విగాడు గుడా గాడనే దిగిండు.అక్కడ జనం కిక్కిరిసి ఉన్నరు. వాహనాలతోని ట్రాఫిక్ జామ్ అయింది. రైతుబజార్ వైపు నడుస్తోన్న చంద్రి పక్కకెల్లి.. ఓ కారు మెల్లంగ వోతున్నది. అందులంగ ఒకతను కారు అద్దాలు కిందికి దింపి గుట్క నమిలి తుపుక్కున ఉమ్మేసిండు. అది పులిరాజు మీద వడింది. మల్ల గుడా పులిరాజు వైపు సూస్కుంటనే కాండ్రించి ఉమ్మేసిండు. తెల్లటి పులిరాజు మీన గుట్కా మరకలు గలీజుగ అగ్పడ్తున్నయి. గవ్విటిని సూశిన చంద్రికి ఒలు

ఆడపిల్ల అని సూడకుండ కొడ్తవ్! సదూకున్నోని లెక్కనే ఉన్నవ్ గదా! గుట్కా తిని ఏడ ఉమ్మేయాలో తెల్వదా? బుద్ధున్నోడు ఎవడైన కుక్క మీద ఉమ్మేస్తడా?" అనడిగిండు.అంతల్నే అక్కడికి ఇద్దరు కానిస్టేబుళ్లు వచ్చింరు. "ఏం జరుగుతుందిక్కడా? ట్రాఫిక్‌ల గీ లొల్లేంది?" అనుకుంట ఆడ గుమికూడినోల్లను ఎల్లగొట్టింరు. "సార్! వీళ్లను స్టేషన్‌కు తీస్కపోండి! వీళ్ల గొడ్వేందో తెలుస్తది!" అన్నడు.. చంద్రిని కొట్టబోతుంటే అడ్డమొచ్చినతను.పోలీస్టేషన్ రైతుబజార్ పక్కనే ఉంటది. "చల్ నడువురి స్టేషన్‌కు! ఏం జరిగిందో స్టేషన్ల చెప్పుకోంరి!" అన్నడు కానిస్టేబుల్."నాకేం బయమా? స్టేషన్కు వస్త సార్! ఏం జరిగిందో? తప్పు చేసిందెవలో స్టేషన్లనే తేలాలే!" అన్చెప్పి.. గుర్విగాని తానున్న బిడ్డని తీస్కొని పోలీస్టేషన్ వైపు నడిచింది "గిదేంది సారూ? కళ్లు అగ్పడ్తలేవా? అది మనలాంటి జీవి గాదా? దానిమీద అట్టా ఉమ్మేసినరేందీ?" అనడిగింది. అతను చంద్రి వైపు ఈసడింపుగా చూసి.. డ్రైవర్‌ను కారు ఆపమని సైగ చేసిండు. కిందికి దిగి మల్ల పులిరాజుమీద కాండ్రించి ఉమ్మేసి.. "మల్ల గుడా ఊసిన! అయితేందీ? ఏం చేస్తవ్?" అన్నడు దబాయింపుగా.తట్టుకోలేనంత కోపమొచ్చింది చంద్రికి. అది కుక్క కాదు. తన బిడ్డ లెక్క. దానిమీద ఉమ్మేసి, పైయంగా దబాయిస్తే ఊకుంటదా చంద్రి? "ఏం సారూ? నూ మనిషివేనా? అన్నం తింటున్నవా? గడ్డి తింటున్నవా?" అనడిగింది.దాంతోని అతని అహం దెబ్బ తిన్నది. కోపంగా చంద్రి చెంపమీద ఛెళ్లున దెబ్బేసిండు. బలహీనంగా ఉన్న చంద్రి తూలి కింద వడింది. ఒళ్లోని బిడ్డ గుడా కిందవడి ఏడుస్తోంది. ఆడ్నే ఉన్న గుర్విగాడు గమనించి బిడ్డను గబుక్కున ఎత్తుకొని.. ఏడుస్తున్న బిడ్డను సంజాయిస్తుండు. కింద వడిన చంద్రి సివంగిలా పైకిలేసి.. తనని కొట్టినతని చొక్కా వట్టుకొని గట్టిగా ఊపి ఇసిరేసింది. అతను తూలి పడబోయి నిలదొక్కుకొని.. మల్ల చంద్రిని కొట్టటానికి చేయెత్తిండు. గింతల్నే జరిగిందంతా చూస్తున్న ఒకతను అడ్డమొచ్చి.. ఆ కొట్టినోని చేయి పట్టుకొని.. "ఏందిరాబై తమాషా జేస్తున్నవా? తప్పు చేస్తవ్!

ఆడపిల్ల అని సూడకుండ కొడ్తవ్! సదూకున్నోని లెక్కనే ఉన్నవ్ గదా! గుట్కా తిని ఏడ ఉమ్మేయాలో తెల్వదా? బుద్ధున్నోడు ఎవడైన కుక్క మీద ఉమ్మేస్తడా?" అనడిగిండు.అంతల్నే అక్కడికి ఇద్దరు కానిస్టేబుళ్లు వచ్చింరు. "ఏం జరుగుతుందిక్కడా? ట్రాఫిక్‌ల గీ లొల్లేంది?" అనుకుంట ఆడ గుమికూడినోల్లను ఎల్లగొట్టింరు. "సార్! వీళ్లను స్టేషన్‌కు తీస్కపోండి! వీళ్ల గొడ్వేందో తెలుస్తది!" అన్నడు.. చంద్రిని కొట్టబోతుంటే అడ్డమొచ్చినతను.పోలీస్టేషన్ రైతుబజార్ పక్కనే ఉంటది. "చల్ నడువురి స్టేషన్‌కు! ఏం జరిగిందో స్టేషన్ల చెప్పుకోంరి!" అన్నడు కానిస్టేబుల్."నాకేం బయమా? స్టేషన్కు వస్త సార్! ఏం జరిగిందో? తప్పు చేసిందెవలో స్టేషన్లనే తేలాలే!" అన్చెప్పి.. గుర్విగాని తానున్న బిడ్డని తీస్కొని పోలీస్టేషన్ వైపు నడిచింది
చంద్రి.

# సంప్రదాయాన్ని కించపరిచిన మహిళా

- దెబ్బతిన్న మహిళల మనోభావాలు
- బతుకమ్మను అవమానించిన మహిళపై కేసు నమోదు!

**చర్చ, సత్తుపల్లి:** తెలంగాణ ఆడబిడ్డలు ఎంతో భక్తి శ్రద్ధలతో కొలిచే బతుకమ్మకు అవమానం జరిగింది. అమ్మగా భావించి ప్రకృతి సిద్ధమైన పూలతో గౌరమ్మను ప్రతిష్టించి కొలిచే మహిళల మనోభావాలు దెబ్బతిన్నాయి. వివరాల్లోకి వెళితే ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం సిద్దారం గ్రామంలో ప్రతిరోజూలాగే మంగళవారం కూడా స్థానిక మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఒక్క చోటికి తీసుకొచ్చి, మధ్యలో తులసి చెట్టుని ప్రతిష్టించి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ... చప్పట్లు కొడుతూ బతుకమ్మ పాటలు పాడుతూ.. ఎంతో సందడి చేస్తు న్నారు. మహిళలు, చిన్న పిల్లలు, పెద్దలు ఎంతో సంతోషంగా భక్తి శ్రద్ధలతో బతుకమ్మ ఆట పాటల్లో నిమగ్నం కాగా... సింగ పోగు కుమారి అనే మహిళ హఠాత్తుగా అక్కడికి వచ్చింది. అందరితోపాటు బతుకమ్మ ఆడుకుంటుంది అనుకుంటే.. బతుకమ్మ చుట్టూ మూత్రం పోసి, అక్కడి మహిళలను దుర్భా షలతో అవమానించింది. ఈ హఠాత్పరిణామంతో విస్తు పోయి న మహిళలు ఆమెపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

వెంటనే సిద్దారం బతకమ్మ ఉత్సవ కమిటీ సభ్యులైన మహిళలు ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మహిళా భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యవహరించి బతుకమ్మను అవమానించిన కుమారి పై కఠిన చర్యలు తీసుకోవాలని మహిళలు డిమాండ్ చేస్తున్నారు.









# పెట్టుబడుల సాధనే లక్ష్యంగా దక్షిణ కొరియాలో ఏపీ మంత్రుల పర్యటన





**అమరావతి/దక్షిణ కొరియా:** దక్షిణ కొరియా లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రుల బృందం పర్యటన కొనసాగుతోంది. ఏపీకి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో పర్యటిస్తున్నారు మంత్రులు నారాయణ బీసీ జనార్దన్ రెడ్డి . దక్షిణ కొరియాలోని ఇండియా ఎంబసీ అధికారులు, ఏపీ ఈడీబీ అధికారులతో కలిసి ఈ పర్యటన కొనసాగుతోంది.మంగళవారం) ఉద యం కియ కార్ల పరిశ్రమ హెడ్ క్వార్టర్స్‌ని సందర్శించారు మంత్రులు.కియా సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, ఇతర అధికారులతో సమావేశమయ్యారు మంత్రుల బృందం. గ్లోబల్ మార్కెట్‌లో కియా కార్ల అమ్మకాలు, కియా యూనిట్‌ల విస్తరణపై చర్చించారు. ఏపీలో కియా యూనిట్‌కు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహకారం, ప్లాంట్ విస్తరణ వంటి అంశాలపై మాట్లాడారు మంత్రుల బృందం. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏపీలో పెట్టుబడిదారులకు కల్పిస్తున్న అవకాశాలను కియా ప్రతినిధులకు వివరించారు మంత్రులు. విశాఖపట్నంలో నవంబ ర్‌లో జరిగే పెట్టుబడిదారుల సదస్సుకు కియా ప్రతినిధులను ఏపీ మంత్రులు ఆహ్వానించారు.

# మత్స్యకారులకు మంత్రి అచ్చెన్న కీలక సూచన



**అమరావతి, సెప్టెంబర్ 30:** చేపల వేట సమయంలో చాలా అప్రమత్తంగా వ్యవహరించాలని మత్స్యకారులకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ, మత్స్య శాఖల మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. శ్రీలంక నావికా దళం విడుదల చేసిన ఏపీకి చెందిన నలుగురు మత్స్యకారులు మంగళవారం అమరావతిలో మంత్రి అచ్చెన్నాయుడు కలిశారు. తమ విడుదల కోసం ప్రభుత్వం చేసిన కృషి చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. శ్రీలంక నుంచి ఈ మత్స్యకారులు.. కాకినాడ స్వస్థలం చేరుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు చిత్రపటానికి వారు పాలాభిషేకం చేసి.. ఆనందం వ్యక్తం చేశారు. తమ విడుదలకు సహాయ సహకారాలు అందించిన మంత్రి అచ్చెన్నాయుడికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఇంతకీ ఏం జరిగిందంటే.కాకినాడకు చెందిన నలుగురు మత్స్యకారులు.. ఈ ఏడాది ఆగస్టు మాసం ప్రారంభంలో వ్యాపార నిమిత్తం తమిళనాడులోని నాగపట్టణం వెళ్లారు. తిరుగు ప్రయాణంలో వారు.. శ్రీలంక ప్రాదేశిక సముద్ర జలాల్లోకి ప్రవేశించారు. దీంతో వారిని శ్రీలంక నావిక దళ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఈ అంశాన్ని మత్స్యకారుల కుటుంబ సభ్యులు.. రాజ్యసభ సభ్యుడు, టీడీపీ నేత సానా సతీష్ ద్వారా వ్యవసాయ, మత్స్య శాఖల మంత్రి అచ్చెన్నాయుడి దృష్టికి తీసుకు వెళ్లారు. దీనిని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్లారు.సీఎం చంద్రబాబు వెంటనే రంగంలోకి దిగి.. న్యూఢిల్లీలోని ఏపీ రెసిడెన్స్ కమిషనర్ అర్జా శ్రీకాంత్‌కు కీలక ఆదేశాలు జారీ చేశారు. న్యూఢిల్లీలోని శ్రీలంక ఉన్నతాధికారులతో వరుస భేటీలు నిర్వహించి.. వారిని విడుదల చేసేందుకు మార్గాన్ని సుగమం చేశారు. అనంతరం వారు ఇటీవల న్యూఢిల్లీ చేరుకున్నారు. ఆ తర్వాత వారి స్వస్థలం కాకినాడకు చేరుకున్నారు. వారు ఇంటికి చేరుకోవడంతో.. ఆ కుటుంబ సభ్యుల్లో ఆనందం వెల్లువిరిసింది. దాంతో తమ విడుదలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా మత్స్యకారులు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

# ఆంధ్రా యువతిపై తమిళ పోలీసుల అత్యాచారం



**హైదరాబాద్ :** తమిళనాడు రాష్ట్రంలో దారుణ ఘటన చోటు చేసుకుంది. తిరువన్నమలై(అరుణాచలం)లో ఏపీకి చెందిన ఓ 18 ఏండ్ల యువతిపై తమిళ పోలీసులు కామంతో చెలరేగిపో యారు. తన సోదరి ముందే నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి. అత్యాచారం చేశారు.వివరాల్లోకి వెళ్తే.. ఎంథాల్ బైపాస్ వద్ద నిన్న రాత్రి టమాటా లోడ్‌తో వెళ్తున్న ఓ గూడ్స్ వాహనాన్ని ఇద్దరు కానిస్టేబుల్స్ ఆపి తనిఖీలు చేశారు. తనిఖీల సందర్భంగా ఆ వాహనంలో ఉన్న యువతిపై పోలీసులు కన్నేశారు. అనుమానం ఉందంటూ దబాయిస్తూ.. ఆ యువతిని కొట్టి కిందకు దింపారు.తన సోదరి ముందే.. ఆమెను పక్కనే ఉన్న పంట పొలాల్లోకి బలవంతంగా లాక్కెళ్లారు ఇద్దరు కానిస్టేబుల్స్ సుందర్, సురేశ్ రాజ్. అనంతరంపై ఆమెపై విరుచుకుపడ్డారు. బాధితురాలి గట్టిగా కేకలు వేయడంతో స్థానికులు అప్రమత్తమయ్యారు. స్థానికులు అక్కడికి వచ్చేలోపు పోలీసులు పరారీ అయ్యారు. బాధిత యువతిని అంబులెన్స్‌లో తిరువన్నమలై ఆస్పత్రికి తరలించారు.ఈ ఘటనపై అప్రమత్తమైన పోలీసులు.. బాధితురాలిని ఆస్పత్రిలో విచారించారు. ఆమె వాంగ్మూలాన్ని నమోదు చేశారు. అయితే తన సోదరితో కలిసి అరుణాచలం దైవదర్శనానికి వచ్చినట్లు ఆమె పేర్కొంది. అత్యాచారానికి పాల్పడిన ఇద్దరు కానిస్టేబుళ్ల ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు ఉన్నతాధికారులు చేశారు.

# డా. ఎల్లంపల్లి కి ఉత్తమ సేవా పురస్కారం

- ట్విన్ సిటీస్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో అవార్డుల ప్రధానం
- దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన ఇండియన్ ఆర్మీ సంస్మరణ సభకు హాజరైన పలువురు ప్రముఖులు
- బాలీవుడ్ లెజెండరీ స్టైలిష్ మ్యూజిక్ డైరెక్టర్ దిలీప్ సేన్ చేతులమీదుగా అవార్డుల ప్రధానం..










**హైదరాబాద్, సెప్టెంబర్ 30( చర్చ)** ట్విన్ సిటీస్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు బంజారాహిల్స్ రోడ్ నంబర్ లోని భాస్కర్ ప్లాజా తబలా హోటల్ లో ఏర్పాటు చేసిన 'భారత దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన భారత ఆర్మీ జవానుల సంస్మరణ సభ' లో వివిధ వృత్తులలో (కిసాన్, ఆర్మీ జవాన్, పోలీస్ ఆఫీసర్స్, జర్నలిస్ట్, యాక్టర్స్) తమదైన ప్రతిభను కనబర్చిన వారికి డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ మెమోరియల్ బెస్ట్ సర్వీస్ అవార్డుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బాలీవుడ్ లెజెండరీ స్టైలిష్ మ్యూజిక్ డైరెక్టర్ శ్రీ దిలీప్ సేన్ చేతులమీదుగా ఈ సేవా పథకాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రసంగించిన వారిలో ట్విన్ సిటీస్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ రహమత్ అలీ, ట్విన్ సిటీస్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ చీఫ్ పాట్రోన్ ఆర్కే ఆజాద్, ట్విన్ సిటీస్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ మహమ్మద్ అబ్దుల్ ముజీబ్, తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం అడ్వకేట్ అఫ్జల్, తదితరులు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ దేశం కోసం, దేశ స్వాతంత్ర్యం కోసం పాటు పడాలని అన్నారు. స్వాతంత్ర్య భారతదేశంలో అణచివేతకు గురవుతున్న జర్నలిస్టులు అంతర్గతంగా మరో స్వాతంత్ర్య పోరాటం చేస్తున్నారన్నారు. ప్రస్తుతమున్న పరిస్థితుల్లో దేశంలో సోషల్ మీడియా ప్రాధాన్యం, అణచివేతకు గురవుతున్న ఇండెపెండెంట్ జర్నలిస్ట్ ల స్థితిగతులు, ప్రధాన పత్రికల ఆదిపత్యం, తదితర అంశాలపై ప్రస్తావించిన అనంతరం ఆయా వృత్తులలో ఎంతో శ్రమకు ఓడ్చి, తమ ఉత్తమ ప్రతిభను గుర్తించి అవార్డుల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా నవతేజ్ టీవీ నేషనల్ మీడియా తెలంగాణ బ్యూరో చీఫ్ డా. ఎల్లంపల్లి నర్సింలు కు డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ మెమోరియల్ బెస్ట్ సర్వీస్ అవార్డును అందజేశారు. మెదక్ జిల్లా ఎలకుర్తి ప్రభుత్వ పాఠశాలలో తన ప్రాథమిక విద్యనబ్యసించిన డా. ఎల్లంపల్లి నర్సింలు అంచెలంచెలుగా ఎదుగుతూ నేషనల్ మీడియా లో గత ఏడు సంవత్సరాలుగా జర్నలిస్ట్ రాణిస్తూ.. తనదైన వార్తల కవరేజీలతో ఎంతోమంది పేద ప్రజలకు అండగా నిలిచి తన ప్రతిభను కనబరచారు. ప్రభుత్వానికి %-% ప్రజలకు వారధిగా ఉంటూ భూకబ్జాదారులపై ఉక్కు పాదం మోపారు. గత పన్నెండు సంవత్సరాలుగా ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా లెక్కచేయకుండా 'నేటి జర్నలిజం' వృత్తిలో రాణిస్తున్నారు. తనకు, తన సేవను గుర్తించి ఉత్తమ సేవా పురస్కారం అందజేసినందుకు గాను ట్విన్ సిటీస్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ రహమత్ అలీ అండ్ టీం కు కృతజ్ఞులు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు సామాజిక కార్యకర్తలు, రాజకీయ నాయకులు, జర్నలిస్ట్ సంఘాల నాయకులు, తోటి జర్నలిస్టులు, శ్రేయోభిలాషులు డా. ఎల్లంపల్లి నర్సింలు కు శుభాకాంక్షలు తెలియజేశారు. అవార్డులు పొందినవారిలో జుట్టు సాయిలు, నవీన్ కుమార్, నాగరాణి, తదితరులున్నారు.

# ప్రభుత్వ విద్యా వ్యవస్థపై మంత్రి లోకేష్ నమ్మకం కలిగించారు

**అమరావతి, సెప్టెంబరు30 :** ప్రభుత్వ విద్యా వ్యవస్థలో మార్పు తెచ్చి తల్లిదండ్రుల్లో ఏపీ మంత్రి నారా లోకేష్‌నమ్మకం కలిగించారని తెలుగుదేశం ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర యాదవ్ (వ్యాఖ్యానించారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేద్దామని మంత్రి నారా లోకేష్ ఇచ్చిన పిలుపు మేరకు కేఎల్ఎస్ ఆర్ ఇన్‌ఫ్రా నుంచి లక్ష నోట్ పుస్తకాలు, పెన్నులను లోకేష్‌కు అందజేశానని తెలిపారు. ఉండవల్లి నివాసంలో లోకేష్‌ని కలిసి పేద విద్యార్థుల కోసం పుస్తకాలు, పెన్నులను కేఎల్ఎస్ ఆర్ ఇన్‌ఫ్రాసర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కార్యక్రమంలో భాగంగా (మంగళవారం) విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులను లోకేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర యాదవ్ మీడియాతో మాట్లాడారు. పూలబొకేల బదులు విద్యార్థుల సహాయార్థం పెన్నులు, పుస్తకాలు ఇవ్వాలని లోకేష్ చెప్పారని.. ఈ పిలుపులో అంతా భాగస్వామ్యులు కావాలని సూచించారు రవిచంద్ర యాదవ్.సోషల్ మీడియా ద్వారా కులాల మధ్య చిచ్చుకు వైసీపీ యత్నిస్తోందని విమర్శించారు. కులాల మధ్య చిచ్చు, కుట్రలతో రాజకీయాలు చేద్దామనుకుంటున్న వైసీపీపై ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 15నెలల్లోనే విద్యుత్ చార్జీలు తగ్గించి సీఎం చంద్రబాబు చూపించారని పేర్కొన్నారు. మెరుగైన విద్యుత్ సంస్కరణల దిశగా ప్రభుత్వం ముందుకెళ్తోందని ఉద్ఘాటించారు. అవాస్తవ ప్రచారాలను ప్రజల్లో నింపటమే వైసీపీ పనిగా పెట్టుకుందని ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



# ప్రజలతో మమేకం అవ్వండి నేతలకు సీఎం దిశానిర్దేశం

**అమరావతి, సెప్టెంబర్ 30:** జీఎస్టీ సంస్కరణల ఉత్సవ్ ప్రచారం, పెన్షన్లు, విద్యుత్ సమర్థ నిర్వహణ వంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు (మంగళవారం) టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలకు సీఎం దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వం చేసే సంక్షేమం-అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని ముఖ్యమంత్రి తెలిపారు. చేసిన పనులను ప్రజలకు చెప్పుకున్నప్పుడే... ప్రజల్లో ప్రభుత్వం పట్ల పాజిటివిటి పెరుగుతుందన్నారు. ప్రజలతో మమేకం కావడమే కాదని... ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలని నేతలకు సూచించారు. ప్రజా ప్రతినిధులు, నేతలు కేడరే పార్టీకి ప్రతినిధులన్నారు. పార్టీకి ప్రతినిధుల్లాంటి వారు తమ వ్యవహార శైలితో పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని వెల్లడించారు.గత ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీల పేరుతో విద్యుత్ ఛార్జీలను పెంచిందని.. కూటమి ప్రభుత్వం ట్రూ డౌన్ పేరుతో విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తోందని సీఎం చెప్పుకొచ్చారు. పీక్ లోడ్‌లో కరెంట్ కొనుగోలు చేయకుండా.. స్వాపింగ్ విధానాన్ని అనుసరించామని. దీంతో తక్కువ ధరకు విద్యుత్ అందుబాటులోకి వచ్చిందని తెలియజేశారు. సోలార్, విండ్ వంటి సాంప్రదాయేతర ఇంధన వనరుల ఉత్పత్తిపై ఫోకస్ పెట్టామన్నారు. సమర్థ పాలనకు.. అసమర్థ పాలనకు ఉన్న తేడాలను ప్రజలకు వివరించాలని సూచించారు. జనాభాలో 13 శాతం మందికి పెన్షన్ల ద్వారా ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. అతి పెద్దదైన ఉత్తరప్రదేశ్



# స్కూటీపై వెళుతున్న ఇద్దర్ని ఆపి క్లాస్ పీకిన ఏపీ హోంమంత్రి అనిత.



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత విజయనగరం జిల్లా పర్యటనకు వెళ్లారు. మంత్రి చింతలవలస 5వ బెటాలియన్ సమీపంలో వెళుతుండగా.. రోడ్డు వేగంగా స్కూటీ నడుపుతున్న ఇద్దరు పిల్లల్ని (మైనర్లు) గమనించారు. వెంటనే తన సిబ్బందికి చెప్పి కాన్వాయ్‌ను ఆపించారు.. స్కూటర్‌పై వెళు తున్న ఇద్దరు పిల్లల్ని కూడా ఆపారు.. వారితో మాట్లాడారు. ఇద్దరు పిల్లల్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇద్దరు పిల్లల్ని మందలించారు. అక్కడితో వదిలేయకుండా వెంటనే ఇద్దరు పిల్లల తల్లిదండ్రులకు సమాచారం అందించాలని పోలీసులకు సూచించారు. ఇలా మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని హోంమంత్రి అనిత గుర్తు చేశారు.దేశవ్యాప్తంగా మైనర్లకు వాహనాలు ఇవ్వడం మోటార్ యాక్ట్ ప్రకారం నేరం. ఒకవేళ ఎవరైనా తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇస్తే జరిమానా విధించడంతో పాటుగా కేసులు కూడా నమోదు చేస్తారు. అయినా సరే కొందరు మైనర్లు వాహనాలతో రోడ్డుపైకి వస్తున్నారు. ఇటీవల విజయవాడలో ఓ మైనర్ స్కూటీతో ఢీకొట్టడంతో ఓ ఈ క్రమంలో మైనర్‌కు వాహనం ఇచ్చినందుకు తండ్రిపై కేసు నమోదు చేశారు పోలీసులు.

# ఆదిత్య వింటేజ్ నిర్మాణాలపై ఎంపీ రఘునందన్ ఫైర్



**హైదరాబాద్, సెప్టెంబర్ 30:** నర్సింగ్ పోలీస్ స్టేషన్ ఎదురుగా సర్వీస్ రోడ్డును మింగి ఆదిత్య వింటేజ్ భారీ భవనం నిర్మిస్తున్నారని ఎంపీ రఘునందన్ రావు ఫైర్ అయ్యారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... అడ్డగోలుగా ఆదిత్య వింటేజ్ నిర్మాణాలు చేపడుతున్నారని.. సర్వీస్ రోడ్డు లేకుండా నిర్మాణం చేస్తుంటే ఎలా అనుమతి వచ్చిందని ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణం జరుగుతోందన్నారు. ఎవరి ప్రమేయంతో ఈ నిర్మాణాలు చేస్తున్నారని నిలదీశారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాస్తున్నట్లు తెలిపారు. అలాగే హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు కాపీ పంపుతానని ఎంపీ చెప్పారు. పేదోడి ఇండ్లను అడ్డగోలుగా కూలగొడుతున్నారని. పెద్దలకు ఎలా అనుమతులు ఇస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి కి చిత్త శుద్ధి ఉంటే ఈ నిర్మాణాన్ని ఆపాలన్నారు. నిర్మాణం ఆపకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు. హెచ్ఎండీఏ అధికారులే కేసులు వేస్తారని.. మళ్లీ వారే అనుమతి ఇస్తారని విమర్శించారు. ఈ నిర్మాణ అనుమతులలో సీఎం రేవంత్ రెడ్డి ఇన్వాల్వ్ అయ్యారా.. డిప్యూటీ సీఎం భట్టి విక్ర మార్క ఇన్వాల్వ్ అయ్యారా అని ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, హద్దులు తొలగించారని క్రిమినల్ కేసులు నమోదు చేశారని.. ఈ నిర్మాణంలో సూట్ కేసులు అందుకుంటున్న మం త్రులు ఎవరో సీఎం రేవంత్ రెడ్డి విచారణ చేయించాలని డిమాండ్ చేశారు.'టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నీతి వాఖ్యలు చెబుతుంటారు. అందుకే ఆయనకు చెబుతున్నాను. మం త్రుల మీద చర్యలు తీసుకోమని ఏఐసీసీకి లేఖ రాయండి' అంటూ హితవుపలికారు. వంద శాతం అవినీతి జరిగిందని. అక్రమ నిర్మాణం జరిగిందని ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు.

# గ్యారంటీలకు టాటా చెప్పిండు లంకె బిందెలకు వేట పట్టిండు.



**సిద్దిపేట :** తెలంగాణ కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి గ్యారంటీలకు టాటా చెప్పిండు.. లంకె బిందెలకు వేటపట్టిండు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. అబద్ధపు హామీలతో నమ్మించి గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొని ప్రసంగించారు.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం బాకీ పడింది? ఒక్కొక్క మహిళకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క రైతుకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క ఇంటికి ఎంత బాకీ పడ్డదో తెలిసేలా బాకీ కార్డు విడుదల చేస్తున్నాం. వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న వారు పండుగకు ఊర్లకు వస్తారు. రేపు సిద్దిపేట నియోజకవర్గంలో ప్రతి ఇంటికి బాకీ కార్డు పంపిణీ చేయాలి. గ్రామ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు అందరు కలిసి ప్రతి ఇంటికి పోయి ఈ బాకీ కార్డుని అందజేసి కాంగ్రెస్ పార్టీ ఆ ఇంటికి ఎంత బాకీ పడిందో వివరించాలి. కాంగ్రెస్ మోసాలను, కాంగ్రెస్ పాలనను ఎండగట్టాలి. ప్రతి ఇంట్లో ఈ చర్చ జరగాలి అని హరీశ్‌రావు పేర్కొన్నారు.కుర్చీలో కూర్చుంటే కేసీఆర్ చేసింది కరెక్ట్ అని రేవంత్ రెడ్డికి అర్థమైంది.రైతుబంధు ఇప్పుడైతే రూ. 10000 మేము వస్తే రూ. 15000 ఇస్తామన్నారు. పోయిన వానకాలం రైతు బంధు మొత్తానికే ఎగ్గొట్టిండు. పోయిన యాసంగిలో మూడెకరాల వారికి ఇచ్చిండు మిగతా వాళ్లందరికీ ఎగ్గొట్టిండు. ఇప్పుడు పంచాయతీ ఎన్నికలు ఉన్నాయని రూ. 12,000 ఇచ్చిండు. మిగతా మూడు వేలు ఎగ్గొట్టిండు. ప్రతి రైతుకు కాంగ్రెస్ పార్టీ రూ. 75 వేల రైతుబంధు బాకీ పడింది. రైతుబంధు రైతుకి ఇస్తాం. కౌలు రైతుకి ఇస్తామన్నారు. ఒక రూపాయి అయినా కౌలు రైతుకు ఇచ్చారా? కరోనా వచ్చినా కేసీఆర్ ఎమ్మెల్యేలు, మంత్రుల జీతాలు బంద్ పెట్టిండు గాని రైతులకు రైతుబంధు ఆపలేదు. పెద్ద పెద్ద రైతులకు మాత్రమే కేసీఆర్ రైతు బంధు ఇస్తున్నారు అని అన్నీ అబద్దాలే అన్నాడు. మరి ఇప్పుడు రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నాడు. రాష్ట్రంలో సీలింగ్ ఉంది. 54 ఎకరాల కంటే ఎవరికీ ఎక్కువ భూమి ఉండదు. 25 ఎకరాల మీద ఎంతమందికి తెలంగాణలో భూమి ఉంది అని లెక్క తీస్తే మూడు శాతం మాత్రమే ఉన్నారు. 97 శాతం మంది రైతులు 10 ఎకరాలలోపే ఉన్నారు. కుర్చీలో కూర్చుంటే కేసీఆర్ చేసింది కరెక్ట్ అని రేవంత్ రెడ్డికి అర్థమైంది అని హరీశ్‌రావు అన్నారు.30 క్యాబినెట్‌లైనా 6 గ్యారంటీలకు చట్టబద్ధత లేదు200 ఉన్న పెన్షన్‌ని కేసీఆర్ 2000 చేసిండు. పదొంతులు పెన్షన్ పెంచిండు కేసీఆర్. కాంగ్రెస్ 4000 పెన్షన్ ఇస్తా అన్నది ఈరోజు వరకు లేదు. అత్తకు, కోడలు ఇద్దరికీ ఇస్తామన్నారు. రేవంత్ రెడ్డివి అన్నీ గజినీకాంత్ మాటలు.. ఇంటికొక మహిళకు రేవంత్ రెడ్డి రూ. 44 వేల బాకీ పడిండు. రూ. 44000 ఇచ్చినంకనే కాంగ్రెస్ వాళ్ళు ఎవరైనా ఓటు అడగాలి. అంతా మోసం. గాంధీల మాట చెప్పి సంతకాలు పెట్టి బాండ్ పేపర్ రాసిచ్చి ఇంటింటికి పంచిన్రు. ఒక దిక్కు రేవంత్ రెడ్డి సంతకం, మరోదిక్కు భట్టి విక్రమార్క సంతకం పెట్టి గ్యారంటీ పేపర్లు పంచిన్రు. 100 రోజుల్లో ఇస్తామని చెప్పి 700 రోజులైనా ఇప్పటివరకు ఒక్క హామీ నెరవేర్చలేదు. మొదటి క్యాబినెట్‌లోనే 6 గ్యారంటీలకు చట్టబద్ధత తెస్తామన్నారు 30 క్యాబినెట్‌లైనా ఊసే లేదు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.ఇది కాంగ్రెస్ పాలిట ఉరితాడు అవుతుందిఇచ్చిన హామీల అమలు గురించి ఎవరైనా అడుగుతారేమో అని రాహుల్ గాంధీ తెలంగాణ ముఖం చూడట్లేదు. రేవంత్ రెడ్డిని ఎవడు నమ్మిటట్టు లేదని రాహుల్ గాంధీ వచ్చి మాటిచ్చాడు. 4,000 పెన్షన్ ఇప్పిచ్చే గ్యారెంటీ నాది అన్నాడు రాహుల్ గాంధీ.వందరోజుల్లో హామీలు అమలు చేస్తామన్నావు ఏమైంది. అందుకే ఈ బాకీ కార్డును విడుదల చేసాం. 18 ఏళ్లు నిండిన ప్రతి అక్కకు చెల్లెకు మహాలక్ష్మి కింద రూ. 2,500 ఇస్తామన్నారు. మాట్లాడితే మహిళలను కోటీశ్వరులని చేస్తామంటారు. ఎవరైనా అయ్యారా? ఈ బాకీ కార్డు లోకల్ బాడీ ఎన్నికల్లో బ్రహ్మాస్త్రం. ఇది కాంగ్రెస్ పాలిట ఉరితాడు అవుతుంది అని హరీశ్‌రావు తెలిపారు.ఊరుకో మద్యం దుకాణం పెడతాడటయూరియా బస్తాలు ఇచ్చే తెలివి లేదు కానీ ఊరుకో మద్యం దుకాణం పెడతాడట. బ్రూవర్లు పెడతాడట. బెల్ట్ షాపులు పెడతారట. మొత్తానికి తాగుబోతుల తెలంగాణ చేస్తా అంటున్నడు రేవంత్ రెడ్డి. తులం బంగారం ఏమైంది రేవంత్ రెడ్డి? కనీసం కల్యాణ లక్ష్మి చెక్కుల పైసలు ఇస్తలేవు. విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు అన్నారు ఒక విద్యార్థి కైనా ఇచ్చారా. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తా అన్నావ్ కనీసం 5000 ఉద్యోగాలను ఇచ్చేవా రేవంత్ రెడ్డి. కేసీఆర్ నోటిఫికేషన్ ఇచ్చి పరీక్ష పెట్టి రిజల్ట్ ఇస్తే కాగితాలు పంచి నీ ఖాతాలో వేసుకున్నావు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని రాహుల్ గాంధీ అశోక్ నగర్ చౌరస్తాలో చెప్పిండు. నిజమే అని నిరుద్యోగ యువతీ యువకులు నమ్మారు. రాహుల్ గాంధీ మోసం చేశారు. ప్రియాంక గాంధీ హుస్నాబాద్‌లో నిరుద్యోగ భృతి 4000 ఇస్తామన్నారు ఇచ్చారా. జాబ్ క్యాలెండర్ జాబ్ లెస్ కేలండర్ అయింది. 2,00,000 ఉద్యోగాలు భర్తీ లేకుండా పోయినాయి అని హరీశ్‌రావు మండిపడ్డారు

# అబ్దుల్లాపూర్ మెట్‌లో రూ. 6 కోట్ల గంజాయి పట్టివేత



**హైదరాబాద్:** మత్తుపదార్థాల నివారణకు ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టిన వాటిని పూర్తిగా.. అరికట్టలేకపోతోంది. దుండగులు ఎక్కడో ఓ చోట అక్రమంగా మాదకద్రవ్యాల రవాణా కొనసాగిస్తూ. భావితరాల భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల విద్యార్థుల భవిష్యత్ అంధకారమవుతుంది. ప్రభుత్వం ఎన్ని అవగాహన కార్యక్రమాలు, చర్యలు తీసుకున్న మాదకద్రవ్యాల వ్యాపారం మాత్రం ఆగడం లేదు. ఈ నేపథ్యంలో మత్తు పదార్థాల నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈగల్ టీమ్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.(డ్రగ్స్), గంజాయి అక్రమ రవాణాను అడ్డుకోవడానికి ఈగల్ టీమ్ పోలీసులు ఇతర అధికారుల సహకారంతో కలిసి ముమ్మరంగా తనిఖీలు చేస్తూ.. మాదకద్రవ్యాల రవాణాను చాల వరకు అడ్డుకున్నారని చెప్పవచ్చు. ఈ మేరకు ఈగల్ టీమ్ చేపట్టిన దాడుల్లో భారీ మొత్తంలో మత్తుపదార్థాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. కాగా, తాజాగా మరోసారి నగరంలో భారీగా గంజాయి పట్టిబడింది. అబ్దుల్లాపూర్ మెట్‌లో భారీ మొత్తంలో గంజాయి పట్టుకున్నట్లు %వారు% రాచకొండ పోలీసులు తెలిపారు.పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. అబ్దుల్లాపూర్ మెట్‌లో భారీగా గంజాయిను పట్టుకున్నట్లు తెలిపారు. గంజాయిని ఒడిశా నుంచి రాజస్థాన్‌కు తరలిస్తుండగా అబ్దుల్లాపూర్ మెట్టు, కొత్తగూడ వద్ద తనిఖీ చేసి పట్టుకున్నట్లు పేర్కొన్నారు. దుండగులు అతి తెలివితో.. వ్యానులో సిమెంట్ బ్యాగుల చాటున గంజాయి దాచినట్లు చెప్పారు. తనిఖీల్లో భాగంగా.. ను తనిఖీ చేయగా.. ఆ సిమెంట్ బ్యాగుల మధ్య 1210 కిలోల గంజాయిను గుర్తించినట్లు పేర్కొన్నారు. గంజాయి విలువ సుమారుగా రూ.6 కోట్లుగా ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. గంజాయిని స్వాధీనం చేసుకుని, పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# బీఆర్ఎస్‌లోకి కారాజీపేట కాంగ్రెస్ నాయకులు

**- 300 మంది చేరిక**

**- గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించిన గొంగిడి సునీత, గొంగిడి మహేందర్‌రెడ్డి**



**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 30 :** బీఆర్ఎస్ పార్టీలోకి యాదగిరిగుట్ట పట్టణంలో భారీ చేరికలు జరిగాయి. ఆలేరు మండలం కారాజీపేట గ్రామానికి చెందిన ఆలేరు మాజీ వైస్ ఎంపీపీ బెంజారం రవి గౌడ్, మాజీ సర్పంచ్ బెంజారం రజిని, కాంగ్రెస్ నాయకులు చిలుకు రేణుక, దిలుకు వెంకటేశ్, నిరోశా, పుట్టల స్వామి, గణేశ్, బాలరాజు, అంజయ్య, పెండ్యాల ప్రకృతిరాజుతో పాటు 300 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికి ప్రభుత్వ మాజీ విప్ గొంగిడి సునీత, ఎన్డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో పార్టీలోకి మరిన్ని చేరికలు ఉంటాయన్నారు.ఓటుతో రేవంత్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి మోసపూరిత కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టే సమయం ఆసన్నమైందన్నారు. ఎక్కడికి వెళ్లినా ఏ ఒక్క హామీ నెరవేరలేదని ప్రజలు బాదతో ఉన్నట్లు చెప్పారు. సకాలంలో విద్యుత్ రావడం లేదు, రైతుబంధు లేదు.. ఆసరా పెన్షన్ల పెంపు లేదు.. కల్యాణలక్ష్మీకి తులం బంగారం లేదు.. నిరుద్యోగ భృతి లేదు.. విద్యార్థినులకు స్కూటీలు రాలేదు. ఇలా అన్ని హామీల అమలులో రేవంత్‌రెడ్డి పూర్తిగా విఫలమైనట్లు తెలిపారు. పదేళ్ల పాలనలో దసరా పండుగ వస్తే బతుకమ్మ చీరెలను అందజేశాం. రెండేళ్ల కాలంలో ఒక చీరను సైతం ఇవ్వలేని అసమర్థ పాలనను రేవంత్‌రెడ్డి సాగిస్తున్నట్లు దుయ్యబట్టారు. జడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులుగా బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తే గెలుపు ఖాయమన్నట్టుగా వాతావరణం నెలకొన్నదన్నారు. సర్వేలన్నీ బీఆర్ఎస్ కే జై కొడుతున్నాయని తెలిపారు. ఇప్పటి వరకు మహిళలు, వృద్ధులు, రైతులకు ప్రభుత్వం బాకీ పడిందని, త్వరలో బీఆర్ఎస్ పార్టీ తరపున ప్రభుత్వ బాకీ కార్డులను పంపిణీ చేస్తామన్నారు. స్థానిక సంస్థలు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఓటుతో రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు సిద్ధం కావాలన్నారు.త్వరలో మరిన్ని చేరికలుఎన్డీసీసీబీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. అలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీకి అర్ధగా ఉంటూ వస్తోందన్నారు. ఇప్పటికే కారాజీపేట గ్రామంలో దాదాపుగా కాంగ్రెస్ ఖాళీ అయ్యనట్టేనని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయం సమీపిస్తున్న సందర్భంగా మరిన్ని చేరికలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, ఆలేరు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ యాదవ్, పార్టీ సెక్రటరి జనరల్ రచ్చ రాంనర్సయ్య, కారాజీపేట బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బండ మహేందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఆశయ్య, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీధర్, మాజీ ఉప సర్పంచ్ కంది మహేందర్, నాయకులు అశోక్ గౌడ్, శ్రీధర్ గౌడ్, శనిగరం రవి, కదాల బాలయ్య, రచ్చ కావ్య, సిద్దేశ్వర్, పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 3.98 లక్షలు



హైదరాబాద్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి త్వరలోనే ఉప ఎన్నిక జరగనుంది. ఈ నేపథ్యంలో ఉప ఎన్నిక నిర్వహణకు ఎన్నికల అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి సంబంధించి తుది ఓటర్ల జాబితాను ఎన్నికల అధికారులు మంగళవారం మధ్యాహ్నం విడుదల చేశారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 3,98,982 మంది కాగా, ఇందులో పురుష ఓటర్లు 2,07,367 మంది, మహిళా ఓటర్లు 1,91,590 మంది, ట్రాన్స్‌జెండర్లు 25 మంది ఉన్నట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. గత ఎన్నికలతో పోల్చితే ఈ నియోజకవర్గంలో 1.61 శాతం మంది ఓటర్లు పెరిగారు. ఇక 80 ఏండ్ల వయసు పైబడిన వారిలో పురుష ఓటర్లు 3,280 మంది, మహిళా ఓటర్లు 2,772 మంది ఉన్నారు. 18 నుంచి 19 ఏండ్ల వయసున్న వారు 6,106 మంది ఓటర్లు ఉన్నారు. దివ్యాంగ ఓటర్లు 1,891 మంది ఉన్నారు. ఇందులో చూపులేని వారు 519, శారీరక వైకల్యం ఉన్న వారు 667, వినికిడి లోపం ఉన్న వారు 311, ఇతర వైకల్యం ఉన్నవారు 722 మంది ఉన్నారు. ఎన్నారై ఓటర్లు వెల్లడించారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గం వ్యాప్తంగా మొత్తం 139 లోకేషన్లలో 407 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ 2వ తేదీన విడుదల చేసిన ప్రాథమిక జాబితాలో 3,92,669 ఓటర్లు ఉండగా.. సవరణల అనంతరం కొత్తగా 6,976 మంది ఓటర్లు చేరగా..తొలగించబడ్డారు.

# అక్టోబర్ 2వ తేదీన మద్యం, మాంసం ప్రియులకు షాకింగ్ న్యూస్





**హైదరాబాద్, సెప్టెంబరు30 :** మద్యం, మాంసం ప్రియులకు షాకింగ్ న్యూస్. అక్టోబర్ 2వ తేదీన మాంసం దుకాణాలు (బంద్ చేస్తున్నట్లు ప్రకటించారు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ . మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మాంసం దుకాణాలు, స్లాటర్ హౌస్‌లను జీహెచ్ఎంసీ పరిధిలో మూసివేయాలని కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశించారు. ఈ మేరకు కమిషనర్ ఓ ప్రకటన విడుదమహాత్మా గాంధీ జయంతికి మాంసం దుకాణాలు బంద్ చేయాలని జీహెచ్ఎంసీ యాక్ట్ 1955లోని 533 ప్రకారం స్టాండింగ్ కమిటీలో ఆమోదించారని గుర్తుచేశారు. సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులు పర్యవేక్షణ చేపట్టి సరైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈసారి గాంధీ జయంతి రోజునే దసరా రావడంతో అయోమయంలో పడ్డారు మాంసం విక్రయదారులు.మద్యం షాపులు బంద్.మరోవైపు.. అక్టోబర్ 2వ తేదీ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా కూడా మాంసం షాపులతో పాటు మద్యం షాపులను కూడా మూసివేస్తున్నట్లు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రతి ఏడాది మహాత్మా గాంధీ జయంతికి తెలంగాణ వ్యాప్తంగా ఈ రూల్‌ను పాటిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ ఏడాది మహాత్మా గాంధీ జయంతి, దసరా పండుగలు ఒకే రోజు వచ్చాయి. ఈ క్రమంలో మద్యం షాపులను ప్రభుత్వం మూసివేస్తూ నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో దసరాను ఘనంగా చేసుకుంటారు. ప్రభుత్వ నిర్ణయంపై ఏం చేయాలా అనే ఆలోచనలో మద్యం, మాంసం ప్రియులు ఉన్నారు.

# శ్రీ చాముండేశ్వరి దేవి ఆలయంలో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పూజలు



**చిలిపిచెడ్, సెప్టెంబర్ 30 :** చిలిపిచెడ్ మండలం చిట్కుల్ గ్రామ శివారులో మంజీరా నది ఒడ్డున ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయినటువంటి శ్రీ చాముండేశ్వరి దేవి అమ్మవారి ఆలయంలో తొమ్మిదో రోజు మంగళవారం నాడు దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా వేద పండితులు ఏర్పాటు చేసిన అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అమ్మవారి కృపతో తెలంగాణ రాష్ట్ర, నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలు అందరూ పాడి పంటలతో, సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సంవత్సరం భారీ వర్షాల వల్ల తెలంగాణ రాష్ట్ర ప్రజలు చాలా నష్టపోయారని ఇప్పటికైనా అమ్మవారి దయతో వర్షాలు తగ్గి రైతులకు నష్టాలు వాటిల్లకుండా చూడాలని శ్రీ చాముండేశ్వరి అమ్మవారిని కోరుకున్నారు.అనంతరం వేద పండితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో చిలిపిచెడ్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, నాయకులు లక్ష్మణ్, గోపాల్ రెడ్డి, సయ్యద్ హుస్సేన్, ఎల్లం, ప్రవీణ్, నరసింహారెడ్డి, కిషన్ రెడ్డి, రాకేష్ నాయక్, ఆయా గ్రామ మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటికి ఒక న్యాయం. మాజీ ఆర్మీ జవాన్‌కు మరో న్యాయమా



**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుల అక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రశ్నిస్తున్నందుకు కాంగ్రెస్ నాయకులు, పోలీసులు కలిసి తనను అనేక రకాలుగా వేధిస్తున్నారంటూ ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండల బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు, బీఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం మండల అధ్యక్షుడు బానోత్ రవి (ఆర్మీ రవి) సోమవారం ఆత్మహత్యకు యత్నించిన సంగతి తెలిసిందే.ఈ ఘటనపై బీఆర్ఎస్ సీనియర్ లీడర్, మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎక్స్ వేదికగా స్పందించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఒక న్యాయం, పేద గిరిజన బిడ్డలకు మరో న్యాయమా? చట్టం చెబుతున్నది ఇదేనా అని తెలంగాణ పోలీసులను ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిలదీశారు.మాజీ ఆర్మీ జవాను బానోత్ రవి ఖమ్మంలో పోలీసు కమిషనర్ ఆఫీసు ముందు ఆత్మహత్యాయత్నం చేసి ఇప్పటికి దాదాపుగా 24 గంటలు అవుతున్నది. బాధితుడు ప్రైవేటు ఆసుపత్రిలో చావుతో పోరాడుతున్నాడు. ఇంత వరకు ఎఫ్ఐఆర్ దాఖలు కాలేదు. ఎందుకని అడిగితే ఇంతవరకు బాధితుడు చికిత్స పొందుతున్న ఆసుపత్రి నుండి మెడికో లీగల్ సర్టిఫికెట్‌కు సంబంధించి ఇంటిమేషన్ రాలేదంట. రాకపోతే మీరే తీసుకొని సుమోటో కేసు చేయవచ్చు కదా? అని ఆర్ఎస్పీ ప్రశ్నించారు.బానోత్ రవి సూసైడ్ ప్రయత్నమే ఒక కట్టుకథ అని పోలీసు అధికారులు కట్టుకథలు అల్లే ప్రయత్నం చేస్తున్నారు. ఫిర్యాదులో పొంగులేటి పేరు లేకుండా ఇవ్వమంటున్నారంట. రేపు హాస్పిటల్ రికార్డులు కూడా తారుమారు అవుతాయి. బానోత్ రవి మీద ఉల్టా కేసు పెట్టినా ఆశ్చర్యపోనవసరం లేదు. ఎందుకంటే మంత్రి పొంగులేటి గారిని రక్షించాలి కదా! మన హోం మంత్రి రేవంత్ రెడ్డి గారు ఎక్కడ..? ఇదే అదునుగా మంత్రి గారితో బేరసారాలు జరుపుతున్నారా? అని ఆర్ఎస్పీ ప్రశ్నించారు.తెలంగాణ డీజీపీ గారు.. మీకు డీజీపీగా ఇది చివరి రోజు.. మరణ వాంగ్మూలం ఆధారంగా ఎఫ్ఐఆర్ ఇష్యూ చేసి ఒక్క గిరిజన కుటుంబానికి న్యాయం చేసి గద్దె దిగండి. పేద వర్గాలు గుర్తు పెట్టుకుంటారు అని డీజీపీకి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు.

# జూబ్లీహిల్స్ తుది ఓటరు జాబితా విడుదల



**జూబ్లీహిల్స్,సెప్టెంబర్30 :** జూబ్లీహిల్స్ తుది ఓటరు జాబితాను మంగళవారం యూసుఫ్‌గూడలోని జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, 19 వ సర్కిల్ డీసీ జీ.రజనీకాంత్ రెడ్డి విడుదల చేశారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల నేపథ్యంలో ఏఈఆర్ఓలు ఏసీపీ ప్రసీద, ఏఎంసీలు కమల్, బాల్‌రాజ్, తహశీల్దార్ ప్రేమ్ కుమార్‌తో కలిసి స్పెషల్ సమ్మరీ రివిజన్‌లో భాగంగా సిద్ధం చేసిన ఫొటో ఓటరు జాబితాను అన్ని రాజకీయ పార్టీల సమక్షంలో ప్రకటించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి పి.వినోద్ కుమార్, బీజేపీ నుంచి సుప్రియ గౌడ్, సీపీఎం నుంచి టి.శేశగిరిరావు, ఎంఐఎం నుంచి నసీర్, టీడీపీ నుంచి ఎన్.బాల్‌రాజ్, కాంగ్రెస్ నుంచి జి.దేవేందర్, బీఎస్పీ నుంచి ఎ.వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

# ఆదివాసీల అస్తిత్వ సమస్య !



రకరకాల పంచాయితీలు.. కులాల కుంపట్లు, మతాల మధ్య చిచ్చులు...వాటి సృష్టికర్తలు రాజకీయ నాయకులు..పాలకులే కావడం గమనించాలి. తమ స్వార్థ రాజకీయం కోసం రాజకీయ నేతలు ఎంతకైనా తెగిస్తారు. పంచాయితీ ఎన్నికల నగరా మోగడం చూశాక..రిజర్వేషన్ల తకరారు తెరపైకి వచ్చింది. బిసిలు లేని చోట బిసి రిజర్వేషన్లు...ఎస్సటీలు లేనిచోట ఎస్సీ రిజర్వేషన్లు...ఎస్టీలు లేనిచోట ఎస్టీ రిజర్వేషన్లు... ఇదంతా కూడా సమాచార లోపంతో చేసినదిగానే భావించాలి. తమవద్ద మచారం సంపూర్ణంగా లేదనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. ఈ క్రమంలో బిసిల కులగణన సక్రమంగా జరిగిందనడానికి అనుమానిం చాల్సిందే. బిసిల్లో ఉన్నత వర్గాలకుకాకుండా అట్టడుగు వర్గాలు, కులాలకు టిక్కెట్లు ఇచ్చి కాంగ్రెస్, ఇతర పార్టీలు తమ చిత్తశుద్ధిని చాటాలి. రాజకీయంగా అందరికీ అధికారం దక్కేలా చేయాలి. కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడితే అది భస్మాసుర హస్తంలా తిరగబడుతుంది. ఎందుకంటే రాజకీయ నాయకులు చేస్తున్న పొరపాట్ల వల్ల ఆయా వర్గాలు లేదా కులాలు ఆందోళనకు దిగడం చూస్తున్నాం. తాజాగా ఎస్టీల ఆందోళన ఈ కోవలోకే వస్తుంది. తమ హక్కులకు భంగం వాటిల్లిందని, తమ ఉనికకే ప్రమాదం ఏర్పడిం దని ఇప్పుడు ఎస్టీలు ఆందోళనకు దిగారు. భయాల నేపథ్యంలో ఆదివాసీ తెగలలోని ఉద్యోగులు, నిరుద్యో గులు, విద్యార్థులు, ప్రజానీకం, ఆదివాసీ సంఘాలతో పాటు, అన్ని పార్టీల ఆదివాసీ ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని ఆయా జిల్లాల్లో ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ఇది చూడడానికి స్వల్పంగానే కనిపించినా..అగ్గిరవ్వలాగా ఎక్కడో ఒకచోట తగులబెట్టగలదు. ఎందుకంటే ఆత్మగౌరవానికి దెబ్బతగిలితే దాని పరిణామం తీవ్రంగా ఉంటుంది. డిసెంబర్ 9న ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం, నల్లమల ఏజెన్సీ ప్రాంతాలలోని గూడేల నుంచి తొమ్మిది ఆదివాసీ తెగలు 'చలో రాజ్‌భవన్' నిర్వహిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించాలని యోచన చేస్తున్నాయి. లంబాడీలను ఎస్టీ జాబితాల నుంచి తొలగించాలన్నది వారి ప్రధాన డిమాండ్ తమ హక్కులను వారు కాలరాస్తున్నారని, తమ అవకాశాలను కొల్లగొడుతున్నారని వారు ఆందోళనలు చేస్తున్నారు. 1976లో నాటి ఉమ్మడి ప్రభుత్వం కేవలం ఓటు బ్యాంకు రాజకీయ లబ్ది కోసం సంచారజాతి కులానికి చెందిన లంబాడా లను ఎస్టీ జాబితాలో చేర్చింది. దీంతో గత యాభై ఏళ్లుగా ఆదివాసులు అన్ని రంగాలలోనూ తీవ్ర అన్యాయానికి గురవుతున్నారన్నది వారి ఆందోళనకు కారణంగా ఉంది. ఆ కాలంలో పెద్దగా చదువుకోని, చట్టాలపట్ల అవగాహన లేని ఆదివాసీ రాజకీయ ప్రతినిధుల కారణంగా, ఆర్టికల్ 342 ప్రకారం పార్లమెంటరీ పక్రియలేమీ నిర్వహించకుండా, ఏకపక్షంగా లంబాడా, ఇంకా దానితో సారూప్యత కలిగిన కులాలను ఎస్టీ జాబితాలో చేర్చారు. అప్పటి నుంచీ నాటి హైదరాబాద్ స్టేట్‌లోని 9 ఆదివాసీ తెగలకు చెందాల్సిన 4శాతం రిజర్వేషన్లను గత యాభై ఏళ్ళుగా లంబాడా సామాజిక వర్గాలు యథేచ్ఛగా కొల్లగొడుతున్నాయని ఆరోపిస్తున్నారు. ఆదివాసులకు న్యాయంగా దక్కాల్సిన భూమి, విద్యా, ఉద్యోగ అవకాశాలను దోచుకోవ డంతో పాటు, అక్రమ రిజర్వేషన్లు గంపగుత్తగా అనుభవించి ఆర్థికంగా, రాజకీయంగా లంబాడాలు బలపడు తున్నారని వీరు ఆందోళనలు చేపట్టారు. గతంలో అనేకమార్లు ఈ ఆందోళనలు సాగాయి. కానీ ఈసారి అవి కొత్త రూపంలో ముందుకు వస్తున్నాయి. ఈనాటి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత వర్గాలకు చెందిన కులాలకు దీటుగా వారు అన్ని డిపార్టుమెంటుల్లోనూ, విశ్వవిద్యాల యాలలోనూ, రాజకీయ పార్టీలలోను తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నారు. గత యాభై ఏళు ్లగా అక్రమంగా ఇతర రాష్ట్రాలనుంచి వలస వచ్చిన లంబాడా సామాజిక వర్గాలు తమకు ఉన్న ఓటు బ్యాంకుతో అన్ని రాజకీయ పార్టీలను ప్రభావితం చేస్తూ ఆదివాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అందుకే చట్టబద్ధత లేని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని తెలంగాణ రాష్ట్రం లోని తొమ్మిది తెగలకు చెందిన ఆదివాసీ ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, ఉద్యోగ సంఘాలు 2017 డిసెంబర్ 9,న లక్షలాదిగా హైదరాబాద్ తరలివచ్చి తమ నిరసన తెలియచేశాయి. యావత్ తెలంగాణ సమాజం మద్దతు పొందాయి. తర్వాత కూడా ఆదివాసీ సంఘాలు ప్రజాసామ్యయుతంగా పలు పోరాటాలు చేస్తూ వచ్చాయి. 2018లో చలో ఢిల్లీ పేరుతో ఆదివాసీ ప్రతినిధి బృందం ఢిల్లీలో నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. భారత రాష్ట్రపతికి విజ్ఞాపన పత్రాలు సమర్పించాయి. 2019లో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని రాంలీలా మైదానంలో దాదాపు 9 తెగల ఆదివాసీ ప్రజానీకం లక్ష మందితో నిర్వహించింది. నాటి ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు సోయం బాబురావు ఆధ్వర్యంలో ఈ తొమ్మిది తెగల ప్రతినిధులు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కూడా కలిశారు. సుగాలీ, లంబాడా, బంజరాలను భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 342(2) ప్రకారం కలపలేదని అన్ని ఆధారాలను సమర్పించారు. దీని తరువాత కూడా అనేకసార్లు కేంద్ర ప్రభుత్వంలోని హోంశాఖామాత్యులు, గిరిజన సంక్షేమ, న్యాయశాఖ మంత్రులకు నివేదికలు అందజేశారు. అయినా నేటికీ న్యాయం జరగలేదన్నదే వారి ఆరోపణ. ఆదివాసుల సంస్కృతి సంప్రదాయాలు భిన్నంగా ఉంటాయి. లంబాడాల ఆచార వ్యవహారాలు భిన్నంగా ఉంటాయి. వారు కేవలం మైదానప్రాంతాలకు చెందిన వారు మాత్రమే. ఈ క్రమంలో క్రమంగా లంబాడాలు ఆదివాసీ ప్రాంతాల్లో కూడా పాదం మోపుతూ వచ్చారు. ఆదివాసులకు చెందాల్సిన ఏజన్సీ భూములను ఆక్రమించారని తుడుందెబ్బ లాంటి సంస్థ ఆరోపిస్తూ వచ్చింది. ఆదివాసీ సమాజ ఆరాధ్య దైవాలైన ప్రకృతి వనదేవతలు, ఆదివాసీ ఆడబిడ్డలైన సమ్మక్క -సారలమ్మ జాతరలు అసలుసిసలు ఆదవాసీల జీవితంలో పెనవేసు కున్నాయి. తమ ఆచార వ్యవహారాలు, అడవులతో అనుబంధం ప్రత్యేకంగా చెప్పనక్కరలేదని అంటున్నారు. ఇవన్నీ కాదనిమైదాన ప్రాంతానికి చెందిన లంబాడా తెగను ఎస్టీలో చేర్చడం రాజ్యాంగ విరుద్ధంగా పోరాడుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వాలు ఆలోచనచేయాలి. రాజకీయనేతలు ఆలోచించాలి.

# హెచ్-1బీ లాటరీ విధానంలో మార్పులు

### డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ప్రతిపాదనలు



**వాషింగ్టన్,సెప్టెంబర్30:** హెచ్-1బీ కోసం ప్రస్తుతమున్న లాటరీ విధానాన్ని మార్చాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ భావిస్తోంది. అధిక నైపుణ్యం కలిగిన విదేశీయులను మాత్రమే అనుమతించడం, అమెరికన్లకు ప్రాధాన్యం కల్పించే ఉద్దేశంతో వీటిని రూపొందించినట్లు తెలుస్తోంది. ఉద్యోగి వేతనస్థాయిని అనుసరించి రిజిస్ట్రేషన్‌లో ప్రాధాన్యం కల్పించడం, వేతన వర్గీకరణ (ఒకటి నుంచి నాలుగు) ఆధారంగా దరఖాస్తులను విభజించడం వంటి చర్యలు తీసుకోనున్నారు. హెచ్-1బీ, ఎల్-1 వీసాలను సంస్కరించాలని, విదేశీ ఉద్యోగుల నియామకం విషయంలో కఠిన నిబంధనలు ఉండాలని పలువురు యూఎస్ సెనెటర్లు డిమాండ్ చేస్తున్నారు. ఈమేరకు సెనెటర్లు చక్ గ్రాస్లీ, డిక్ దర్బిన్ బిల్లును ప్రవేశపెట్టారు. కార్పొరేట్ దుర్వినియోగాన్ని అరికట్టి అమెరికా ఉద్యోగులను రక్షించడమే లక్ష్యమని ఈసందర్భంగా వారు వెల్లడించారు. హెచ్-1బీ వీసా ల విషయంలో అమెరికా కఠిన చర్యలు తీసుకుంటోంది. ఇటీవల వాటి ఫీజును 215 డాలర్ల నుంచి లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా అమెరికా వాణిజ్య మంత్రి హాళవార్డ్ లుట్నిక్ కీలక వ్యాఖ్యలు చేశారు. 2026 ఫిబ్రవరికి ముందే ఆ వీసాల జారీ పక్రియలో గణనీయమైన మార్పులు ఉంటాయని వెల్లడించారు. పాత విధానంలో లోపాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఇటీవల ట్రంప్ ప్రకటించిన వీసా ఫీజు ప్రపంచవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది. హెచ్-1బీ వీసా పై విధించిన లక్ష డాలర్ల రుసుము వార్షిక ఫీజు కాదని, దరఖాస్తు చేసుకొనే సమయంలో కట్టాల్సిన వన్‌టైమ్ ఫీజు మాత్రమేనని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ స్పష్టత ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ వన్‌టైమ్ లక్ష డాలర్ల రుసుము ఇకపై కొత్తగా హెచ్-1బీ వీసాకు దరఖాస్తు చేసుకునేవారికే అమలుచేస్తామని, ప్రస్తుత వీసాదారులకు, రెన్యూవల్‌కు వర్తించదని చెప్పారు. దీనిని ఉద్దేశించి వాణిజ్య మంత్రి మాట్లాడారు. నుంచి ఈ పక్రియ అంతా అమల్లోకి వస్తుంది. నా అంచనా ప్రకారం ఇప్పుడు.. 2026లో గణనీయమైన మార్పులు ఉంటాయని పేర్కొన్నారు. లక్ష డాలర్ల ఫీజు కారణంగా రానున్న రోజుల్లో ఆ వీసాపై వచ్చే వారి సంఖ్యలో మార్పు ఉంటుందని అంచనా వేశారు. లాటరీ విధానంలో కూడా మార్పులు ఉండొచ్చనేలా వ్యాఖ్యలు చేశారు. ఒక దేశం లాటరీ ద్వారా నైపుణ్యం కలిగిన కార్మికులను తెచ్చు కోవడం ఏంటని ప్రశ్నించారు. పాత వీసా విధానంలో లోపాలున్నాయని, ఫలితంగా అనుభవం లేని టెక్ కన్‌స్టలెన్సీలు దేశంలో కుటుంబాలతో సహా ప్రవేశించాయని అసంతృప్తి వ్యక్తంచేశారు. నిపుణులైన కార్మికులు మాత్రమే దేశంలోకి వచ్చేలా అమెరికా ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేస్తోందని ఇప్పటికే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే.



# రైతు ప్రాణం తీసిన కోతులు

**రాజన్నసిరిసిల్ల:** ఇంటిపై ఉన్న కోతులను తరిమి క్రమంలో ఓ రైతు కిందపడి దుర్మరణం చెందాడు. ఈ సంఘటన రాజన్నసిరిసిల్ల జిల్లా కోనరావుపేటలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... సుద్దాల గ్రామానికి చెందిన బొడ్డ రాజయ్య(60) అనే వ్యక్తి వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇంటిపైకి కోతులు రావడంతో వాటిని వెళ్లగొడుతుండగా అవి ఆయన పైకి దూసకరావడంతో కిందపడిపోయాడు. వెంటనే అతడిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. అప్పటికే అతడు మృతి చెందాడని పరీక్షిం చిన వైద్యులు తెలిపారు. సద్దుల బతుకమ్మ రోజు రైతు చనిపోవడ ంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయారు.

# సమ్మిళిత సమతా సమాజ స్వాప్నికులు










'ఈ సమావేశానికి ఒక యువకుడు అధ్యక్షత వహిస్తున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది' అని సునీతాతాయి అన్నారు. పూణేలో సమాజ్‌వాది ఏక్‌జుతాత సమ్మేళన్‌లో ఒక సమావేశానికి అధ్యక్షత వహించేందుకు అవినాష్ పాటిల్‌ను ఆహ్వానిస్తూ ఆమె అన్న మాటలవి. 'నాకు ఇప్పుడు 55 సంవత్సరాలు. నేను ఎలా యువకుడిని అవుతాను' అంటూ అవినాష్ విస్మయ పడ్డారు. 'సోషలిస్టులు ఎవరైనాసరే అరవై సంవత్సరాల వయసు లోపు వారు యువకులే, అదే గాంధేయవాదులు అయితే 75 ఏళ్ల వరకు వారు యువకులే సుమా' అని నేను చమత్కరించాను. ఇదలా ఉంచితే భారతదేశంలో సోషలిస్టు ఉద్యమానికి 90 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పూణేలో జరిగిన సమ్మేళన్‌లో దేశం నలుమూలల నుంచి వందలాది కార్యకర్తలు పాల్గొన్నారు.నా చమత్కారపూరిత వ్యాఖ్య ఒక బాధాకరమైన సత్యాన్ని కప్పిపుచ్చింది. భారతీయ సోషలిస్టు ఉద్యమ వారసత్వం క్షీణించి పోతోంది. వర్తమాన భారతదేశంలో మనకు ఆ స్ఫూర్తిదాయక భావజాలం అవసరం అమితంగా ఉన్నది. హిందీ భాషా రాష్ట్రాలలో విద్వేష రాజకీయాలను సమర్థంగా సవాల్ చేసిన ఆ రాజకీయ భావజాల చైతన్యం తగ్గిపోయింది. నకిలీ జాతీయవాదాన్ని చీల్చి చెండాడేందుకు అవసరమైన మేధా అస్త్రాలు నేటి యువ ప్రతిఘటనకారులకు అందుబాటులో లేకుండా పోయాయి. పాతకాలంలో తమ స్ఫూర్తిదాయక పోరాటాలను జ్ఞాపకం చేసుకుంటూ కాలం అంచున ఉన్న సోషలిస్టులకే కాదు, జాతికే ఇదొక పెద్ద విషాదం. పూరించుకోలేని మహానష్టమది.మన జాతీయ జీవితంలో సోషలిస్టు ఉద్యమ చరిత్ర విస్మృతి అగాథాల్లోకి జారిపోయింది. భారతీయ సోషలిస్టుల గురించి ఎవరైనా ఒక యువకుడిని అడగండి. సమాధానం ఇవ్వలేక తెల్లమొహం వేస్తాడు. ఒక సోషలిస్టు, ఒక కమ్యూనిస్టు, అజ్ఞాత జీవితంలో ఉన్న ఒక మావోయిస్టు మధ్య ఉన్న తేడాలు ఏమిటో నేటి యువతలో ఎంత మందికి తెలుసు నవయువ భారతీయుల దృష్టిలో వారందరూ 'వామపక్షీయులే'. గడిచిన కాలం, సాగిపోయిన చరిత్ర అవశేషాలు మాత్రమే సుమా! మీరు ములాయం సింగ్ యాదవ్ గురించి వినే ఉంటారు. ఆయనేమీ ఆదర్శ సోషలిస్టు రాజకీయవేత్త కాకపోయినా జనప్రియ సోషలిస్టు నేతలలో ఒకరు. పాతకాలం పాత్రికేయులు కాంగ్రెస్ పాలకులపై నిత్యం నిప్పులు చెరిగే జార్జి ఫెర్నాండెజ్, విద్ధూరంగా ప్రవర్తించే రాజ్ నారాయణ్‌ను గుర్తు చేసుకుంటారుగానీ కర్పూరీ ఠాకూర్, మధు లిమాయే, ఎస్ఎమ్ జోషీ, రబీ రే, మృణాల్ గోరే, కిషన్ పట్నాయక్‌ల గురించిన జ్ఞాపకాల ముద్ర వారి మనసుల నుంచి తొలగి పోయిందనే చెప్పాలి. సోషలిస్టు ఉద్యమ తొలి తరంలో బొంబాయి మేయర్‌గా విశేష పేరు ప్రఖ్యాతులు ఆర్జించిన యూసఫ్ మెహరాలీ, ఆధ్యాత్మిక సోషలిస్టు అచ్యుత్ పట్వర్ధన్‌లు బహుశా ఎవరి స్మృతిపథంలోనూ లేరేమో!లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్‌ను సోషలిస్టు ఉద్యమ నాయకుడుగా కాకుండా గాంధేయ సర్వోదయ నాయకుడుగానే నేటి తరం వారు జ్ఞాపకం చేసుకుంటున్నారు. హస్తకళల పునరుద్ధరణకు విశేష కృషి చేసిన ఉదాత్తురాలిగా కమలాదేవి ఛటోపాధ్యాయను, సోషలిస్టు మేధావి, బౌద్ధ పండితుడుగా ఆచార్య నరేంద్ర దేవ్‌ను గుర్తు చేసుకుంటున్నారు. సువిఖ్యాత మరాఠీ సాహిత్యవేత్తగా సానే గురూజీ, సాంఘిక సంస్కర్తగా బలేశ్వర్ దయాళ్‌ను జ్ఞాపకం చేసుకుంటున్నారు. ఓటీటీ సినిమా 'ఏ వతన్ మేరే వతన్' పుణ్యమా అంటూ సాహసోపేత స్వాతంత్ర్య యోధురాలుగా ఉషా మెహతా ఇప్పుడు అందరి స్మృతిపథంలో ఉన్నారు. గమనార్హమైన విషయమేమిటంటే వీరిలో ఏ ఒక్కరినీ సోషలిస్టు ఉద్యమ నేతగా జ్ఞాపకం చేసుకోవడం లేదు. రామ్ మనోహర్ లోహియాను ఒక సోషలిస్టుగా ప్రస్తావిస్తున్నారు. అయితే మండల్ పూర్వీకుడుగా మాత్రమే ఆ ప్రస్తావనలు ఉంటున్నాయి. మౌలిక సోషలిస్టు ఆలోచనాశీలిగా, నాయకుడుగా గుర్తు చేసుకోవడమనేది సకృత్తుగా జరుగుతోంది.విశిష్ట సోషలిస్టు ఉద్యమానికి మూలమైన కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ 1934లో భారత జాతీయ కాంగ్రెస్‌లో అంతర్భాగంగా ఏర్పాటయింది. రాజకీయ స్వాతంత్ర్యాన్ని సామాజిక, ఆర్థిక సమానత్వ భావనలతో అనుసంధానించడం ద్వారా వలసపాలన వ్యతిరేకోద్యమాన్ని విప్లవీకరించేందుకు సోషలిస్టు పార్టీ కృషి చేసింది. జేపీతో సహా పలువురు నాయకులు తొలుత మార్క్సిస్టు సిద్ధాంత అనుయాయులే అయినప్పటికీ కమ్యూనిస్టుల వలే కాకుండా కాంగ్రెస్ పార్టీలో అంతర్భాగంగా ఉంటూ జాతీయయోద్యమంలో పాల్గొనాలని నిర్ణయించుకున్నారు.

# టీవీకే కార్యకర్త ఆత్మహత్య కరూర్ ఘటనపై సూసైడ్ నోట్




**కరూర్:** సినీ నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం కార్యకర్త ఒకరు ఆత్మహత్య చేసుకుని చనిపోవడం సంచలనంగా మారింది. కరూర్ జిల్లా లో టీవీకే ప్రచార ర్యాలీలో జరిగిన తొక్కిసలాట దుమారం రేపుతున్న వేళ ఈ ఘటన మరింత సంచలనాలు సృష్టిస్తోంది. విల్లుపురం జిల్లాకు చెందిన అయ్యప్పన్ (51) చనిపోయే ముందు రాసిన సూసైడ్ నోట్ కలకలం రేపుతోంది.అయ్యప్పన్ (51) టీవీకే పార్టీ కార్యకర్త . ఆయన ఆదివారం తన తల్లిదండ్రులను చూసేందుకు స్వగ్రామమైన మైలంకు వెళ్లాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో గదిలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇంటికి తిరిగి వచ్చిన తల్లి మునియమ్మల్ చుట్టుపక్కల వారికి సమాచారం అందించడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అయ్యప్పన్ గదిలో సూసైడ్ నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారువిజయ్ ప్రచారం సందర్భంగా 41 మంది ప్రాణాలు కోల్పోయిన కరూర్ తొక్కిసలాటకు డీఎంకే మంత్రి కారణమని ఆ లేఖలో రాశారు 'టీవీకే చీఫ్ విజయ్ కరూర్ వచ్చినప్పుడు తగినంత పోలీసు రక్షణ లేదు. మంత్రి సెంథిల్ బాలాజీ కారణంగానే ఈ విషాదం జరిగింది. ఇందులో పోలీసుల ప్రమేయం కూడా ఉంది. మంత్రిని అరెస్టు చేసి జైల్లో పెట్టాలి' అని తన సూసైడ్ నోట్‌లో అయ్యప్పన్ పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# జీవ ఆయుధాలను ఎదుర్కొనేందుకు సైన్యం సన్నద్ధంగా ఉండాలి



**న్యూ ఢిల్లీ :** మానవులు సృష్టించిన జీవ ఆయుధాల వల్ల భవిష్యత్తులో సహజంగా లేదా ప్రమాదవశాత్తు ముప్పు పెరగొచ్చని భారతదేశ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ హెచ్చరించారు. అణ్వాయుధాల నుంచి వెలువడే రేడియో కాలుష్యంతోనూ గండం పొంచి ఉండొచ్చన్నారు. కరోనా (కొవిడ్) మహమ్మారిని ఎదుర్కొనే క్రమంలో యావత్ ప్రపంచం అనేక సవాళ్లను ఎదుర్కొందని ఆయన గుర్తు చేశారు. ఫ్యూచర్‌లో జీవ ఆయుధాల ముప్పును, అణ్వాయుధాల రేడియో కాలుష్యాన్ని ఎదుర్కొనేందుకు భారత సైనిక దళాలు రక్షణపరమైన సన్నద్ధతతో ఉండాలని పిలుపునిచ్చారు. మిలిటరీ నర్సింగ్ సర్వీస్ శత వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం దిల్లీలోని మానిక్‌షా సెంటర్‌లో నిర్వహించిన శాస్త్రీయ చర్చా కార్యక్రమం లో అనిల్ చౌహాన్ ఈ వ్యాఖ్యలు చేశారు.అణ్వస్త్రాలకూ వెరువని భారత్‌ను సిద్ధం చేద్దాం"జీవ ఆయుధాలతో దాడి జరిగినప్పుడు, అణ్వాయుధాల నుంచి రేడియో కాలుష్యం వ్యాపించినప్పుడు ఎలా స్పందించాలి ఆ రెండు రకాల ముప్పులను ఎదుర్కోవాలి వాటి వల్ల ఇన్ఫెక్షన్ బారినపడే వారికి ఎలాంటి ప్రాథమిక చికిత్స, అత్యవసర చికిత్స అందించాలి అనే సమాచారంతో నిర్దిష్టమైన చికిత్సా విధానాలను మనం ఇప్పుడే సిద్ధం చేసుకోవాలి. ఆ చికిత్సా పద్ధతులు కొంత భిన్నంగా ఉంటాయి. భవిష్యత్ అవసరాల కోసం భారత సేనలు ఇప్పటి నుంచే రెడీ అయి ఉండాలి. గతంలో ప్రధాని మోదీ చెప్పినట్టుగా అణ్వస్త్రాలకూ వెరువని భారత్‌ను సిద్ధం చేయాలి. అణ్వాయుధాల నుంచి వెలువడే రేడియోలాజికల్ కాలుష్య బాధితులకు చికిత్స ఇచ్చే పద్ధతులపైనా వైద్యులు, నర్సులకు తగిన ట్రైనింగ్ ఇవ్వాలి" అని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ తెలిపారు.'వైద్యులు, నర్సులకు తగిన శిక్షణ అందించాలి' "ఆపరేషన్ సిందూర్ ముగిసిన తర్వాత భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక విషయాన్ని క్లియర్‌గా చెప్పారు. న్యూక్లియర్ బెదిరింపులకు భారత్ భయపడదని ఆయన తేల్చి చెప్పారు. అణ్వస్త్రాల వినియోగం అనేది దాదాపు అసాధ్యం. కానీ వాటితో ఒకవేళ దాడి జరిగితే ఎదుర్కొనేందుకు సైన్యం సన్నద్ధంగా ఉండటం మంచిది. ఇది భద్రతాపరంగా ముందుచూపుతో తీసుకునే జాగ్రత్త చర్య. అణ్వాయుధాల వల్ల రేడియోలాజికల్ కాలుష్యం అలుముకుంటే, బాధితులకు ఎలాంటి చికిత్స అందించాలనే దానిపై వైద్యులు, నర్సులకు తగిన శిక్షణ అందించాలి. ఈవిధమైన ముందస్తు సన్నద్ధత ద్వారానే అణ్వస్త్ర బెదిరింపులకు వెరవకుండా ముందుకు సాగే అవకాశం కలుగుతుంది."' అనిల్ చౌహాన్, సీడీఎస్ జనరల్మిలిటరీ నర్సింగ్ సర్వీస్ 100 ఏళ్ల ప్రస్థానం'ఎన్నో క్లిష్ట సమయాల్లో మిలిటరీ నర్సింగ్ సర్వీస్‌లోని నర్సులు అంకితభావంతో విధులను నిర్వర్తించారు. 1926లో ఏర్పాటైన భారతదేశ మిలిటరీ నర్సింగ్ సర్వీస్, 100 ఏళ్ల సేవా ప్రస్థానాన్ని పూర్తి చేసుకోవడం చాలా గొప్ప విషయం. భారత సాయుధ దళాల నుంచి విడదీయలేని భాగంగా అది మారిపోయింది. యుద్ధ క్షేత్రాలు, సైనిక ఆస్పత్రులు, మానవతా మిషన్లు ఇలా ఎక్కడైనా సరే ఈ సర్వీస్‌లోని నర్సులు అందించిన సేవలు అనన్య సామాన్యం. వారి మానసిక, ఉద్వేగ సంబంధ ఆరోగ్యం దేశ సైన్యానికి చాలా ముఖ్యమైంది. భారత సైన్యంలోని విభిన్న విభాగాలను, దళాలను ఏకం చేస్తున్న ఏకైక విభాగం మిలిటరీ నర్సింగ్ సర్వీస్. ఈ సర్వీస్‌లోని సిబ్బంది తరుచుగా ఆర్మీ, నేవీ, వాయుసేనలకు బదిలీ అవుతుంటారు. భారత త్రివిధ దళాల్లో ఏకత్వాన్ని మరింత బలోపేతం దిశగా మనం అడుగులు వేయాలి' అని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ పేర్కొన్నారు.

# 26/11 దాడుల తర్వాత పాక్‌తో యుద్ధం వద్దని చెప్పిన ఆమెరికా



**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 26/11 ముంబై ఉగ్రదాడులపై కేంద్ర హోం శాఖ మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం కీలక సమాచారాన్ని వెల్లడించారు. ముంబై దాడుల అనంతరం తాను కేంద్ర హోం మంత్రిగా బాధ్యతలు తీసుకోవడం నుంచి పాక్‌పై ప్రతిదాడికి అడ్డుపడిన పరిస్థితులను ఆయన ఒక ఇంటర్వ్యూలో వివరించారు. ముంబై ఉగ్రదాడుల అనంతరం పాకిస్థాన్‌పై సైనిక చర్యకు ఆలోచించినప్పటికీ అంతర్జాతీయ ఒత్తిడులు, ముఖ్యంగా అమెరికా నుంచి వచ్చిన ఒత్తిళ్ల కారణంగా ఆ నిర్ణయం నిలిచిపోయిందని చెప్పారు. అప్పట్లో పాకిస్థాన్‌పై దాడి చేయాలని తన మనసులో ఉందని, అయితే సైనిక చర్యకు దిగరాదని యూపీఏ ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.యుద్ధం వద్దన్న అంతర్జాతీయ సమాజంముంబై ఉగ్రదాడుల్లో 175 మంది ప్రాణాలు కోల్పోయిన కొద్ది రోజులకే కేంద్ర హోం మంత్రిగా పి.చిదంబరం బాధ్యతలు చేపట్టారు. అప్పుడు ప్రపంచం అంతా యుద్ధం ప్రారంభించవద్దని చెప్పడానికి ఢిల్లీకి వస్తోందని, నాటి అమెరికా విదేశాంగ కార్యదర్శి కండోలిజా రైస్ ప్రత్యేకంగా తనను, ప్రధానిని కలిసేందుకు ఢిల్లీకి వచ్చారని చెప్పారు. యుద్ధంపై ముందుకు వెళ్లొద్దని తమను కోరారని వెల్లడించారు. పాకిస్థాన్‌కు బదులు చెప్పాలని తన మనసులో ఉందని, దీనిపై ప్రధానమంత్రి, ఇతర ముఖ్య వ్యక్తులతో చర్చించానని చెప్పారు. అయితే భౌతికంగా కాకుండా దౌత్యమార్గాలను ఉపయోగించాలని చివరికి నిర్ణయం తీసుకున్నారని చెప్పారు.బీజేపీ స్పందనచిదంబరం వ్యాఖ్యలపై బీజేపీ ప్రతినిధి షెహజాద్ పూనావాలా స్పందించారు. ముంబై దాడుల అనంతరం హోం మంత్రి బాధ్యతలు తీసుకునేందుకు తొలుత చిదంబరం నిరాకరించారని, పాకిస్థాన్‌పై మిలటరీ చర్యను ఆయన కోరుకున్నప్పటికీ ఆయనపై ఇతరులు విజయం సాధించారని అన్నారు. పాక్‌పై ప్రతీకార చర్యలను కాంగ్రెస్ సీనియర్ నేత సోనియాగాంధీ అడ్డుకున్నారా, ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అడ్డుకున్నారా అని ఆయన ప్రశ్నించారు. యూపీఏ ప్రభుత్వంపై కండోలిజా రైస్ ప్రభావం ఉన్నట్టు కనిపిస్తోందన్నారు. 2008 నవంబర్ 8న ఏంజరి గిందంటే. 2008 నవంబర్ 8న ఉగ్రవాద సంస్థ లష్కరే తొయిబా కు చెందిన 10 మంది పాక్ ఉగ్రవాదులు ముంబైలోని పలు కీలక ప్రాంతాల్లో ఏకకాలంగా దాడులకు దిగారు. ఛత్రపతి శివా జీ మహారాజ్ రైల్వే స్టేషన్, ఒబెరాయ్ ట్రిడెంట్, తాజ్ మహల్ ప్యాలెస్ అండ్ టవర్ హోటల్, కామా ఆసుపత్రి, నారిమన్ హౌస్‌లపై విరుచుకుపడ్డారు. ఈ దాడుల్లో 175 మంది ప్రాణాలు కోల్పోగా, 308 మంది గాయపడ్డారు. లష్కరే ఉగ్రవాది అజ్మల్ ముంబై పోలీసులకు పట్టుబడగా, 2012లో అతన్ని ఉరితీశారు.

# కరూర్ దుర్ఘటనలో తప్పులున్నాయి


**- కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం**





**చెన్నై:** కరూర్ దుర్ఘటనలో అన్నివైపులా తప్పులు జరిగాయని కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్రమాజీ ఆర్థికమంత్రి పి.చిదంబరం అభిప్రాయపడ్డారు.శనివారం సాయం త్రం కరూర్‌లో తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్ పర్యటనలో ఊహించని విధంగా జరిగిన తొక్కిసలాటలో 41 మంది మృతిచెందగా, మరో 50 మందికి పైగా గాయపడ్డారు. కొత్తగా రాజకీయాల్లోకి ప్రవేశించిన విజయ్ సభలో జరిగిన ఈ దుర్ఘటనపై స్పందించిన కాంగ్రెస్ నేత చిదంబరం సోమవారం తన ఎక్స్‌పేజీలో ఈ మేరకు పోస్టు చేశారు.కరూర్‌దుర్ఘటనలో 17 మంది పురుషులు, 15 మంది మహిళలు, 9 మంది చిన్నారులు మృతిచెందడం, మరికొంత మంది గాయపడడం తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని దైవాన్ని ప్రార్థిస్తున్నానన్నారు. సోషల్ మీడియాలో ప్రసారమైన కథనాలు చూసిన అనంతరం కరూర్‌లో అన్ని వైపులా తప్పులున్నట్లు తనకు స్పష్టమవుతోందన్నారు.ఈ అభిప్రాయాన్నే తమిళనాడు ప్రభుత్వ కార్యదర్శికి ఫోన్ చేసి కొన్ని సలహాలిచ్చానని, వాటిని పరిశీలించి నిర్ణయంతీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. కరూర్ వ్యవహారంలో ప్రభుత్వ ఆచితూచి అడుగులు వేయాలని రాజకీయ పార్టీలు నిబంధనలకు లోబడి బహిరంగ సభలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తే భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కావని చిదంబరం సూచించారు.

# పాకిస్తాన్‌లో హిందూ పండుగలు ఇలా చేస్తారా



**పాకిస్తాన్:** పాకిస్తాన్‌కు సంబంధించిన అనేక వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంటాయి. అయితే పాక్‌లో హిందూ పండుగలకు సంబంధించిన వీడియోలు నెటిజన్లను తెగ ఆకట్టుకుంటుంటాయి. పాక్‌లో హిందూ పండుగలు జరగవేమో అని చాలా మంది అనుకుంటారు. కానీ అక్కడ ఉండే హిందువులు.. ప్రతి పండుగను ఘనంగా జరుపుకొంటారనే విషయం ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయ్యే వీడియోల ద్వారా అంతా కళ్లారా చూస్తున్నారు. పాకిస్తాన్‌లో వినాయక చవితి ఉత్సవాలు, ఊరేగింపు తదితరాలకు సంబంధించిన వీడియోలు తెగ వైరల్ అయిన విషయం తెలిసిందే. తాజాగా, ఇలాంటి పాక్‌లో దసరా ఉత్సవాలకు సంబంధించిన వీడియో ఒకటి నెట్టింట చక్కర్లు కొడుతోంది.సోషల్ మీడియాలో ఓ వీడియో తెగ వైరల్ అవుతోంది. పాకిస్తాన్ కరాచీలోని నారాయణ్‌పురా ప్రాంతంలో ఈ ఉత్సవాలు జరిగినట్లు తెలుస్తోంది. దసరా ఉత్సవాలు మన దేశంలో మాత్రమే చేసుకుంటారని అంతా అనుకుంటూ ఉంటారు. కానీ మన బద్ధ శత్రువైన పాకిస్తాన్‌లోకూడా దసరా ఉత్సవాలను ఘనంగా చేసుకుంటారనే విషయం.. తాజాగా వైరల్ అవుతున్న వీడియో స్పష్టం చేస్తోంది. నారాయణ్‌పురాలో గుజరాతీలు ఎక్కువగా ఉండడంతో ప్రతి ఏడాదీ హిందూ పండుగనలు ఘనంగా నిర్వహిస్తుంటారు.ఈ వీడియోలో దసరా సందర్భంగా పాకిస్తాన్‌లో ప్రత్యేక వేదిక తయారు చేసి, అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. అలాగే శివుడు, గణపతి తదితర దేవుళ్ల వేషధారణలో కొందరు భక్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మరోవైపు డీజే లైట్ల వెలుతురులో మహిళలు, యువతులు డాన్స్‌లు చేస్తూ సందడి చేశారు. ఈ ఉత్సవాలను భక్తులు అధిక సంఖ్యలో హాజరవడం.. అక్కడ హిందూ జనాభాను గుర్తు చేస్తోంది.ఇలా పాకిస్తాన్‌లో కూడా దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించడంపై నెటిజన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. 'వావ్.. చాలా అద్భుతంగా ఉంది'.. అంటూ కొందరు, 'భాతరదేశంలో కంటే పాక్‌లో ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి'.. అంటూ మరికొందరు, వివిధ రకాల ఎమోజీలతో ఇంకొందరు కామెంట్లు చేస్తున్నారు. ఈ వీడియో ప్రస్తుతం 50 వేలకు పైగా లైక్‌లు, 9.76 లక్షలకు పైగా వ్యూస్‌ను సొంతం చేసుకుంది.

# ఢిల్లీలో భారీ వర్షం, ట్రాఫిక్ ఇబ్బందులు విమాన సర్వీసులపై ప్రభావం



**ఢిల్లీ :**దేశ రాజధాని ఢిల్లీ ప్రాంతంలో మంగళవారం ఉదయం భారీ వర్షం కురిసింది. ఈ వర్షం ఉక్కపోత నుంచి కొంత ఉపశమనం కలిగించినప్పటికీ, పండుగ సీజన్‌లో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు, విమాన సేవల్లో అంతరాయం వంటి సమస్యలను తెచ్చిపెట్టింది. ఢిల్లీతో పాటు నోయిడా, గాజియాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో కూడా భారీ వర్షం కురిసింది. గాలులతో కూడిన ఈ వర్షం రాజధానిలో ఒక్కసారిగా వాతావరణాన్ని చల్లబరిచింది.వాతావరణ సూచన ఏంటిభారత వాతావరణ శాఖ () సూచనల ప్రకారం ఢిల్లీ ఈ రోజంతా తేలికపాటి వర్షం కొనసాగే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఢిల్లీ, గురుగ్రామ్‌లో మధ్యాహ్నం 2:55 వరకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేయగా, నోయిడా, గాజియాబాద్‌లో ఎల్లో అలర్ట్ అమల్లో ఉంది. కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది.

# పోలీసులా మజాకా మాకే బిల్లు ఇస్తావా అంటూ



**బెంగళూరు:** భోజనం చేశాం.. అయితే మాకే బిల్లు ఇస్తావా..అంటూ పోలీసులు ఓ మాజీ సైనికుడిపై విరుచుకు పడ్డారు. ధారవాడలో హోటల్ నిర్వహిస్తున్న మాజీ సైనికుడిని పోలీసులు చితకబాదిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. ఆదివారం రాత్రి 11గంటలకు సప్తపుర లే అవుట్ వివేకానంద సర్కిల్‌లో పోలీసులు భోజనం చేసేందుకు వెళ్లారు. ఏఎస్సై, నలుగురు కానిస్టేబుళ్లు భోజనం ముగించారు. బిల్లు ఇచ్చేందుకు వెళ్లగా పోలీసులు మాకే బిల్లు ఇస్తావా...? ఇంతరాత్రి దాకా ఎందుకు హోటల్ పెట్టావు..? అంటూ గొడవ చేశారు.భోజనం చేసినందుకే బిల్లు అడుగుతున్నా అని మాజీ సైనికుడు రామప్ప నిప్పాణి వాదించగా మరింత ఆగ్రహంతో ఏఎస్సైతోపాటు పోలీసులు ఒక్కసారిగా హెల్మెట్‌తోపాటు లాఠీలతో చితకబాదారు. మెస్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు. తీవ్రగాయాలపాలైన రామప్ప నిప్పాణి కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ధారవాడ జిల్లా ఉక్కలి గ్రామానికి చెందిన మాజీ సైనికుడు రామప్ప నిప్పాణి హోటల్ నిర్వహిస్తున్నారు.కొంతకాలంగా భార్యతోకలసి సైనిక్ మెస్ అండ్ హోటల్ పేరిట వ్యాపారమే జీవనంగా కొనసాగిస్తున్నారు. ఇదే విషయమై ఆయన భార్య మీడియాతో మాట్లాడుతూ తన భర్తను తన ఎదురుగానే ఐదుగురు పోలీసులు కలసి తీవ్రంగా కొట్టారన్నారు. తనను నోటికి వచ్చినట్టు దూషించి అవమానం చేశారన్నారు. తమ కుటుంబానికి న్యాయం చేయాలని వేడుకున్నారు. ధారవాడ ఉపనగర్‌కు చెందిన పోలీసులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

# విజయ్ మల్హోత్రాకు ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ నివాళి



**ఢిల్లీ :**బీజేపీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీ విజయ్ కుమార్ మల్హోత్రా మృతికి ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ సంతాపం తెలియజేశారు. మంగళవారం మధ్యాహ్నం మల్హోత్రా నివాసానికి వెళ్లి, ఆయన పార్థివదేహాన్ని సందర్శించి, నివాళులు అర్పించారు. ఆయన భౌతికకాయం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. 94 ఏండ్ల విజయ్ మల్హోత్రా గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఢిల్లీ ఎయిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన మంగళవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలుసుకున్న పలువురు బీజేపీ నేతలు, రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తంచేస్తున్నారు. విజయ్ కుమార్ మల్హోత్రా.. ఐదుసార్లు ఎంపీగా, రెండుసార్లు ఢిల్లీ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఢిల్లీ లో పార్టీ బలోపేతం కోసం ఎంతో కృషి చేశారురెండుసార్లు ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడిగా కూడా ఆయన పనిచేశారు. మల్హోత్ర మృతికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు కేంద్ర మంత్రులు సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పార్టీ కోసం మల్హోత్ర చేసిన సేవలను పలువురు గుర్తుచేసుకున్నారు.

# ఆ స్వామిజీ ఫోన్‌లో అమ్మాయిల ప్రొఫైల్ పిక్స్, చాటింగ్ స్క్రీన్‌షాట్స్



**న్యూఢిల్లీ:** ప్రైవేటు కాలేజీ విద్యార్థినిలను వేధించిన కేసులో చైతన్యానంద సరస్వతిస్వామీజీని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. 17 మంది అమ్మాయిలను లైంగికంగా వేధించినట్లు ఆ బాబాపై ఆరోపణలు ఉన్నాయి. 62 ఏళ్ల సరస్వతీ స్వామిజీ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పలువురు అమ్మాయిలతో అతను ఛాటింగ్ చేసినట్లు ఆ ఫోన్‌లో ఉన్నది. తప్పుడు వాగ్ధానాలు చేస్తూ ఆ అమ్మాయిలను లోబర్చుకునే ప్రయత్నం చేసినట్లు ఆ మెసేజ్‌ల ద్వారా తెలుస్తోంది.స్వామిజీ ఫోన్‌లో ఆడవాళ్లకు చెందిన చాలా ఫోటోలు ఉన్నాయి. అనేక మంది మహిళల డీపీ పిక్స్‌కు చెందిన స్క్రీన్‌షాట్స్ కూడా ఉన్నాయని పోలీసులు చెప్పారు. ఓ ప్రముఖ ఆశ్రమానికి చెందిన కాలేజీలో డైరెక్టర్‌గా ఉంటున్న ఆ స్వామిజీ అక్కడ చదువుకుంటున్న అమ్మాయిలను వేధించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే సరస్వతీ స్వామిజీ విచారణకు సహకరించడం లేదని, దర్యాప్తుదారుల్ని తప్పుదోవ పట్టిస్తున్నట్లు పోలీసులు చెప్పారు.ఆ స్వామిజీతో కలిసి పనిచేసిన ఇద్దరు మహిళా ఉద్యోగులను కూడా పోలీసులు విచారిస్తున్నారు. సోమవారం విచారణలో భాగంగా ఆయన్ను క్యాంపస్‌కు తీసుకెళ్లారు. కొన్ని రోజులుగా పరారీలో ఉన్న ఆ స్వామిజీని ఆగ్రాలోని ఓ హోటల్‌లో అదుపులోకి తీసుకున్నారు.



# పాకిస్థాన్ ఆటగాళ్లు స్లెడ్జింగ్‌కు పాల్పడ్డారు

● తిలక్ వర్మ సంచలన వ్యాఖ్యలు

ఆసియా కప్ ఫైనల్‌లో పాకిస్థాన్‌పై యుద్ధం చేసి.. భారత జట్టుకు ట్రోఫీ అందించిన తెలంగాణ పోరడు.. క్రికెటర్ తిలక్ వర్మ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆసియా కప్ ఫైన్ మ్యాచ్‌లో పాకిస్థాన్ ఆటగాళ్లు స్లెడ్జింగ్‌కు పాల్పడ్డారని తెలిపారు. ఆట సమయంలో పాకిస్థాన్ ఆటగాళ్లు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని.. అయినా కూడా వాటిని పట్టించుకోకుండా తాను బ్యాట్‌తో సమాధానం చెప్పినట్లు తిలక్ వర్మ వివరించారు.ఆసియా కప్ ముగిసిన అనంతరం సోమవారం సాయంత్రం దుబాయి నుంచి హైదరాబాద్ వచ్చిన తిలక్ వర్మ మంగళవారం తన కోచింగ్ సెంటర్‌ను సందర్శించాడు. హైదరాబాద్‌లోని చందానగర్‌లో ఉన్న లేగాల స్పోర్ట్స్ అకాడమీకి చేరుకుని సందడి చేశారు. ఈ సందర్భంగా తన కోచ్ సలీమ్‌తో ఆప్యాయంగా మాట్లాడారు. ఈ క్రమంలోనే అక్కడ శిక్షణ పొందుతున్న భావి క్రికెటర్లతో తిలక్ వర్మ మాట్లాడాడు. అనంతరం మీడియా సమావేశంలో క్రికెటర్ తిలక్ వర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. 'దేశాన్ని గెలిపించాలనే లక్ష్యంతోనే ఆడా. భారత్‌ను గెలిపించడమే లక్ష్యంగా పెట్టుకుని పాకిస్థాన్‌పై ఆడా. మ్యాచ్‌ను గెలిపించి తీరాలనే పట్టుదలతో ఆడా' అని తిలక్ వర్మ తెలిపాడు. విరాట్ కోహ్లీ నాకు ఎంతో స్ఫూర్తినిచ్చారని.. కోహ్లీతో తనను పోల్చడం గర్వంగా అనిపిస్తోందని ప్రకటించాడు. భారత జట్టులో అద్భుతమైన బౌలర్లు ఉన్నారని.. ఆసియాకప్ ఫైనల్‌లో గెలవడం ఆనందంగా ఉందని చెప్పాడు. తన కళ్ల ముందు దేశమే కనిపించిందని తెలిపాడు.'ప్రతి మ్యాచ్‌లో వ్యూహాలు మార్చుకుంటూ గెలుపు కోసం కృషి చేశాం. అందరం సమష్టిగా కష్టపడ్డాం. చాలా ఒత్తిడిలోనే నేను బ్యాటింగ్ చేశా. దేశాన్ని గెలిపించాలన్న లక్ష్యంతోనే ఆడాను' అని హైదరాబాద్ క్రికెటర్ తిలక్ వర్మ వివరించారు. పాకిస్థాన్ క్రికెటర్లు మ్యాచ్ సందర్భంగా స్లెడ్జింగ్‌కు పాల్పడ్డా కూడా.. ఉద్రేకానికి.. కోపానికి గురికాకుండా వారికి బ్యాట్‌తోనే సమాధానం ఇచ్చినట్లు తిలక్ వర్మ వెల్లడించారు.

# టీమ్‌ఇండియాకు బీసీసీఐ బెస్ట్ విషెస్!



రానున్న మరికొన్ని గంటల్లోనే మహిళల వన్డే వరల్డ్ కప్ ప్రారంభం కానుంది. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు గువాహటిలో భారత్, శ్రీలంక జట్లు మ్యాచ్ ఆడనున్నాయి. ఈనేపథ్యంలో టీమ్ ఇండియాను ప్రశంసిస్తూ బీసీసీఐ ఒక వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసింది. దానికి 'కలతోనే అన్నీ మొదలవుతాయి' అనే క్యాప్షన్ అటాచ్ చేసి విడుదల చేసింది. 2 నిమిషాల 21 సెకన్ల డ్యూరేషన్ ఉన్న ఈ వీడియో టీమ్‌ఇండియా ఫ్యాన్స్‌కు ఆకట్టుకునేలా రూపొందించారు. జట్టు సభ్యుల అరుదైన చైల్డ్ హుడ్ ఫొటోలనూ పొందుపరిచారు. దేశం కోసం వారు చేసిన, చేస్తున్న త్యాగాల గురించి తెలియజేశారు. టీమ్‌ఇండియాకు ప్రాతినిధ్యం వహించడం ఎంత పెద్ద కలో తెలిపారు. భారత జట్టు కేవలం 11 మంది ఆటగాళ్లు మాత్రమే కాదు కోట్లాది మంది అభిమానుల కలల ప్రతిరూపం. బీసీసీఐ షేర్ చేసిన తాజా వీడియోలో ఇదే విషయాన్ని టీమ్‌ఇండియా సభ్యులు హృదయపూర్వకంగా పంచుకున్నారు. ఈ వీడియో సోషల్ మీడియాలోకి రాగానే అభిమానులు రియాక్ట్ అవుతున్నారు. కామెంట్స్‌లో భారత్‌కు అండగా నిలుస్తూ తమ ప్రేమను వ్యక్తం చేస్తున్నారు. ఈ టోర్నీకి భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తోంది. ఈ టోర్నీలో భారత మహిళలు పాక్ జట్టుతో తలపడనున్నారు. దీంతో మరోసారి ఇండోపాక్ మ్యాచ్ చూసే అవకాశం దక్కనుంది. మరి ఈ మ్యాచ్ ఎప్పుడు ఎక్కడ జరగనుందో తెలుసుకుందాం! భారత్- శ్రీలంక మ్యాచ్‌తోనే ఈ టోర్నీకి తెర లేవనుంది. సెప్టెంబర్ 30 గువాహటి వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. ఆ తర్వాత రెండో మ్యాచ్‌లోనే పాకిస్థాన్‌తో పోరు ఉండనుంది. అక్టోబర్ 05న ఈ హై వోల్టేజ్ మ్యాచ్ ఉండనుంది. ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ఈ మ్యాచ్ శ్రీలంక రాజధాని కొలంబో వేదికగా జరగనుంది. మధ్యాహ్నం 3.00 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. అంటే మరో 5 రోజుల్లోనే పాక్‌తో మ్యాచ్ ఉండనుంది. ఆపరేషన్ సిందూర్ అనంతరం పరిణామాలు, రీసెంట్‌గా ఆసియా కప్‌లో కాంట్రవర్సీ నేపథ్యంలో అమ్మాయిల మ్యాచ్‌పై కూడా ఆసక్తి పెరిగింది. ఈ మ్యాచ్ కోసం అభిమానులు ఆత్రుతగా ఎదురుచూస్తు న్నారు. కాగా, ఆసియా కప్‌లో పాక్ ప్లేయర్లకు టీమ్‌ఇ ండియా ఆటగాళ్లు షేక్‌హ్యాండ్ ఇవ్వని నేపథ్యంలో అమ్మాయిలు కూడా ఇదే ఫాలో అవుతారా అనే ఆసక్తి పెరిగింది. లేదా షేక్‌హ్యాండ్ ఇస్తారా అనేది చూడాల్సి ఉండాలి. ఏదేమైనా రెండు వారాల వ్యవధిలో మూడు సార్లు పాక్‌తో మ్యాచ్ తర్వాత అమ్మాయిల మ్యాచ్

# వైభవ్ సూర్యవంశీ బీభత్సమైన ప్రదర్శన

వైభవ్ సూర్యవంశీ స్ట్రాంగ్ ఎటాక్ తర్వాత ఆస్ట్రేలియా మళ్ళీ కన్నీళ్లు పెట్టుకుంటుంది. సరిగ్గా ఒక సంవత్సరం తర్వాత, ఒక భారీ అవకాశం వచ్చింది. అదే జట్టు, అదే ఫార్మాట్, అదే తేదీ. కాబట్టి, అక్టోబర్ 1, 2024న చేసినట్లుగానే వైభవ్ సూర్యవంశీ అద్భుతమైన సెంచరీ సాధిస్తాడా అతను మరోసారి కొత్త ప్రపంచ రికార్డును సృష్టిస్తాడా ఏడాది క్రితం చెన్నైలో ఆస్ట్రేలియాతో జరిగిన మల్టీ-డే మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ బ్రిస్బేన్‌లో కూడా మెరుస్తాడా లేదా అనేది చూడాలి. ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి, ముందుగా, వైభవ్ సూర్యవంశీ ఒక సంవత్సరం క్రితం అక్టోబర్ 1, 2024న ఆస్ట్రేలియన్ అండర్-19 జట్టుపై ఏమి చేశాడో తెలుసుకుందాం. ఆ మ్యాచ్ వైభవ్ సూర్యవంశీకి చాలా ప్రత్యేకమైనది. ఎందుకంటే, ఇది అండర్-19 మల్టీ-డే ఫార్మాట్‌లో అతని అరంగేట్రం. కానీ, వైభవ్ తన అరంగేట్రంలో భారీ ప్రభావాన్ని చూపించి ఆశ్చర్యపరిచాడు. చెన్నై మైదానంలో ఆస్ట్రేలియన్ బౌలర్లను ఓడించి, అతను కేవలం 58 బంతుల్లో 14 ఫోర్లు, 4 సిక్సర్లతో మొత్తం 18 సిక్సర్లు, ఫోర్లతో అద్భుతమైన సెంచరీని సాధించాడు. అక్టోబర్ 1, 2024న ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ 62 బంతుల్లో 104 పరుగులు చేశాడు. ఆ ఇన్నింగ్స్‌తో అతను ప్రపంచ రికార్డును కూడా సృష్టించాడు. అంతర్జాతీయ యూత్ టెస్ట్ మ్యాచ్ లో సెంచరీ చేసిన ప్రపంచంలోనే అతి పిన్న వయస్కుడైన బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే, వైభవ్ సూర్యవంశీ ఒక సంవత్సరం తర్వాత, అక్టోబర్ 1, 2025న ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో జరిగే యూత్ టెస్ట్ మ్యాచ్‌లో ఏమి చేస్తాడు అతను ఏ రికార్డును సృష్టిస్తాడు ఒకే తేడా ఏమిటంటే, ఈసారి ఆస్ట్రేలియాపై గడ్డపై ఆడనున్నాడు. సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 3 వరకు బ్రిస్బేన్‌లో భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా అండర్-19 జట్ల మధ్య మొట్టమొదటి మల్టీ-డే మ్యాచ్ జరుగుతోంది. మ్యాచ్ మొదటి రోజున, ఆస్ట్రేలియా ముందుగా బ్యాటింగ్ చేసి 243 పరుగులు చేసింది. దీంతో, మొదటి రోజు ఆట ముగిసింది. ఇప్పుడు, అక్టోబర్ 1, 2025న, భారత అండర్-19 జట్టు తమ మొదటి ఇన్నింగ్స్ కోసం మైదానంలోకి అడుగుపెట్టినప్పుడు, అందరి దృష్టి వైభవ్ సూర్యవంశీపై ఉంటుంది.



# రౌఫ్ చెత్త బౌలింగ్ కారణంగానే టీమిండియా విజయం

- టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్

పాకిస్థాన్ పేసర్ హరిస్ రౌఫ్‌పై టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ సెటైర్లు పేల్చాడు. తిలక్ వర్మ, భారత జట్టు అద్భుత ప్రదర్శన కంటే హరిస్ రౌఫ్ చెత్త బౌలింగ్ కారణంగానే టీమిండియా విజయం సాధించిందని విమర్శలు గుప్పించాడు. ఇందుకు హరిస్ రౌఫ్‌కు అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా కృతజ్ఞతలు కూడా చెప్పాడు. ఈ మ్యాచ్‌లో 3.4 ఓవర్లు వేసిన హరిస్ రౌఫ్ 50 పరుగులు సమర్పించుకున్నాడు. మిగతా బౌలర్లంతా కలిసి 100 పరుగులిస్తే అతనొక్కడే 50 పరుగులు ఇచ్చుకోవడం పాకిస్థాన్ విజయవకాశాలను దెబ్బతీసింది. ఈ మ్యాచ్‌పై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన అశ్విన్.. తిలక్ వర్మతో వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్‌లపై ప్రశంసల జల్లు కురిపించాడు. 'తిలక్ వర్మ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. కఠిన సమయంలో తీవ్ర ఒత్తిడిని తట్టుకొని అతను చక్కగా రాణించాడు. మేం చాలా తేలిగ్గా మ్యాచ్ గెలిచాం. ఇందుకు హరిస్ రౌఫ్‌కు థ్యాంక్స్ చెప్పాలి. తిలక్ వర్మ స్పిన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. స్వీప్ షాట్స్ బాగా ఆడాడు. బంతిని గాల్లోకి లేపకుండా నేల మీదుగానే కొట్టి పరుగులు రాబట్టాడు. పిచ్‌కు తగ్గట్లుగా చాలా తెలివిగా బ్యాటింగ్ చేశాడు. ముఖ్యంగా అతని షాట్ల ఎంపిక అద్భుతం. హరిస్ రౌఫ్ వేసిన ఆఖరి ఓవర్‌లో తిలక్ వర్మ కొట్టిన సిక్స్ అంత తేలిక కాదు. ఆ షాట్ ఆడటం చాలా కష్టం. స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ అద్భుతంగా బౌలింగ్ చేశారు. వారి వల్లే భారత్ ఈ మ్యాచ్‌పై పట్టు సాధించింది. ఫర్హాన్, ఫకార్ జమాన్ పాకిస్థాన్‌కు మంచి ఆరంభాన్ని ఇచ్చారు. అయితే ఆ తర్వాతి బ్యాటర్లు దాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయారు. పాకిస్థాన్, శ్రీలంక జట్లకు ఉన్న తేడా ఇదే. శ్రీలంక బ్యాటర్లు భారత స్పిన్నర్లను అద్భుతంగా ఎదుర్కొన్నారు. పాక్ బ్యాటర్లతో పోల్చితే వారి షాట్ల ఎంపిక కూడా బాగుంది.'



# వెస్టిండీస్‌తో తొలి టెస్ట్ ఆడే భారత తుది జట్టు ప్రకటన

● కరుణ్ నాయర్, అభిమన్యు ఈశ్వరన్‌కు చోటు

ఆసియా కప్ 2025లో విజేతగా నిలిచిన టీమిండియా 4 రోజుల వ్యవధిలోనే సుదీర్ఘ ఫార్మాట్ ఆడనుంది. సొంతగడ్డపై వెస్టిండీస్‌తో జరిగే రెండు టెస్టుల సిరీస్‌లో బరిలోకి దిగనుంది. అక్టోబర్ 2( గురువారం) దసరా రోజున అహ్మదాబాద్ వేదికగా తొలి టెస్ట్ ప్రారంభం కానుంది. ఇప్పటికే ఈ సిరీస్ కోసం 15 మంది సభ్యులతో కూడిన జట్టును భారత సెలెక్షన్ కమిటీ ప్రకటించింది. ఇంగ్లండ్ పర్యటనలో ఆడిన కరుణ్ నాయర్, అభిమన్యు ఈశ్వరన్, ఆకాష్ దీప్, రిషభ్ పంత్‌లపై వేటు పడింది. గాయాల కారణంగా రిషభ్ పంత్, ఆకాస్ దీప్ ఈ సిరీస్‌లకు దూరంగా కాగా.. పేలవ ప్రదర్శనతో కరుణ్ నాయర్, అభిమన్యు ఈశ్వరన్ చోటు కోల్పోయారు. భారత్-ఏ తరఫున అద్భుత ప్రదర్శన కనబర్చిన ఆర్‌సీబీ బ్యాటర్ దేవదత్ పడిక్కల్, స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్, బ్యాకప్ వికెట్ కీపర్గా నారయణ్ జగదీషన్ ఈ టెస్ట్ టీమ్‌లో చోటు దక్కించుకున్నారు. ఇంగ్లండ్ గడ్డపై నిరాశపర్చిన సాయి సుదర్శన్ తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. టెస్ట్ క్రికెట్‌కు స్వల్ప విరామం ప్రకటించడంతో శ్రేయస్ అయ్యర్ అవకాశాన్ని అందుకోలేకపోయాడు. గాయం కారణంగా సర్ఫరాజ్ ఖాన్ కూడా భారత జట్టులోకి రీఎంట్రీ ఇవ్వలేకపోయాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా జరిగే ఈ సిరీస్ గెలవడం టీమిండియాకు కీలకం. ఈ క్రమంలోనే టీమిండియా కాంబినేషన్ ఎలా ఉండబోతుందనేది చర్చనీయాంశంగా మారింది. ఓపెనర్లుగా యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ బరిలోకి దిగనుండగా.. మూడో స్థానంలో సాయి సుదర్శన్ ఆడనున్నాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేయనుండగా.. ఐదో స్థానంలో దేవదత్ పడిక్కల్, నితీష్ కుమార్ రెడ్డిలో ఒకరికి చోటు దక్కనుంది. బౌలింగ్ ఆప్షన్ కావాలనుకుంటే నితీష్‌కు చోటు దక్కుతుంది. లేదంటే దేవదత్ పడిక్కల్ బరిలోకి దిగుతాడు. వికెట్ కీపర్‌గా ధ్రువ్ జురెల్ బరిలోకి దిగనుండగా.. స్పిన్ ఆల్‌రౌండర్లుగా రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ ఆడనున్నారు. అయితే సుందర్‌కు లోకల్ బాయ్ అక్షర్ పటేల్ నుంచి పోటీ ఎదురవ్వనుంది. అహ్మదాబాద్ అతని హోమ్ గ్రౌండ్. ఈ కోణంలో ఆలోచిస్తే అతనికే అవకాశం దక్కుతుంది. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ ఆడనుండగా.. పేసర్లుగా మహమ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా బరిలోకి దిగుతారు. భారత పిచ్‌లు సహజంగానే స్పిన్‌కు అనుకూలిస్తాయి. కాబట్టి టీమిండియ ముగ్గురు స్పిన్నర్లు, ఇద్దరు పేసర్లతో బరిలోకి దిగనుంది.వెస్టిండీస్‌తో తొలి టెస్ట్‌కు భారత తుది జట్టు(అంచనా)యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్(కెప్టెన్), దేవదత్ పడిక్కల్/నితీష్ కుమార్ రెడ్డి, ధ్రువ్ జురెల్(కీపర్), రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్/అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రావెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్‌కు ఎంపికైన భారత జట్టుయశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్(కెప్టెన్), దేవదత్ పడిక్కల్, నితీష్ కుమార్ రెడ్డి, ధ్రువ్ జురెల్(కీపర్),

# అమ్మకానికి ఆర్సీబీ ఫ్రాంచైజీ

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న జట్లలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ ఒకటి. ఆర్సీబీ జట్టుకు కోట్లలో అభిమానులు ఉన్నారు. ఐపీఎల్‌లో సుదీర్ఘ నిరీక్షణకు తెర దించతూ, ఆ ఏడాదే ఆర్సీబీ టోర్నీలో ఛాంపియన్‌గా నిలిచింది. యంగ్ కెప్టెన్ రజత్ పాటిదార్ నాయకత్వంలో ట్రోఫీని ముద్దాడింది.అయితే గెలుపు సంబరం ఆర్సీబీకి ఎన్నో రోజులో నిలువలేదు. జూన్ 4 విక్టరీ సెలబ్రేషన్స్ సందర్భంగా బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట జరిగి 11 మంది మృతిచెందారు. ఇది క్రీడాలోకాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. దీంతో ఇది వివాదస్పదమైంది. ఈ నేపథ్యంలో తాజాగా ఐపీఎల్ మాజీ ఛైర్మన్ లలిత్ కుమార్ మోదీ ట్వీట్ సంచనలం సృష్టిస్తోంది. ఆర్సీబీ జట్టు అమ్మకానికి ఉందని అర్థం వచ్చేలా ఆయన ట్వీట్ చేశారు.'ఐపీఎల్ ఫ్రాంచైజీల్లో ఒకటైన ఆర్సీబీని అమ్ముతున్నారని గతంలోనే ఎన్నో వార్తలు వచ్చాయి. కానీ వాటిని మేనేజ్‌మెంట్ కొట్టిపారేసింది. కానీ ఇప్పుడు జట్టను విక్రయించాలని మేనేజ్‌మెంట్ డిసైడ్ అయిపోయింది. దానికి కావాల్సిన డాక్యుమెంట్ల ప్రక్రియ కూడా పూర్తి అయ్యింది. గతసీజన్‌లో ఛాంపియన్‌గా నిలవడం, భారీ ఫ్యాన్ ఫాలో యింగ్ ఉండడం ఇలా అన్ని విభాగాల్లో ఆర్సీబీ చాలా బలంగా ఉంది. అందుకే గ్లోబల్ లెవెల్‌లో పెట్టుబడులు పెట్టాలనుకునేవారికి ఇంతకంటే మంచి అవకాశం ఉండదు"ఎవరైతే ఈ ప్రాంచైజీ దక్కించుకుంటారో వారికి గుడ్ లక్. ఈ జట్టు వ్యాల్యువేషన్ రికార్డ్ స్థాయిలో ఉంటుందని పక్కా నమ్మకంగా ఉంది. ఐపీఎల్ టోర్నీ గ్లోబల్ లెవెల్‌లో ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో దీని విలువే చెబుతు ంది. ఆర్సీబీ నిర్ణయించే ధర ఐపీఎల్‌లో అన్ని జట్లకు ఒక కొత్త బెంచ్‌మార్క్ క్రియేట్ చేస్తుంది. ఫ్రాంచైజీని దక్కించుకోవడంలో సిటిబ్యాంక్ ఆసక్తి చూపిస్తుం దని నేను అనుకుంటున్నాను. అందరికి గుడ్ లక్' అని లలిత్ మోదీ సుదీర్ఘంగా రాసుకొచ్చారు.ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది నిజమా అని నెటిజన్లు, ఫ్యాన్స్ కన్‌ఫ్యూజన్‌లో చిక్కుకుపోయింది. అయితే దీనిపై ఆర్సీబీ ఫ్రాంచైజీ నుంచి ఎలాంటి స్పందన కానీ, అధికారిక ప్రకటనగానీ రాలేదు. ఒకవేళ లలిత్ మోదీ పోస్ట్ నిజమైతే వచ్చే సీజన్‌లోపు ఆర్సీబీ ఓనర్లు మారడం పక్కా! చూడాలి మరి.కాగా, ఆర్సీబీ ప్రస్తుత విలువ భారీగానే ఉంటుంది. ఐపీఎల్‌లో అత్యంత విలువైన ఫ్రాంచైజీల్లో ఆర్సీబీ ఒకటి. 2025 సీజన్‌లో ఛాంపియన్‌గా నిలవడంతో విలువ మరింత పెరిగింది.



## 'ఓజీ' కోసం కలిసిన మెగా కుటుంబం..

# స్పెషల్ షోలో పండగ వాతావరణం



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా వచ్చిన 'ఓజీ' చిత్రం బాక్సాఫీస్ వద్ద విజయాన్ని అందుకుంది. ఈ సక్సెస్‌ను పురస్కరించుకుని మెగా కుటుంబం అంతా ఒక్కచోట చేరి సందడి చేసింది. సోమవారం సాయంత్రం హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో ఈ చిత్రం ప్రత్యేక ప్రదర్శనను ఏర్పాటు చేయగా, మెగా హీరోల రాకతో అక్కడ పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవి తన అర్ధాంగి సురేఖతో కలిసి హాజరయ్యారు. వారితో పాటు పవన్ కల్యాణ్, రామ్ చరణ్, వరుణ్ తేజ్, సాయి దుర్గ తేజ్, పంజా వైష్ణవ్ తేజ్ కూడా సినిమా చూశారు. ముఖ్యంగా పవన్ కుమారుడు అకీరా నందన్, కుమార్తె ఆద్య కూడా తండ్రి సినిమాను కుటుంబ సభ్యులతో కలిసి వీక్షించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.


సినిమా పూర్తయిన తర్వాత మెగాస్టార్ చిరంజీవి, రామ్ చరణ్ చిత్ర బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. దర్శకుడు సుజీత్, సంగీత దర్శకుడు తమన్‌లను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్‌తో పాటు నటులు అడివి శేష్, రాహుల్ రవీంద్రన్ కూడా పాల్గొన్నారు. ప్రస్తుతం ఈ స్పెషల్ షోకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉన్నాయి. ముఖ్యంగా చిరంజీవి, పవన్, రామ్ చరణ్ కలిసి నవ్వుతూ మాట్లాడుకుంటున్న దృశ్యాలు అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సుజీత్ దర్శకత్వంలో వచ్చిన ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామా ఇప్పటికే ప్రేక్షకుల నుంచి మంచి స్పందన అందుకుంటుండగా, ఇప్పుడు మెగా ఫ్యామిలీ సెలబ్రేషన్స్ సినిమాకు మరింత బజ్‌ను తీసుకొచ్చాయి.

## 'ధన పిశాచి'గా సోనాక్షి సిన్హా...

### సుధీర్ బాబు 'జటాధర' నుంచి కొత్త సాంగ్ విడుదల



టాలీవుడ్ హీరో సుధీర్ బాబు, బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ద్విభాషా చిత్రం 'జటాధర'. వెంకట్ కల్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వంలో సూపర్ నేచురల్ థ్రిల్లర్‌గా రానున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది. తాజాగా దుర్గా పూజ పండుగను పురస్కరించుకుని, చిత్రబృందం సినిమా నుంచి 'ధన పిశాచి' అనే మరో కొత్త పాటను విడుదల చేసింది. ఈ పాట ప్రస్తుతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ ధన పిశాచి పాటలో సోనాక్షి సిన్హా మునుపెన్నడూ చూడని ఉగ్రరూపంలో కనిపించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఆమె హావభావాలు, ఎనర్జిటిక్ డ్యాన్స్ మూమెంట్స్‌తో పాటకు కొత్త ఊపు తెచ్చారు. భారీ సెట్‌లో చిత్రీకరించిన ఈ పాటకు సమీర కొప్పికర్ సంగీతం అందించగా, మధుబంతి బాగ్చి అద్భుతంగా ఆలపించారు. ఈ పాట ఒకరకమైన తాండవ గీతంలా ఉందని, దైవిక స్త్రీ శక్తిని ఆవిష్కరించిందని సంగీత దర్శకురాలు సమీర కొప్పికర్ తెలిపారు. "మేము ఊహించిన శక్తి, పవర్‌ను ఈ పాట ద్వారా అద్భుతంగా పలికించగలిగాను. ఈ అనుభవం ఎంతో సంతృప్తినిచ్చింది" అని ఆమె వివరించారు. ఇటీవలే ఈ సినిమా నుంచి 'సోల్ ఆఫ్ జటాధర' అనే మరో థీమ్ సాంగ్‌ను కూడా మేకర్స్ విడుదల చేసిన విషయం తెలిసిందే. 'ఓం నమః శివాయ' మంత్రంతో సాగే ఆ గీతం సినిమాలోని ఆధ్యాత్మిక భావనను తెలియజేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంది. రాజీవ్ రాజ్ స్వరపరిచిన ఆ పాటకు కూడా మంచి స్పందన లభించింది. ఈ చిత్రంలో దివ్యా ఖోస్లా, శిల్పా శిరోద్కర్, ఇందిరా కృష్ణ, రవి ప్రకాశ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. జీ స్టూడియోస్‌తో పాటు ఉమేశ్ కేఆర్ బన్సల్, ప్రేరణ అరోరా ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో నిర్మితమైన 'జటధార' సినిమాను నవంబర్ 7న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



## ఫ్యాషన్ ఐకాన్ లా మారిపోయిన ఐశ్వర్య రాజేష్..

ఒకప్పుడు టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో తెలుగమ్మాయిలకు అవకాశం ఇవ్వడం లేదు అనే వార్తలు ఎప్పటికప్పుడు వినిపించేవి. ముఖ్యంగా చాలామంది తెలుగు హీరోయిన్స్ తెలుగులో అవకాశాలు లేక పక్క భాషల వైపు మొగ్గు చూపి అక్కడ తమ సత్తా చాటి స్టార్ హీరోయిన్లుగా గుర్తింపు సంపాదించుకున్నారు కూడా.. అయితే ఇప్పుడు కాలం మారింది. ప్రేక్షకుల అభిరుచిలో మార్పులు వచ్చాయి. అందుకే కాలానికి తగ్గట్టుగా తెలుగు హీరోయిన్లు కూడా ట్రెండ్ ఫాలో అవుతూ.. తమను తాము ప్రూవ్ చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. అలాంటి వారిలో వైష్ణవి చైతన్య, కాకినాడ శ్రీదేవి, శివాని నాగారం ఇలా ఎంతోమంది కొత్త తెలుగు హీరోయిన్లు ఇండస్ట్రీలోకి అడుగు పెట్టి.. మొదటి సినిమాతోనే ఊహించని పాపులారిటీ అందుకుంటూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. అందుకే ఇప్పుడు మన తెలుగు హీరోయిన్ల టాలెంట్ ను గుర్తించి అటు దర్శక నిర్మాతలు కూడా ఇండస్ట్రీలో వారికి అవకాశాలు కల్పిస్తున్న విషయం తెలిసిందే. ఇది ఇలా ఉండగా చైల్డ్ ఆర్టిస్ట్ గానే ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన ఒక తెలుగమ్మాయి.. తెలుగులో అవకాశాలు లేక కోలీవుడ్ కి వెళ్ళిపోయింది. అక్కడే సత్తా చాటి స్టార్ హీరోయిన్గా పేరు దక్కించుకుంది. ఇప్పుడు మళ్లీ టాలీవుడ్ లోకి రీ ఎంట్రీ ఇచ్చి వరుస సినిమాలతో బిజీ అవ్వాలనే ప్రయత్నం చేస్తోంది.. ఆమె ఎవరో కాదు ఐశ్వర్య రాజేష్. దివంగత హీరో రాజేష్ కూతురిగా, ప్రముఖ సీనియర్ నటీమణి శ్రీ లక్ష్మి మేనకోడలిగా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన ఐశ్వర్య రాజేష్.. తెలుగులో రాంబంటు అనే సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్ గా నటించి ఆకట్టుకుంది. తర్వాత కోలీవుడ్లో పలు సినిమాలు చేసిన ఈమె.. తెలుగులో రాజేంద్రప్రసాద్ లీడ్ రోల్ పోషించిన కౌసల్య కృష్ణమూర్తి సినిమాతో నటిగా తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తర్వాత వరల్డ్ ఫేమస్ లవర్, టక్ జగదీష్ ఇలా పలు చిత్రాలలో నటించి.. ఈ ఏడాది అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో వెంకటేష్ భార్యగా భాగ్యం పాత్ర పోషించి, మరింత పాపులారిటీ అందుకుంది.. ఈ ఒక్క సినిమా



## చేయని తప్పుకు నన్ను బలిచేశారు: హేమ కన్నీరు



బెంగళూరు రేవ్ పార్టీ కేసులో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొన్న నటి హేమ, విజయవాడ ఇంద్రకీలాద్రిపై భావోద్వేగానికి గురయ్యారు. కనకదుర్గమ్మను దర్శించుకున్న అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ కన్నీటిపర్యంతమయ్యారు. తాను చేయని తప్పునకు మీడియా తనను బలిపశువును చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. దుర్గమ్మ సాక్షిగా తాను నిర్దోషినని స్పష్టం చేశారు.

ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా అమ్మవారి దర్శనానికి వచ్చానని, అయితే ఈ ఏడాది పర్యటనకు ఒక ప్రత్యేకత ఉందని హేమ తెలిపారు. "గత ఏడాది నాపై మీరంతా వేసిన నీలాపనిందలను ఈ దుర్గమ్మే తుడిచిపెట్టింది. చేయని తప్పుకు మీరందరూ నన్ను బలిచేశారు. ఆ సమయంలో ప్రతిక్షణం అమ్మవారే నాకు అండగా నిలిచి, కొండంత ధైర్యాన్నిచ్చారు. 'నేనున్నాను, నువ్వు ముందుకెళ్లు' అని నన్ను బతికించారు" అంటూ ఆమె ఉద్వేగానికి లోనయ్యారు. ఎన్ని జన్మలెత్తినా దుర్గమ్మ ఆశీస్సులను మర్చిపోలేనని అన్నారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులకు హేమ ఒక విజ్ఞప్తి చేశారు. "దయచేసి ఏదైనా వార్త ప్రచురించే ముందు నిజానిజాలు పూర్తిగా తెలుసుకోండి. ఈరోజు నేను గుడిలో ఉండి చెబుతున్నాను.. నేను ఆ తప్పు చేయలేదు" అని ఆమె మరోసారి స్పష్టం చేశారు.

## పుకార్లకు చెక్ పెట్టిన శోభిత...

## పెళ్లి తర్వాత కొత్త సినిమా ప్రకటన



నటుడు నాగచైతన్యతో వివాహం తర్వాత నటనకు దూరమయ్యారంటూ తనపై వస్తున్న వదంతులకు నటి శోభిత ధూళిపాళ ఒక్క ప్రకటనతో తెరదించారు. పెళ్లి తర్వాత కొంతకాలంగా సినిమాలకు విరామం తీసుకోవడంతో ఆమె కెరీర్‌పై రకరకాల ఊహాగానాలు చక్కర్లు కొట్టాయి. వాటన్నింటికీ చెక్ పెడుతూ, తాజాగా ఓ క్రేజీ తమిళ ప్రాజెక్టుకు ఆమె గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. గత కొంతకాలంగా శోభిత తన కెరీర్‌ను పక్కనపెట్టి, పూర్తిగా వైవాహిక జీవితంపైనే దృష్టి సారించారని ప్రచారం జరిగింది. నాగచైతన్యతో కలిసి అప్పుడప్పుడు కొన్ని ఫంక్షన్లలో కనిపిస్తున్నా, కొత్త సినిమాల ఊసు లేకపోవడంతో ఆమె ఇకపై నటించరనే వార్తలు బలపడ్డాయి. అంతేకాకుండా, ఆమె గర్భవతి అని, అందుకే బయటకు రావడం లేదని కూడా సోషల్ మీడియాలో కొన్ని కథనాలు వ్యాపించాయి. ఈ ఊహాగానాలన్నింటికీ ముగింపు పలుకుతూ, శోభిత ఓ భారీ

## అర్జున్ రెడ్డి వల్లే నాకీ గుర్తింపు: షాలిని పాండే

టాలీవుడ్‌లో సంచలనం సృష్టించిన 'అర్జున్ రెడ్డి' చిత్రంతో షాలినీ పాండే కథానాయికగా అడుగుపెట్టింది. విజయ్ దేవరకొండ సరసన ఆమె నటనకు ప్రేక్షకుల నుంచి విశేషమైన ప్రశంసలు దక్కాయి. ఆ సినిమా తన కెరీర్‌ను ఏ విధంగా మలుపు తిప్పిందో, నటిగా తనపై ఎలాంటి ప్రభావం చూపిందో తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె పంచుకున్నారు. ఆ సినిమా విజయం తనకు ఒత్తిడి కంటే ఎక్కువగా ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చిందని ఆమె స్పష్టం చేశారు. 'అర్జున్ రెడ్డి' సినిమా అనుభవాల గురించి షాలినీ పాండే మాట్లాడుతూ, "ఆ సినిమా చేస్తున్నప్పుడు మేమంతా కొత్తవాళ్లం. అది మా అందరికీ దాదాపు మొదటి సినిమా. అందరం కలిసి ఒక మంచి సినిమా చేయాలనే తపనతో పనిచేశాం. సినిమా విడుదలై అంత పెద్ద విజయం సాధించిన తర్వాత, నాపై ఒత్తిడి పెరుగుతుందని చాలామంది అనుకున్నారు.



Published by goli sammi reddy, Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: pittala ravinder. RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com